కమిటీ నుంచి మమ్మల్ని తొలగించండి

- పాఠ్యపుస్తకాల్లో కోతలు, తొలగింపులపై ఆక్షేపణ
- ఎన్‌సిఈఆర్‌టికి పొలిటికల్ సైన్స్ పుస్తకాల కమిటీ సలహాదారుల లేఖ

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 309 | విజయవాడ, శనివారం 10 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 10 June 2023 | Rs

ఫ్రెంచ్ ఒపెన్ ఫైనల్లో జకోవిచ్

8

యువతి దారుణ హత్య

- అక్క కూతురి పట్ల యువకుడి కిరాతకం
- ఫిర్యాదు చేసిన వ్యక్తినే హంతకుడిగా తేల్చిన పోలీసులు

నిందితుడు సాయికృష్ణ (ఫైల్)

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రేమించిన సొంత అక్క కూతురునే హత్య చేశాడు ఓ కిరాతకుడు. మృతదేహాన్ని మ్యాన్‌హోల్‌లో పూడ్చిపెట్టి పైన కాంక్రీట్ చేశాడు. ఏమీ తెలియనట్టు నటించాడు. ఆమె తప్పిపోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో ఈ ఘోరం వెలుగు చూసింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి శుక్రవారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఎపిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరం ప్రాంతానికి చెందిన అయ్యగారి వెంకట్ సాయికృష్ణ (36) రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలోని సత్యసాయి నిలయంలో నివాసముంటున్నాడు. అదే ప్రాంతంలోని బంగారు మైసమ్మ ఆలయంలో పూజారిగా విధులు నిర్వహిస్తున్నాడు. దేవాలయాల నిర్మాణానికి దాతలను సమీకరించి కాంట్రాక్టు పనులు కూడా చేసేవాడు. 2010లో ఆయనకు వివాహమైంది. ఆయన అక్క కూతురు (మేనకోడలు) కురుగంటి అప్సర (30) సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటూ ప్రయివేటు ఉద్యోగం చేస్తోంది. 2022లో తమిళనాడు నుంచి తన కుటుంబంతో కలిసి వచ్చిన ఆమె, సినిమా ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసేది. వీరిద్దరి మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడిచింది. పెళ్లి చేసుకోవాలని సాయికృష్ణను ఆమె ఒత్తిడి చేసింది. దీంతో, ఆమెను వదిలించుకోవాలని పథకం వేశాడు. కోయంబత్తూరు వెళ్లి వద్దామని ఆమెను నమ్మించి ఈ నెల 3న కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో నిద్రలోకి జారుకున్న ఆమెను శంషాబాద్‌లోని నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి గొంతునులిమి చంపడానికి ప్రయత్నించాడు. ప్రతిఘటించడంతో బండరాయితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావమై ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని కారుకు కప్పే కవర్లో చుట్టేసి డిక్కీలో వేశాడు. అనంతరం అక్కడి నుంచి సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలోకి తీసుకెళ్లి అక్కడ ఒక మ్యాన్‌హోల్‌లో మృతదేహాన్ని పడేశాడు. దుర్వాసన రాకుండా ఉండేందుకు మట్టి పోయించాడు. ఏమీ తెలియనట్టు, అప్సర కనిపించడంలేదని ఈ నెల 4న తన అక్కతో కలిసి శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్సర తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళతానంటే ఈ నెల 3వ తేదీ రాత్రి 8.20 గంటలకు శంషాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆమెను కారులో ఎక్కించి ఇంటికి వచ్చానంటూ, తర్వాత రాత్రి 11.30 గంటల నుంచి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సాయికృష్ణ పేర్కొన్నాడు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాయికృష్ణ పొంతనలేని సమాధానాలతో పోలీసులకు అనుమానం వచ్చింది. సిసి కెమెరా ఫుటేజీలను పరిశీలించగా సాయికృష్ణ, అప్సర కారులో నర్కుడ వైపు వెళ్లినట్టు గుర్తించారు. సాయికృష్ణను అదుపులోకి తీసుకొని విచారించగా, అప్సరను తానే చంపినట్లు ఒప్పుకున్నాడు. శుక్రవారం ఉదయం కేసును రీ కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. సాయికృష్ణను కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు.

రహస్య పత్రాల కేసులో ట్రంప్‌పై ఛార్జిషీట్

మియామి : రహస్య పత్రాల కేసులో అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ట్రంప్ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. కాగా న్యాయ శాఖ మాత్రం ఇంతవరకు ఈ వార్తలను ధృవీకరించలేదు. వైట్‌హౌస్‌ను ఖాళీ చేసే సమయంలో ట్రంప్ పెద్ద మొత్తంలో రహస్య పత్రాలను ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌కు తరలించారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో తాజాగా అభియోగాలు నమోదు కావడంతో వచ్చే ఏడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీపై అనుమానాలు తలెత్తుతున్నాయి. కాగా సిట్టింగ్ లేదా మాజీ అధ్యక్షుడు ఇలా అభిశంసనలు ఎదుర్కొనడం అమెరికా చరిత్రలోనే తొలిసారి. న్యాయ శాఖ వెంటనే ఈ వార్తలను ధృవీకరించకపోయినా ఆ విభాగానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మాత్రం ఏడు క్రిమినల్ కౌంట్లపై ట్రంప్‌పై అభియోగాలు నమోదైనట్లు తెలిపారు. ట్రంప్‌పై నమోదైన ఈ అభియోగాలు రుజువైతే ఆయనకు పలు సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశాలు వున్నాయి. వచ్చే మంగళవారం కోర్టుకు హాజరు కావాల్సిందిగా తనకు సమన్లు అందాయని ట్రంప్ తెలిపారు. తాను అమాయకుడినని ఒక వీడియోలో ట్రంప్ ప్రకటించారు. తనపై సాగే ఈ దర్యాప్తు కేవలం తనను వేధించడానికి ఉద్దేశించిందేనని విమర్శించారు.

పిఎం కిసాన్ జాడ లేదు

భరోసా.. కోసమూ ఎదురుచూపులే

కౌలు రైతులకు నాలుగైదు నెలల తర్వాతే

ఖరీఫ్ పెట్టుబడులపై ప్రభుత్వాల తీరు

ఫొటో : టివి రమణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకునే పిఎం కిసాన్ జాడలేకుండా పోతోంది. కేంద్రం నుంచి పడాల్సిన రూ.2 వేలు కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు. అయితే పిఎం కిసాన్ సొమ్ము ఎప్పుడు పడుతుందో అధికారులు సైతం చెప్పలేకపోతున్నారు. సంక్రాంతి కిస్తు కూడా కేంద్రం నుంచి ఆలస్యంగా వచ్చింది. అదీ కొంత మందికే వచ్చింది. లబ్ధిదారుల సంఖ్య తగ్గిపోతోంది. కానీ ఆ నిధులతో కలిపి రైతులకు రూ.7,500 ఇచ్చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించేసింది. కేంద్ర సాయం కోసం రైతన్నలు ఎదురు చూస్తున్నారు. ఒకేసారి ఖరీఫ్ పెట్టుబడి కింద రైతుల చేతుల్లో రూ.12,500 పెడతామనగా, కేంద్రంతో కలిపి పథకం అమలు చేస్తుండటంతో ఒకేసారి కాకుండా ఏడాదికి మూడు విడతల్లో భరోసా ఇస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రానిది ఒకసారి, కేంద్రానిది మరోసారి రెండు విడతల్లో ఒక కిస్తు పడుతోంది. పెరిగిన సాగు ఖర్చుల నేపథ్యంలో దశలవారీగా కొద్దికొద్దిగా అందే భరోసా పెట్టుబడులకు ఏ మూలకూ చాలట్లేదని అన్నదాతలు వాపోతున్నారు.

భరోసా.. అండర్ ప్రాసెస్

రైతన్నలకు ఖరీఫ్ పెట్టుబడుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వేశామంటున్న రైతు భరోసా' తొమ్మిది రోజులవుతున్నా 'అండర్ ప్రాసెస్' అని కంప్యూటర్లలో చూపిస్తోంది. కొందరు రైతులకు ఖాతాల్లో ఈ సొమ్ము పడినా.. ఇంకా లక్షల మంది రైతులకు భరోసా సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో శుక్రవారం నాటికి కూడా జమ కాలేదు. భూమిలేని కౌలు రైతులకు కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరోసా ఇస్తామనగా, ఈ ఏడాది కూడా ఖరీఫ్ ముందు భూమి యజమానులతోపాటు ఇవ్వలేదు. రెండు కిస్తులూ కలిపి ఎప్పుడో ఖరీఫ్ చివరిలో, లేదంటే రబీ మొదట్లో ఇస్తామంటోంది. ఖరీఫ్‌లోనే కౌలు వ్యవసాయం ఎక్కువ. వారికి బ్యాంకు రుణాలు అందట్లేదు. కనీసం ప్రభుత్వం ఇచ్చే సాయమైనా దొరుకుతుందని ఆశించిన కౌల్దార్లకు గత నాలుగేళ్లకుమల్లే ఈ మారు సైతం ఎప్పుడో ఇస్తామని వారి ఆశలపై నీళ్లు చల్లింది.

లక్షల మంది నిరీక్షణ

స్వంత భూమి కలిగిన రైతులకు వరసగా ఐదో ఏడాది తొలి వాయిదా కింద రూ.7,500 వంతున 52,30,939 మంది ఖాతాల్లో భరోసా జమ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు జూన్ 1న ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా పత్తికొండలో బటన్ నొక్కారు. కేంద్ర పథకం పిఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా అమలు చేస్తున్నందున వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది రూ.5,500. ఆ మొత్తం సైతం పేర్కొన్న రైతులందరి ఖాతాల్లో జమ కాలేదని రైతుల నుంచి ఫిర్యాదులందుతున్నాయి.

సిఎం బటన్ నొక్కిన దగ్గర నుంచి తమ అకౌంట్లలో భరోసా సొమ్ము పడిందా లేదా అని రైతులు ఎక్కే గడప దిగే గడపలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రోజుకు కొంత మందికే పడుతున్నాయి. బటన్ నొక్కి తొమ్మిది రోజులయ్యాక కూడా లక్షల మంది రైతుల ఖాతాల్లో భరోసా జమ కాలేదని సమాచారం. సిఎఫ్ఎంఎస్ నిబంధనల కారణంగా నిధుల లభ్యత ఆధారంగా రోజుకు కొంత మంది చొప్పున దశల వారీగా సొమ్ము పడుతోందని అధికారవర్గాలు వెల్లడించాయి. సాంకేతిక కారణాల వలన కూడా రైతులకు భరోసా పడట్లేదని చెబుతున్నారు.

వారికే అవసరం

వాస్తవానికి భూమిపై కష్టపడేది కౌలు రైతులే. వారికే పెట్టుబడులు అవసరమవుతాయి. కేంద్రం వారిని మొత్తానికే పరిగణనలోకి తీసుకోలేదు. ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం స్వంత భూమి కలిగిన వారికి ముందు భరోసా ఇచ్చి తర్వాత ఎప్పుడో నామమాత్రపు సంఖ్యలో భూమి లేని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ రైతులకు ఇస్తోంది. అటువంటి వారు పది లక్షల వరకు ఉండగా, నాలుగేళ్లల్లో ఇచ్చింది గరిష్టంగా లక్ష మంది లోపే. సిసిఆర్‌సి కార్డుల జారీ పూర్తి కానందున కౌలు రైతులకు నాలుగైదు నెలల తర్వాత భరోసా ప్రభుత్వం అంటోంది.

13న రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చేగువేరా 95వ జయంతి సందర్భంగా జూన్ 13న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి అండర్ -19 ఓపెన్ చెస్ టోర్నమెంటు నిర్వహించనున్నారు. ఈ మేరకు చే మెమోరియల్ చెస్ పోటీల నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు చుక్కపల్లి అరుణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రామన్న శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చెస్ అనేది మనిషి మేధాశక్తికి ఉపయోగపడుతుందని అరుణ్‌కుమార్ తెలిపారు. 25 మందికి నగదు బహుమతులు ఇస్తామన్నారు. చేగువేరా మంచి చెస్ క్రీడాకారుడని లక్ష్మణరావు తెలిపారు. పోటీలో పాల్గొనేవారు ఈ నెల 11లోపు రూ.200 ఫీజు చెల్లించి www.apchess.org వెబ్‌సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని రామన్న పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డి రమాదేవి, కెఎన్ఎస్ ప్రసాదు, వై రాము, ప్రసన్నకుమార్, టి క్రాంతికిరణ్, కె శ్రీనివాస్, యువి రామరాజు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మంచి చేస్తాం

అభినందనలు తెలిపిన ఉద్యోగ సంఘ నేతలతో జగన్మోహన్‌రెడ్డి

ముఖ్యమంత్రిని అభినందిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం నుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉంటే అది ఉద్యోగులకు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులతో సిఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వసిస్తున్నామని, ఉద్యోగుల మనసులో కష్టం ఉండకుండా చూడాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. పెన్షన్స్ సహా కొన్ని పరిష్కారాల కోసం గతంలో ఎవరూ తమలా తపన పడిన పరిస్థితులు లేవని తెలిపారు. సమస్యల పరిష్కారంతోపాటు భావితరాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే జిపిఎస్‌ను తీసుకొచ్చినట్లు వివరించారు. బేసిక్ జీతంలో 50 శాతం అంటే లక్ష జీతం ఉండే రూ.50 వేలు రిటైర్ అయిన తరువాత వస్తుందని పేర్కొన్నారు. 62 ఏళ్లకు రిటైర్ అయితే 82 ఏళ్లకు కూడా అదేస్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలని తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని దృషిలో ఉంచుకుని జిపిఎస్‌ను రూపొందించామని, ఉద్యోగులకు న్యాయం జరగాలి, మరోవైపు ప్రభుత్వం నడవలేని పరిస్థితులు లేకుండా చూడాలని వివరించారు. సిపిఎస్‌లో లేనివి జిపిఎస్‌లో ఉన్నాయని, దీనికోసం ఆర్థికశాఖ సుదీర్ఘ కసరత్తు చేసిందని వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పును కూడా పరిగణనలోకి తీసుకున్నామని, వారికి మంచి చేయాలన్న ఆలోచనతో ముందడుగు వేశామని వివరించారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలో విలీనం చేశామని, 010 ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి మంచి పరిష్కారం చూపించామని తెలిపారు. ప్రభుత్వం వైపు నుండి ఏదైనా మంచి జరగాలన్నా చేస్తామని, ఉద్యోగులు బాగుంటేనే ప్రభుత్వానికి మంచి జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు.

జిపిఎస్‌కు సరే

తాము ఓపిఎస్ కావాలని అడుగుతామని, కానీ చేసేది ప్రభుత్వం గనుక జిపిఎస్‌ను తాము స్వాగతిస్తున్నామని సిఎంకు అభినందనలు తెలపడానికి వెళ్లిన ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఎపిఎన్‌జిఒ,

మిగతా 2లో

ఎపి గిరిజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రామారావు, సురేంద్ర

రామారావు

సురేంద్ర

ప్రజాశక్తి- అరకులోయ రూరల్ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా లోతా రామారావు, కిల్లో సురేంద్ర ఎన్నికయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని సున్నం రాజయ్య నగర్‌లో రెండు రోజుల పాటు జరిగిన సంఘం ఎనిమిదో రాష్ట్ర మహాసభ శుక్రవారం ముగిసింది.

అధ్యక్షులుగా లోతా రామారావు, ప్రధాన కార్యదర్శిగా కిల్లో సురేంద్ర ఎన్నికయ్యారు. మొత్తం 37 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. ఉపాధ్యక్షులుగా వి.తిరుపతిరావు, పి.అప్పలనర్స, బొప్పెన కిరణ్, తెల్లం రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఎ.అశోక్, పులి సంతోష్, ధర్మల రమేష్, చిన్నంనాయుడు, పి.బాలదేవ్ ఎన్నికయ్యారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 300 మంది ప్రతినిధులు నూతన నూతన కమిటీని ఎన్నుకున్నారు.

12 నుంచి మళ్లీ రాగి జావ

- విద్యార్థులకు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న విద్యా శాఖ
- అదే రోజు జగనన్న విద్యా కానుక కిట్లు అందజేత

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ

- ఎన్నికలకు సిద్ధం కావాలి
- టిడిపి సోషల్ మీడియా సదస్సులో చంద్రబాబు

● లోపలి పేజీలో.. ●

మట్టిని మేసేస్తున్నారు !

- చించినాడ దళితుల భూముల నుంచి దౌర్జన్యంగా తరలింపు
- అధికార ఎమ్మెల్యేల అండదండలతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- అన్‌లోడ్ చేస్తుండగా పట్టుకున్న సిపిఎం కార్యకర్తలు
- ముదునూరి, కవురు రాజీనామా చేయాలి

: సిపిఎం, టిడిపి డిమాండ్

'ఆరోగ్యశ్రీ'లో గర్భిణులకు టిఫా స్కానింగ్

- గుంటూరులో ప్రారంభించిన మంత్రి విడుదల రజని

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులలో గర్భిణులకు ఉచితంగా అల్ట్రా సౌండ్, టిఫా స్కానింగ్ సేవలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని శుక్రవారం గుంటూరులోని వేదాంత ఆస్పత్రిలో ప్రారంభించారు. స్కానింగ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పరీక్షల తీరుతెన్నులను ఆమె పరిశీలించి గర్భిణులతో కొద్దిసేపు ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రజని మాట్లాడుతూ ఖరీదైన అల్ట్రా, టిఫా స్కానింగ్ పరీక్షలను గర్భిణులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి వచ్చేందన్నారు. టిఫా స్కాన్‌కు ప్రయివేటు ఆస్పత్రుల్లో రూ.3 వేలకు వరకూ వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వమే ఈ ఖర్చు భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఏటా 64 వేల మందికిపైగా టిఫా స్కాన్ అవసరమని తెలిపారు. ఇందుకు రూ.ఏడు కోట్లు ఖర్చు చేయనున్నామని తెలిపారు. వైద్యుడు సిఫార్సు చేసిన ప్రతి ఒక్కరికీ టిఫా స్కానింగ్ ఉచితంగా చేస్తారన్నారు. జన్యు లోపాలు, శిశువు అవయవ లోపాలు, ఎదుగుదల వంటివి ఈ స్కానింగ్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. గర్భిణులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ రెండుసార్లు చేయాల్సి ఉంటుందన్నారు. దీనిని కూడా ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కాన్పులకు ఆరోగ్యశ్రీ వర్తించేది కాదన్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని ఆస్పత్రుల్లో ఉచితంగా కాన్పులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఆరోగ్యశ్రీ సిఇఒ హరీంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్యేలు ముస్తాఫా, మద్దాలి గిరి, ఆస్పత్రి ఎండి రామకృష్ణ పాల్గొన్నారు.

స్కానింగ్ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న మంత్రి రజని

అవినాష్ బెయిల్ రద్దు చేయండి

- సుప్రీంకోర్టులో వివేకానంద కుమార్తె పిటిషన్
- మంగళవారం విచారణ



సునీత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీత రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను మంగళవారం విచారణ జరుపుతామని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్ తో కూడిన ధర్మాసనం వెల్లడించింది. వివేకా హత్య కేసులో అవినాష్ ప్రధాన కుట్రదారు అని సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లుత్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రభుత్వం కూడా అవినాష్‌కు మద్దతిస్తోందని తెలిపారు. సిబిఐ విచారణను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగానే హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఏప్రిల్ 24 తరువాత సిబిఐ నాలుగు సార్లు సమన్లు జారీ చేసిందని, అవినాష్ ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదని సునీత న్యాయవాది పేర్కొన్నారు. సిబిఐ విచారణకు సహకరించకుండా తన తల్లి ఆరోగ్యం బాగోలేదని కర్నూలులో హంగామా చేశారని సిద్ధార్థ లూథ్రా తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నారా...? అని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి అవునని సిద్దార్థ లూథ్రా సమాధానం ఇచ్చారు. వెంటనే విచారణకు తీసుకోవాలని న్యాయవాది కోరారు. దీనిపై మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలను విని గత నెల 31న తీర్పు వెలువరించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కాగా, వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎనిమిదో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డిని సిబిఐ ఇటీవల అరెస్ట్ చేసి, రూ. 5 లక్షల చొప్పున రెండు పూచీకత్తులను తీసుకొని వెంటనే విడుదల చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

మాగుంట రాఘవ్ బెయిల్ కుదింపు

- 12న సరెండర్ అవ్వాలని సుప్రీం ఆదేశం

7

సెయిల్‌లో పెరిగిన ఎల్ఐసి వాటా

న్యూఢిల్లీ : దేశంలో అతిపెద్ద ఉక్కు తయారీ కంపెనీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో ఎల్ఐసి వాటాలు మరింత పెరిగాయి. దిగ్గజ బీమా సంస్థ తన వాటాను మరో 2.001 శాతం పెంచుకోవడం ద్వారా 6.686 నుంచి 8.687కు చేర్చుకున్నట్లు వెల్లడించింది. దీంతో సెయిల్‌లో ఎల్ఐసి 35.88 కోట్ల షేర్లను కలిగి ఉండటంతో ప్రధాన ఇన్వెస్టర్‌గా ఉంది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ సంస్థలకు ఎల్ఐసి తెలిపింది. ఇంతక్రితం సెయిల్‌లో 27,61,48,137 ఈక్విటీ షేర్లు ఉండగా.. తాజాగా ఇది 35,88,07,919 ఈక్విటీ షేర్లను ఎల్ఐసి కలిగి ఉన్నట్లు వెల్లడించింది. ఈ వారం ప్రారంభంలో టెక్ మహీంద్రాలోనూ తమ వాటాను 8.88 శాతానికి పెంచుకున్నట్లు ఎల్ఐసి స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపింది. 2022 నవంబర్ 11 నుంచి 2023 జూన్ 6 మధ్య కాలంలో బహిరంగ మార్కెట్‌లో అదనంగా 2.015 శాతం వాటాలను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో వాటా 6.869 శాతం నుండి 8.884 శాతానికి పెరిగిందని వెల్లడించింది. టెక్ మహీంద్రా షేర్లను సగటు ధర రూ.1,050.77తో కొనుగోలు చేసినట్లు తెలిపింది. మార్చి 31 నాటికి టాటా పవర్‌లో 7.52 శాతం వాటా ఉండగా.. ప్రస్తుతం 7.93 శాతానికి చేరింది. బాటా ఇండియాలోనూ 2023 మార్చి 31 నాటికి 5.01 శాతం వాటాలు ఉండగా.. రపస్తుతం 6.53 శాతానికి చేరింది.

పాఠశాలలు ఇప్పుడే తెరవద్దు

- టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జూన్ 12 నుంచి పాఠశాలల పున:ప్రారంభించాలన్న నిర్ణయంపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచించాలని టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా పాఠశాలల పున:ప్రారంభం పదిరోజులు వాయిదా వేయాలని కోరారు. జూన్ రెండో వారం ముగుస్తున్నా అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో పాఠశాలలకు విద్యార్థులు హాజరైతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మరోవైపు టీచర్లపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. రకరకాల యాప్‌లు తెచ్చి వారిపై పనిభారం మోపారని పేర్కొన్నారు.

చంద్రబాబు తప్పుపట్టలేదు : అనిత

జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్ని చంద్రబాబు తప్పుపట్టలేదని, వాటి అమలును, విధానపరమైన నిర్ణయాలనే తప్పుపట్టారని టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత చెప్పారు. ప్రజల చేతికి 10 పైసలు ఇస్తూ వారి జేబుల నుంచి 100 పైసలు లాక్కోవడంపైనే తమ అధినేత ఆగ్రహం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. వివేకానందరెడ్డి హత్యకేసులో ముఖ్యమంత్రి అడుగడుగునా అబద్ధాలు చెబుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. వివేకా హత్య వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని చెప్పారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఎపిఆర్‌డిసిలో సిక్కోలువాసికి స్టేట్ ఫస్ట్

ప్రజాశక్తి- పోలాకి (శ్రీకాకుళం జిల్లా)

అచ్యుతరావు (ఫైల్ ఫొటో)

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (ఎపిఆర్‌డిసి) సెట్ ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం కోరాడ లచ్చయ్యపేటకు చెందిన కింజరాపు అచ్యుతరావు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ఈ ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. అచ్యుతరావు తండ్రి రామ్మూర్తి వ్యవసాయం చేస్తున్నారు. తల్లి కల్యాణి గృహిణి. అచ్యుతరావు పదో తరగతి వరకు నరసన్నపేటలోని బోర్డు స్కూల్‌లో చదివాడు. తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారుడిని చదివించారు. పదో తరగతిలో అచ్యుతరావు 9.3 గ్రేడ్ పాయింట్లు, నరసన్నపేటలోని సంపత్‌సాయి కళాశాలలో ఇంటర్మీడియట్ హెచ్‌ఇసిలో 890 మార్కులు సాధించారు. ఇంటర్ పూర్తయిన తర్వాత ఇటీవల నిర్వహించిన ఎపిఆర్‌డిసి ప్రవేశ పరీక్ష రాశాడు. 150 మార్కులకుగానూ 119 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. గ్రూప్-1 సాధించాలన్నదే తన లక్ష్యమని తెలిపాడు. రాష్ట్ర స్థాయిలో తమ గ్రామానికి చెందిన అచ్యుతరావుకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడంపై గ్రామస్తులు, సంపత్‌సాయి కళాశాల డైరెక్టర్ గణపతిరావు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

బిసిల కులగణన చేపట్టాలి : విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



దేశ జనగణనలో భాగంగా బిసి కులగణనను చేపట్టాలనే డిమాండ్‌కు వైసిపి కట్టుబడి వుందని ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో బిసి విభాగాల నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలను సామాజికంగా, రాజకీయంగా ముందుకు తెచ్చేందుకు 56 సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్లను వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బిసిలకు సామాజిక న్యాయం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ, పార్టీ పదవుల్లో బిసిలకు ఎక్కువ పదవులను కట్టబెట్టి బిసిల పక్షపాతిగా జగన్ ముద్ర వేయించుకున్నారని కొనియాడారు. రాష్ట్రంలో జిల్లా స్థాయి, మండలస్థాయిలలో ఎక్కడైనా కమిటీలను వేయకపోతే తక్షణం వేసి 2024 ఎన్నికలకు బిసిలను సమాయత్తం కావాలని కోరారు. ఈ సమావేశంలో బిసి విభాగం నాయకులు జంగా కృష్ణమూర్తి, వాణిజ్య విభాగ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, పల్లె పోతూ మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ

- ఎన్నికలకు సిద్ధం కావాలి
- టిడిపి సోషల్ మీడియా సదస్సులో చంద్రబాబు నాయుడు

టిడిపి సోషల్ మీడియా సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలని టిడిపి శ్రేణులకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. మంగళగిరిలోని ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం నాడు టిడిపి సోషల్ మీడియా విభాగం (ఐ-టిడిపి) సదస్సులో ఆయన ప్రసంగించారు. పార్టీకి ప్రచార సాధకులు ఐటిడిపి కార్యకర్తలే అని అన్నారు. పార్టీ సభ్యత్వం సమయంలో ఐటిడిపి మంచి కృషి చేసిందని ఆయన ప్రశంసించారు. మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోపై ప్రజలు ఇప్పటికే చర్చించుకుంటున్నారని తెలిపారు. 'జగన్‌కు ఇచ్చిన టైం అయిపోయింది. నంబూరులో హజ్ యాత్రకు వెళ్లేవారిని కలవడానికి ముందుగా నేను షెడ్యూల్ ఇస్తే.. అనుమతివ్వకుండా అదే షెడ్యూల్‌కు ముఖ్యమంత్రి వెళ్లారు. అధికారం ఉందని ఇష్టానుసారంగా వ్యవహరించటం సిగ్గుచేటు' అని చంద్రబాబు విమర్శించారు.

హజ్‌హౌస్ కట్టలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతానంటున్నారని ఎద్దేవా చేశారు. శంకుస్థాపనలు చేసిన వాటికి మళ్లీ శంకుస్థాపనలు చేయటం తప్ప ఒక్క పని అయినా పూర్తి చేశారా? అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. భోగాపురం విమానాశ్రయం, మచిలీపట్నం పోర్టు, కడప స్టీల్‌ప్లాంట్‌కు రెండో సారి శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని నిర్మించాలని తాను సంకల్పించానని, జగన్ మూడు ముక్కలాటతో ప్రజల భవిష్యత్‌తో ఆటలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి ఎక్కడికి వెళ్లదని, టిడిపి అధికారంలోకి రాగానే పనులు పరుగులు పెట్టిస్తామన్నారు.

మంత్రులపైనా ఆగ్రహం

ప్రతిరోజూ తనను తిట్టడమే మంత్రులు పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. 'అక్రమ మైనింగ్ చేసేవ్యక్తి మైనింగ్ మంత్రి. సొంతూళ్లో పిల్లకాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి. పెట్టుబడులు గురించి అడిగితే కోడిగుడ్డు గురించి చెప్పేవ్యక్తి పరిశ్రమల మంత్రి. నియోజకవర్గంలో 10 ఇళ్లు కట్టలేనివాడు హౌసింగ్ మంత్రి. జగన్‌కు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని యాగాలు చేసేవ్యక్తి దేవదాయ శాఖమంత్రి. పిల్లల జీవితాలు నాశనం చేసే వ్యక్తి విద్యామంత్రి. రైతు బజార్లను తాకట్టుపెట్టేవ్యక్తి ఆర్థిక మంత్రి' అంటూ అమాత్యులందరిపైనా చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇలాంటి మంత్రుల వల్ల రాష్ట్రానికి ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. మంత్రుల అసమర్థను, వైసిపి వైఫల్యాలను ఐ-టిడిపి కార్యకర్తలు ప్రజల్లో ఎండగట్టాలని కోరారు. ఎన్నికలకు 9 నెలలే సమయం ఉందని, యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు దోపిడి దారులకు పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొండా ఉమామహేశ్వరరావు, చింతకాయల విజయ్, ఎపిఎన్‌ఆర్‌టి నాయకులు వేమూరి రవి, మహాసేన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మా పరిస్థితి ఏమిటి!

- ఇఎస్ఐ ఉద్యోగుల్లో ఆందోళన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కార్మిక ప్రభుత్వ బీమా సంస్థ (ఇఎస్ఐ) ఆసుపత్రుల్లో పని చేస్తున్న ఉద్యోగులు, ఇతర సిబ్బందిలో ఇప్పుడు కొత్త ఆందోళన నెలకొంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఇఎస్ఐ కార్పొరేషన్ పనిచేస్తున్నా...రాష్ట్రాల్లో ఆ సంస్థకు సంబంధించిన ఇఎస్ఐ ఆసుపత్రులను స్థానిక ప్రభుత్వాలే నిర్వహిస్తాయి. వైద్యులు, వైద్య సహాయకులు, ఇతర సిబ్బంది నియామకాలను రాష్ట్ర ప్రభుత్వమే చూస్తుంది. మందులకయ్యే వ్యయంలోనూ కొంత వరకూ రాష్ట్రం భరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలోనే కర్నూలులో నిర్మించనున్న వంద పడకల ఇఎస్ఐ ఆసుపత్రితో పాటు గుణదలలోని ఇఎస్ఐ ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను పూర్తిగా ఇఎస్ఐకే అప్పగించేయాలని వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులను, ఇతర సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలోని ఇతర ప్రాంతాల్లో నడుస్తున్న ఇఎస్ఐ ఆసుపత్రులకు బదిలీ చేసేవీలుంది. ఈ మేరకు ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది. అయితే దీనిపై గుణదల ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బందికి ఎటువంటి సమాచారం కూడా ఇవ్వకపోవడంతో వారిలో అయోమయం నెలకొంది. ప్రధానంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిలో తమ ఉద్యోగాలు ఉంటాయో ఊడుతాయోనన్న భయం కూడా ఉంది. విజయవాడలోని గుణదల ఇఎస్ఐ ఆసుపత్రి రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రిగా పేరుగాంచింది. రోజూ వందలాది మంది కార్మికులు వైద్య సేవలు పొందుతుంటారు. నిర్వహణా బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కార్పొరేషన్‌కు మారితే తమ పరిస్థితి ఏంటన్న దానిపై ఇప్పుడు గుణదల ఆసుపత్రిలో నిత్యం చర్చ జరుగుతోంది. అటు ఇఎస్ఐ కార్పొరేషన్ నుంచి కూడా ఎటువంటి సమాచారమూ రాకపోవడంతో వీరి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇప్పటికైనా ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు ఇఎస్ఐ యాజమాన్యం తమ విషయంలో కచ్చితమైన సమాచారాన్ని అందజేసి భయాందోళనలకు తెర దించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

బలవంతపు రిటైర్మెంట్ ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం వరిశాంలోని శ్యాంక్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ లిమిటెడ్ ప్లాంట్ -2 పరిశ్రమలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం బలవంతపు రిటైర్మెంట్ చేయిస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు, శ్యాంక్రగ్ పిస్టన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గొర్లె కిరణ్ పేర్కొన్నారు. మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం రిటైర్మెంట్ వయసు వచ్చే వరకు విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం కార్మిక, పరిశ్రమల ప్రభుత్వ కార్యదర్శి ఎం. జవహర్‌లాల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఆ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలి

- ఆల్ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్‌యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యూనివర్శిటీలు, వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో 1993కు ముందునుంచి పనిచేస్తున్న టైమ్‌స్కేల్, ఎన్ఎమ్ఆర్, డైలీవేజ్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఈ లోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని ఆల్ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విజయవాడలో సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భానుప్రసాద్, ప్రధాన కార్యదర్శి కెఎస్ కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మినిమమ్ టైమ్ స్కేలు అమలు చేయాలి

ప్రభుత్వ శాఖలు, ఎన్‌హెచ్ఎమ్, ఎస్ఎస్ఎతో సహా అన్ని ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, యూనివర్శిటీలు, ప్రభుత్వసొసైటీలు, ప్రభుత్వరంగ సంస్థల్లోని ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైమ్, కాంట్రాక్టు అన్ని క్యాడర్లకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ , టీచర్స్ అండ్ వర్కర్స్ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ ఎం. బాలకాశి, కో ఛైర్మన్ ఇ. విజయ్‌కుమార్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఉద్యోగుల సర్వీసును పరిగణలోకి తీసుకోవడంతో పాటు నిర్దిష్ట కాలపరిమితితో రెగ్యులర్ చేయాలని, ఆప్కాస్‌లోని ఉద్యోగులందరికీ ఒక కార్పొరేషన్‌లో వర్తించే సౌకర్యాలన్నింటినీ వర్తింపజేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు

ఆర్‌విఆర్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న వెంకయ్య నాయుడు తదితరులు

క్రమశిక్షణ, కష్టపడేతత్వం అలవర్చుకోండి : వెంకయ్య

- గుంటూరులో ఆర్‌విఆర్ కళాశాల గ్రాడ్యుషన్ డే ఉత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చదువుతో పాటు సమాజంలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు యువతకు ఎంతో ముఖ్యమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి యువతలో కలుపుగోలుతనం పెరగాలన్నారు. పురుషులతోపాటు స్త్రీలు పోటీ ప్రపంచంలో దూసుకెళ్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రపంచంలో వస్తోన్న మార్పులను గమనిస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. పోటీ తత్వం, సవాళ్లు పెరుగుతున్నాయని, ఈ క్రమంలో యువత క్రమశిక్షణ, కష్టపడేతత్వం అలవరుచుకోవాలని తెలిపారు. పాశ్చాత్య ధోరణి యువతకు మంచిది కాదని, భారతీయ ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని అన్నారు. యోగాను యువత శారీరక సాధనంగా భావించాలని సూచించారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇంక్లూసివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్ (ఐటిబిఐ) ప్రాజెక్ట్‌ను వెంకయ్య నాయుడు ప్రారంభించారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

12 నుంచి మళ్లీ రాగి జావ

- విద్యార్థులకు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న విద్యా శాఖ
- అదే రోజు జగనన్న విద్యా కానుక కిట్లు అందజేత



పాఠశాలలకు చేరిన గ్లాసులు, రాగి జావ పంపిణీకి సిద్ధం చేసిన గ్లాసు

రిప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్న ఈ నెల 12 నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాగి జావ పంపిణీని పునరుద్ధరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను విద్యా శాఖాధికారులు చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి 21న విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. కొద్ది రోజులు సరఫరా చేసిన తర్వాత రాగి పిండి లేకపోవడంతో ఏప్రిల్ మొదటి వారంలో పంపిణీ నిలిపేసింది. స్కూళ్ల పున:ప్రారంభం నేపథ్యంలో పూర్తి స్థాయిలో అందించేందుకు మళ్లీ ఇప్పుడు ఏర్పాట్లు చేసింది. రాగి జావ పంపిణీ కోసం రాష్ట్రంలోని 46,768 పాఠశాలలకు అవసరమైన 37,58,658 గ్లాసులను ఇప్పటికే పంపింది. రాగి జావ తయారీకి అవసరమైన రాగి పిండి, బెల్లాన్ని పౌరసరఫరాల సంస్థ రేషన్ దుకాణాలకు చేరవేసింది. ఐదు కేజీల ప్యాకెట్ల రూపంలో 37,833 క్వింటాళ్లను, కేజీ ప్యాకెట్ల రూపంలో 79,950 క్వింటాళ్ల రాగి పిండిని సరఫరా చేసింది. అదే పరిమాణంలో బెల్లాన్నీ రేషన్ డిపోలకు చేరవేసింది. వీటితోపాటు 11 జిల్లాల్లో 2,437 పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న అక్షయపాత్ర, యాక్తా శక్తి వంటి స్వచ్ఛంద సంస్థలకు 4,293 క్వింటాళ్ల రాగి పిండి, బెల్లాన్ని అందించింది.

అదే రోజున జగనన్న విద్యా కానుకల పంపిణీ

స్కూళ్ల పున:ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కిట్‌లో భాగంగా బ్యాగులు, బెల్టులు, పుస్తకాలు, డిక్షనరీలు, బూట్లు, రెండు జతల యూనిఫారాలు అందించనుంది. గత విద్యా సంవత్సరంలో చోటుచేసుకున్న జాప్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈసారి అందరికీ ఒకేసారి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలల పున:ప్రారంభానికి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 39,95,992 బ్యాగులు పంపిణీ కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 19,29,941 బ్యాగులు పాఠశాలలకు చేరాయి. 28,53,435 బెల్టులు అవసరం కాగా, 20,69,847 సరఫరా అయ్యాయి. విద్యార్థులకు 2,34,46,064 నోటు పుస్తకాలు కావాల్సి ఉండగా, 1,44,89,664 పుస్తకాలు జిల్లాలకు వచ్చాయి. షూస్ 39,83,664 అవసరం కాగా, 23,35,530 చేరాయి. యూనిఫారాలు 39,95,992 రావాల్సి ఉండగా, 30,24,856 వచ్చాయి. విద్యార్థులకు 7,70,729 డిక్షనరీలు అవసరమవుతాయని గుర్తించగా, ఇప్పటివరకు 6,80,548 చేరాయి.

పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం

రాగి జావ పంపిణీ, జగనన్న విద్యా కానుక ప్రారంభం నేపథ్యంలో ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. స్కూల్‌లో సభ ఏర్పాటు చేసి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులను పిలవాలని పేర్కొంది. ఆ కార్యక్రమంలో విద్యార్థులకు కిట్లు అందించాలని సూచించింది.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌పై అమిత్ షా ప్రకటన చేయాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఈ నెల 11న విశాఖపట్నం రానున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకుంటున్నట్టు ప్రకటించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 848వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు గుమ్మడి నరేంద్ర మాట్లాడారు. అమిత్ షా పర్యటన రోజున విశాఖలో ఎక్కడికక్కడ ప్రజలు నిరసనలు తెలియజేయాలని కోరారు. వీటిలో ప్రజాప్రతినిధులూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై కేంద్ర ప్రభుత్వం దుందుడుకుగా ముందుకు వెళ్తే బిజెపి నాయకులను రాష్ట్రంలో తిరగనిచ్చేదిలేదని హెచ్చరించారు. ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించి, పూర్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయం చేయాలి

- రెగ్యులర్ కటాఫ్ 2014 జూన్ తీసుకోవాలి
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై రాష్ట్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం పున:పరిశీలించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. 2014 జూన్ 2 నాటికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. ఎపి ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెగ్యులర్ కావాలంటే 2014 జూన్ నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసి ఉండాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న సుమారు 4 వేల మంది అధ్యాపకులు నష్టపోతున్నారని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం జిఓ 16 ద్వారా 2014 జూన్ 2 నాటికి పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేసిందని గుర్తుచేశారు. వీరిలో 3,800 మంది అధ్యాపకులు ఉన్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే జిఓ ద్వారా వీరు నియమించినట్లు గుర్తు చేశారు. రెగ్యులరైజేషన్ నిబంధనలు మాత్రం ఒక రాష్ట్రంలో ఒకవిధంగా, మరో రాష్ట్రంలో మరోలా ఉండటం సరికాదన్నారు. ఒరిస్సా, రాజస్థాన్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేశారని గుర్తుచేశారు. కాబట్టి 2014 జూన్ 2వ తేది నాటికి ఐదేళ్ల సర్వీస్ ఉండాలనే నిబంధనను రాష్ట్రప్రభుత్వం పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ కో కన్వీనర్ కె రత్నకుమారి మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్ల అందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి కాంట్రాక్ట్ లెక్చరర్లు, వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం కన్వీనర్ కె శ్రీనివాస్ యాదవ్, ఎపి పాలిటెక్నిక్ ఆల్ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ మహిళా జాయింట్ సెక్రటరీ ఆర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విధానంపై ప్రభుత్వం పునరాలోచించాలి

- నెలలో ఒకరోజు ఉద్యోగుల గ్రీవెన్స్ డే
- బొప్పరాజు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ గుర్తింపు సంఘాలతో ప్రతి నెలా ఆయా శాఖాధిపతులందరూ ఒక సమావేశం నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని రెవెన్యూభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గుంటూరు జిల్లాలో అమలవుతున్న తరహాలో అన్ని జిల్లాల్లో ఆయా కలెక్టర్లు ఉద్యోగుల కోసం ఒక రోజు గ్రీవెన్స్‌డే నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం -ఉద్యోగ సంఘాల మధ్య సంబంధాలు మెరుగుపరిచే వ్యవస్థను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని బొప్పరాజు విజ్ఞప్తి చేశారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునర్వ్యవస్థీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. తమ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపిన ట్రేడ్ యూనియన్లు సిఐటియు, ఏఐటియుసి రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాము 92 రోజులుగా చేపట్టిన ఉద్యమానికి స్పందించి డిమాండ్లు పరిష్కరించేందుకు కృషి చేసిన సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎస్‌కు తాము 48 డిమాండ్లతో మెమోరండం ఇవ్వగా అందులో 37 డిమాండ్లు పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారని, మిగిలిన 11 డిమాండ్లు పరిష్కారానికి కూడా కృషి చేస్తామన్నారు. మీడియా సమావేశంలో ఎపి జెఎసి అమరావతి సెక్రటరీ జనరల్ వలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణిపేర్రాజు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు వి.అరలయ్య, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సంఘం నాయకులు పుల్లయ్య పేర్కొన్నారు. అంతకు ముందు సిఎస్ జవహర్‌రెడ్డిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కలిసి ఆయనను సత్కరించారు.

ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం : పేర్నినాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఉద్యోగులకు అనుకూలంగా తీసుకుంటున్న చర్యలే ఇందుకు నిదర్శనమని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్ అమలు చేశారని ఆయన తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 2004 తర్వాత నియామకం అయిన ఉద్యోగులకు పెన్షన్ చాలా తక్కువగా వుండేదని తెలిపారు.

అలాగే పెన్షనర్ చనిపోతే మట్టి ఖర్చులకు సైతం ఇబ్బందిపడే దయనీయమైన పరిస్థితి వుండేదని తెలిపారు. పాదయాత్రలో ఇలాంటి సమస్యలు గుర్తించే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామి ఇచ్చారని ఇపుడు ఆ హామిని నిలబెట్టుకున్నారని అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేశాక కొత్తగా తెస్తున్న జిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు భద్రతను కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 14 ఏళ్లపాటు సిఎంగా వున్న చంద్రబాబునాయుడు చేయలేని పనిని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపారని అన్నారు. అలాగే ఉద్యోగులు అడక్కుండానే 12వ పిఆర్‌సి కమిటిని వేసేందుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను చంద్రబాబునాయుడు తనహయాంలో ఎందుకు రెగ్యులర్ చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే వేతనాల చెల్లింపునకు సమస్యలను రాకూడదని వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యహరిస్తూ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా నిలిచిపోయిందన్నారు.

ఉద్యోగులకు మంచి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘాల నాయకుల అభిప్రాయాలను సిఎం వేర్వేరుగా విన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిపిఎస్ నిర్ణయాన్ని స్వాగతించారు. తాము అనేకం అడుగుతామని, చేయాల్సింది ప్రభుత్వమే గనుక ఏం చేసినా స్వాగతిస్తామని తెలిపారు. అనంతరం సిఎంను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఎన్‌జిఓ సంఘ నాయకులు బండి శ్రీనివాస్, శివారెడ్డి, సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

- తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు అనిత
- హనుమాయమ్మ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం)

వైసిపి ప్రభుత్వంలో దళిత మహిళలే అధికంగా బాధింపబడుతున్నారని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా టంగుటూరు పంచాయతీ పరిధి రావివారిపాలెంలో అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ ఇటీవల హత్యకు గురికావడంతో ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డను అత్యంత దారుణంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేస్తే దళిత మంత్రితో సహా ఏ ఒక్క మంత్రి కూడా బాధిత కుటుంబం పట్ల సానుభూతి ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఇక్కడి పరిణామాలు చూస్తే ఇది కచ్చితంగా రాజకీయ, ప్రభుత్వ హత్యే అని ఆరోపించారు. ఇది కుటుంబ హత్య అని జిల్లా ఎస్పి ప్రకటించడం శోచనీయమన్నారు. హత్య జరిగిన నాటి నుంచి తెలుగుదేశం పార్టీయే అన్ని విధాలా బాధిత కుటుంబానికి ఉండగా నిలబడిందని తెలిపారు. హనుమాయమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని ప్రయోజనాలను వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు డోలా వీరాంజనేయ స్వామి, టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాలు ఐక్యంగా లేకపోతే నష్టం : భూపతిరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగ సంఘాలు అన్నీ ఐక్యంగా లేకపోవడం వల్లే ప్రస్తుతం అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక నష్టం వాటిల్లుతోందని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కోసం చిత్త శుద్ధితో ఏ సంఘం నేతలు పనిచేస్తారో వారికి అండగా ఉద్యోగులందరూ నిలబడాలని ఆయన కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలన్నీ ఒకే తాటిపై లేక పోవడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. ఉద్యోగులు ఇలాగే ఉంటే ఏ ప్రభుత్వాలు వచ్చినా కూడా న్యాయం చేసే పరిస్థితులు ఉండవన్నారు. కొందరు తమ ఉద్యమం వల్లే సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పుకోవడం తగదన్నారు.

మట్టిని మేసేస్తున్నారు !

- చించినాడ దళితుల భూముల నుంచి దౌర్జన్యంగా తరలింపు
- అధికార ఎమ్మెల్యేల అండదండలతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- అన్‌లోడ్ చేస్తుండగా పట్టుకున్న సిపిఎం కార్యకర్తలు
- ముదునూరి, కవురు రాజీనామా చేయాలి : సిపిఎం, టిడిపి డిమాండ్

మేడపాడు ఇటుక బట్టీలో మట్టిని అన్‌లోడ్ చేస్తుండగా పట్టుకున్న లారీ, మీడియాతో మాట్లాడుతున్న బలరాం.

ప్రజాశక్తి - యలమంచిలి (పశ్చిమగోదావరి జిల్లా)

జగనన్న కాలనీల పేరుతో ప్రయివేట్ వ్యక్తులకు మట్టిని అమ్ముకుంటున్న నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, టిడిపి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో దళితులకు చెందిన గోదావరి పెరుగులంక భూముల నుండి మట్టిలోడుతో బయల్దేరిన లారీ మేడపాడు గ్రామంలోని ఓ ఇటుక బట్టీలో అన్‌లోడ్ చేస్తుండగా సిపిఎం కార్యకర్తలు శుక్రవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. అనంతరం బి.బలరాంకు, నిమ్మల రామానాయుడుకు సమాచారం అందించారు. వెంటనే వారు ఘటనా స్థలానికి చేరుకుని లారీని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ.. చించినాడ గ్రామంలో దళితుల భూముల నుండి దౌర్జన్యంగా మట్టిని బయటకు తరలించి ప్రయివేటు వ్యక్తులకు విక్రయిస్తుండటంపై ప్రభుత్వ చీఫ్‌విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులకు సంబంధించిన పెరుగులంకలో మట్టిని అన్యాయంగా తవ్వుతూ జగనన్న కాలనీల పేరు చెప్పి ప్రయివేట్ వ్యక్తులకు మట్టిని విక్రయించడం ఏమిటని ప్రశ్నించారు. దీనికి కారకులందరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిమ్మల మాట్లాడుతూ జగనన్న కాలనీ పేరుతో వంద లారీల మట్టిని బయటి వ్యక్తులకు అమ్ముకుంటూ, పది లారీలను మాత్రమే జగనన్న కాలనీలకు పంపుతున్నారని తెలిపారు. ఒక్కో లారీ రూ.10 వేలకు, రోజుకు వంద లారీలు రూ.10 లక్షల చొప్పున నెల రోజుల్లో రూ.మూడు కోట్లు ఇరువురు దోచుకున్నారని ఆరోపించారు. మట్టి తవ్వకాలకు అనుమతులిచ్చిన మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ సూపర్‌వైజర్ దగ్గరుండి మేడపాడులో తొమ్మిది లారీల మట్టిని దింపుతూ ప్రత్యక్షంగా దొరకడమే దీనికి నిదర్శనమని తెలిపారు. ప్రసాదరాజు, కవురు శ్రీనివాస్‌లకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బిజెపి విద్రోహ పాలనపై 11న విశాఖలో నిరసన ర్యాలీ

- స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు అమిత్ షా ప్రకటన చేయాలి
- వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తొమ్మిదేళ్ల విద్రోహ పాలనపై ఈ నెల 11న ఉదయం పది గంటలకు విశాఖ నగరంలోని రైల్వే డిఆర్ఎం కార్యాలయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకూ వామపక్ష పార్టీలు నిరసన ర్యాలీ నిర్వహించనున్నాయి. ఈ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. విశాఖ జిల్లా పిఠాపురం కాలనీలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వై కొండయ్య, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె శంకరరావులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి అందునా ఉత్తరాంధ్రకు, విశాఖపట్నానికి తీవ్ర ద్రోహం చేసిందన్నారు. విశాఖ మణిహారమైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని, పోర్టు, రక్షణ రంగం, రైల్వే, విద్యుత్, ఆయిల్ పరిశ్రమలు, బ్యాంకులు, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రయివేటీకరిస్తోందని తెలిపారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి ప్రజలపై పెనుభారాలు మోపిందన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను నిరాయుధులను చేసిందని తెలిపారు. రైతులకిచ్చే సబ్సిడీలను హరించి, పంటకు సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా అన్నదాతల ఆత్మహత్యలకు కారణమవుతోందని విమర్శించారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన ఎపి పునర్విభజన చట్ట హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఇలా రాష్ట్రానికి అన్నింటా ద్రోహం చేసి విశాఖలో ఈ నెల 11న విజయోత్సవ సభకు పూనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనిని విజయోత్సవ సభ అనే కంటే విద్రోహ సభ అనడమే సబబు అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విశాఖ సభలో పాల్గొనే ముందు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అన్నింటా రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తుంటే అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలు బిజెపిని పల్లెత్తు మాటనకపోవడం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడమేనని తెలిపారు.

ముద్రగడతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటిబాబు

త్వరలో రాజకీయ నిర్ణయం : ముద్రగడ

ప్రజాశక్తి - కిర్లంపూడి (కాకినాడ జిల్లా)

త్వరలో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తెలిపారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఆయనతో కాకినాడ ఎంపి వంగా గీత, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైసిపి నాయకులు శుక్రవారం భేటీ అయ్యారు. గతంలో తన భవిష్యత్తును ప్రకటిస్తానన్న పద్మనాభంతో వైసిపి నాయకులు సమావేశం కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించినట్లు తెలిసింది. అనంతరం ముద్రగడ మాట్లాడుతూ తన అభిమానులు, కార్యకర్తలతో చర్చించిన అనంతరం తన రాజకీయ భవిష్యత్తు ప్రకటిస్తానని తెలిపారు. ఈ భేటీలో వైసిపి ఎంపిపిలు, కాపు నాయకులు పాల్గొన్నారు.

కార్మిక వర్గాన్ని మోసపుచ్చేలా ప్రభుత్వాల విధానాలు

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు
- నేటి నుంచి తిరుపతిలో సిఐటియు రాష్ట్ర సమావేశాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కార్మికవర్గాన్ని మోసపుచ్చేలా ఉన్నాయని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా కార్మికులు, ఐక్యపోరాటాలు నిర్వహించాలని కోరారు. శనివారం నుంచి మూడురోజులపాటు తిరుపతిలో సిఐటియు రాష్ట్ర సమావేశాలు జరగనున్నాయి. కార్మిక సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశాల్లో రూపొందిస్తామని చెప్పారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్యారంటీ పెన్షన్ స్కీం (జిపిఎస్)లో కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ గ్యారంటీ ఏమీ లేదని, దీనిని అందరూ వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. 10,117 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించారని, అయితే పాదయాత్రలో, వైసిపి ఎన్నికల ప్రణాళికలోనూ 2.4 లక్షల మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్‌చేస్తామని జగన్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నేషనల్ హెల్త్ మిషన్, మున్సిపల్, టిటిడి, స్విమ్స్ ఆస్పత్రి, ఉపాధి చట్టం, వెలుగు ఐకెపి, కస్తూరిబా విద్యా కేంద్రం, ప్రభుత్వరంగ సంస్థలలో ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడూ పర్మినెంట్ కావడం లేదన్నారు. యూనివర్సిటీల్లోని నాన్ టీచింగ్ ఉద్యోగులకు పిఆర్‌సి, జీతాలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో ప్రథమ స్థానంలో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తోందన్నారు.

టిటిడి అటవీ కార్మికులు 945 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ, కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలపై రాష్ట్ర సమావేశాల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడానికి తిరుపతి వేదిక కాబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. వాణిశ్రీ, టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు జి. వెంకటేష్, ఎపి రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి చైర్మన్ జి. నాగవెంకటేష్ పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించకుంటే ఆత్మహత్యలే శరణ్యం

- డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థుల ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

తమకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాల్సి ఉంటుందని 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులు హెచ్చరించారు. గుంటూరు జిల్లా మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో క్వాలిఫైడ్ టీచర్లు నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీనివాసరావు, కర్నూలుకు చెందిన రంగస్వామి, పులివెందులకు చెందిన రమేష్ మాట్లాడారు. గతేడాది జూన్ 17న 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులు ధ్రువపత్రాలు పరిశీలన పూర్తి చేసుకున్న 5887 మందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు గత అసెంబ్లీ సమావేశాల్లో సిఎం జగన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఏప్రిల్ 7న షెడ్యూల్, కౌన్సెలింగ్ తేదీల్లో 4072 ఉద్యోగాలనే ప్రకటించారని తెలిపారు. దీంతో 1815 మందికి ఉద్యోగాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. రోస్టర్ పద్ధతి ప్రకారం పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయలేదన్నారు. ఆర్డర్ ఆఫ్ మెరిట్ వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు అన్యాయం జరుగుతందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే మూకుమ్మడి ఆత్మహత్యలకు పాల్పడతామని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి సొంత జిల్లాలో అందరికీ పోస్టింగులు ఇచ్చి, రాయలసీమ జిల్లాలకు రిక్తహస్తం చూపారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

పంటల బీమా అమలులో నిర్లక్ష్యం

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

మార్కెట్ యార్డ్‌లో పసుపు రైతుతో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

ఖరీఫ్, రబీ సీజన్లలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పంటల బీమా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. వరి, వేరుశనగ, పసుపు తదితర పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కడప మార్కెట్ యార్డులో పసుపు, వేరుశనగ ధాన్యాలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంటకు కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధర రూ.2060 నుంచి 2203 పెంచి కేవలం రూ. 143లతో రైతుల ఆదాయం రెట్టింపు చేశామని ప్రకటించడం దుర్మార్గమన్నారు. 2018లో ఒక టన్ను డిఎపి ధర రూ.10 వేలు ఉండగా ప్రస్తుతం రూ.50 వేలకు పెరిగిందని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించాలన్న సూచనలను పాలక ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మోడీ అధికారంలోకి రాకముందు నమ్మబలికి అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రైతులను కూలీలుగా మార్చి అటు రైతులను, ఇటు వినియోగదారులను ఏకకాలంలో దోపిడీ చేసేందుకు చట్టాలు తీసుకువచ్చారని విమర్శించారు. పెరిగిన వ్యవసాయ పెట్టుబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రామచంద్రారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు

రూ. 8 వేల కోట్లతో వైద్య కళాశాలలు

- తొలివిడత విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల
- విజయనగరం వైద్యకళాశాల నిర్మాణ పనుల తనిఖీలో ఎంటి కృష్ణబాబు

ప్రజాశక్తి-విజయనగరం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల్లో అన్ని రకాల ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ. ఎనిమిది వేల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలను దశలవారీగా ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. విజయనగరంలోని గాజులరేగ వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులతో కలిసి ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల తరగతి గదులు, హాస్టల్ భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మీడియాతో మాట్లాడుతూ తొలివిడతగా నిర్మిస్తున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. వీటిలో నాలుగు కళాశాలలకు ఇప్పటికే అనుమతి లభించిందని, రాజమండ్రి వైద్య కళాశాలకు కూడా కొద్ది రోజుల్లో అనుమతులు రానున్నాయని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా జులై 15 నాటికే ఈ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆగస్టు నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పాడేరు, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలు 2024-25 విద్యాసంవ త్సరంలో, మరో తొమ్మిది వైద్య ప్రభుత్వ వైద్య కళా శాలలు 2025-26లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. తనిఖీలో ఎపిఎంఎస్ఐడిసి ఎమ్‌డి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఎంఇ వరప్రసాద్, ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఇ అంకమ్మ చౌదరి, ఇఇ బిఎన్ ప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మలీల తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిఇఎపై వివక్ష తగదు : ఆస్కార్‌రావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బదిలీల్లో గుర్తింపు పొందిన సర్వీసు అసోసియేషన్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేరుగా చూడటం తగదని కేవలం తమ సంఘానికి చెందిన ఆఫీసు బేరర్ల లేఖలను మాత్రమే నిలుపుదల(హోల్డ్) చేయడం తగదని ఈ విషయంలో పునరాలోచించాలని ఎపిజిఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆస్కారరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26 జిల్లాల్లో 14 జిల్లాల్లో దళితులే అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్నారని తెలిపారు. ఎపిజిఇఎ విషయంలో సూర్యనారాయణ సంఘంగా కాకుండా దళిత, బడుగు, బలహీనవర్గాల సంఘంగా గుర్తించి మిగిలిన ఉద్యోగ సంఘాల తరహాలోనే తమ సంఘాన్ని కూడా ఆదరించాలని ఆస్కార్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని తమ సంఘం ఆహ్వానిస్తుందన్నారు. ఎపిజిఇఎ అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణపై ప్రభుత్వం తమ ఆగ్రహాన్ని తగ్గించుకోవాలని, సంఘం పరంగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా అది సంఘం సమిష్టి నిర్ణయమే అవుతుందన్నారు.

రూ.1500 కోట్ల సమీకరణలో ఐఐఎఫ్ఎల్

- ఎన్‌సిడిలపై 9 శాతం వడ్డీ

హైదరాబాద్ : నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లు జారీ చేయడం ద్వారా రూ.1500 కోట్లు సమీకరించాలని నిర్ణయించినట్లు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వెల్లడించింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రమీలా మాట్లాడుతూ.. ఈ బాండ్లపై 9 శాతం వరకు వడ్డీ అందించనున్నట్లు తెలిపారు. రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేస్తున్నామన్నారు. కనీస పెట్టుబడి రూ.10,000 పెట్టాల్సి ఉంటుందన్నారు. 2023 మార్చి 31 నాటికి సంస్థ లోన్ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ రూ. 64,638 కోట్లుగా ఉందన్నారు. ఇందులో 95 శాతం రుణాలు కూడా రిటైల్ రంగానివేనని అన్నారు. సంస్థ స్థూల ఎన్‌పిఎలు 1.8 శాతంగా ఉన్నాయన్నారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాలు కీలక వాటాను కలిగి ఉన్నాయన్నారు.

ఐటెల్ ఎస్23 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : దేశంలో తొలిసారి చౌక ధరలో 16జిబి ర్యామ్, 50 ఎంపి ఎఐ కెమెరాతో ఐటెల్ ఎస్23ని ఆవిష్కరించినట్లు ఐటెల్ వెల్లడించింది. దీని ధరను రూ.8,799గా ప్రకటించింది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను అమెజాన్ పోర్టల్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపింది. ఇందులో 4జిబి ర్యామ్, 8జిబి, ర్యామ్ వేరియంట్లను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఎస్23 మోడల్ 128జిబి మెమోరితో వస్తోన్నప్పటికీ 1టివి మైక్రోఎస్‌డి కార్డ్‌తో విస్తరించుకోవచ్చని తెలిపింది. ఆండ్రాయిడ్ 12 ఆపరేటింగ్ సిస్టమ్‌తో దీన్ని అందిస్తున్నట్లు తెలిపింది.

మెక్‌డొనాల్డ్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా జూనియర్ ఎన్‌టిఆర్

హైదరాబాద్ : మెక్‌డొనాల్డ్స్ ఇండియా తన బ్రాండ్‌అంబాసీడర్‌గా ప్రముఖ నటుడు జూనియర్ ఎన్‌టిఆర్‌ను ఎంచుకుంది. ఇటీవల ఆస్కార్ విన్నింగ్ 'నాటు-నాటు' పాటకు యావత్ ప్రపంచాన్ని డ్యాన్స్ చేయించిన టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్‌టిఆర్‌ను ప్రచారకర్తగా ప్రకటించడం ద్వారా తమ స్థాయిని మరింత పైకి తీసుకెళ్తుందని ఆ సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది.

సభలో నారా లోకేష్

సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులను మోసం చేశారు

- పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి-సిద్ధవటం (అన్నమయ్య జిల్లా)

సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఉద్యోగులను మోసం చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 121 రోజుకు చేరుకుంది. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలోని చంటిగారిపల్లె నుంచి ప్రారంభమైన పాదయాత్ర మూలపల్లె, సిద్ధవటం, కమ్మపాలెం, జంగాలపల్లి వరకు సాగింది. ఆయా ప్రాంతాల్లో స్థానికులతో సమావేశాలు, ముఖాముఖి నిర్వహించారు. సిద్ధవటంలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. ప్రతిసారి చర్చలు అంటూ నమ్మించడం ఉద్యోగుల గొంతు కొయ్యడమేనని విమర్శించారు. మూడు లక్షల మంది ఉద్యోగులు నష్టపోయేలా ఇప్పుడు మళ్లీ జిపిఎస్ అంటున్నారని దుయ్యబట్టారు. ఇళ్లు కట్టించి ఇస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, ఇప్పుడు ఇళ్లు కట్టలేదని సుమారు లక్ష మందికి ఇళ్ల పట్టాలు రద్దు చేశారని తెలిపారు. మరో మూడు లక్షల మంది ఇళ్ల పట్టాలు వెనక్కి తీసుకోవడానికి స్కెచ్ వేశారని విమర్శించారు.

ఎప్సన్ ప్రచారకర్తగా రష్మిక

న్యూఢిల్లీ : డిజిటల్ ప్రింటింగ్ సొల్యూషన్స్ సంస్థ ఎప్సన్ తన ప్రచారకర్తగా నటీ రష్మిక మందన్నను నియమించుకుంది. భారత్‌లో ప్రజాదరణ కలిగిన రష్మిక భారత్‌లో తమ ఎప్సన్ ఉత్పత్తులకు ప్రచారం చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపింది. ఎప్సన్ ఎకోట్యాంక్ ప్రింటర్స్ కోసం రూపొందించిన మల్టీ మీడియా క్యాంపెయిన్‌లో ఆమె మొదటిగా కనిపించనున్నారని ఎప్సన్ ఇండియా బ్రాండ్ అండ్ కమ్యూనికేషన్ డైరెక్టర్ తుషాద్ తలతి పేర్కొన్నారు.

పార్టీ ఎడ్యుకేషన్ సిరీస్ 2, 5 వెలువడినవి

పార్టీ ఎడ్యుకేషన్ సిరీస్ 2
చారిత్రక భౌతిక వాదం
వెల : 20/-
చారిత్రక భౌతిక వాదం

పార్టీ ఎడ్యుకేషన్ సిరీస్ 5
పార్టీ కార్యక్రమం
వెల : 15/-
పార్టీ కర్యక్రమం

ప్రతులకు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), ఆంధ్రప్రదేశ్ కమిటీ
27-13-3, గవర్నర్‌పేట, విజయవాడ - 2,
ఫోన్ నెం. 0866 2577202, 9490098000

సంపాదకీయం

మద్దతుపై మళ్లీ మోసం

ఖరీఫ్ సీజన్ పంటలకు ఈ నెల 7న కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేనంత గొప్పగా తాము అన్నదాతలను ప్రోత్సహిస్తున్నామంటూ ఈ సందర్భంగా బిజెపి నేతలు ప్రచార బాకాలూదుతున్నారు. కానీ వాస్తవమేంటి? రైతన్నల ఆదాయం రెట్టింపు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాషాయ పార్టీ ..పాలనా పగ్గాలు చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తయినా ఇప్పటికీ వంచనకు పాల్పడుతోందే తప్ప వ్యవసాయోద్ధరణకు ఇసుమంత సాయం కూడా చేసింది లేదు. సాగు పెట్టుబడి, రైతు కుటుంబ కాయకష్టం విలువ కట్టి దానికి 50 శాతం లాభం కలిపి మద్దతు ధరలు ప్రకటించాలనేది వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు, నిపుణులు మొదటి నుంచి ఘోషిస్తున్న డిమాండ్. స్వామినాథన్ కమిషన్ దీనినే శాస్త్రీయ రూపంలో సి2 ప్లస్ 50 పర్సెంట్‌గా ప్రతిపాదించారు. ఈ సూత్రీకరణలో మద్దతు ధరను చట్టబద్ధం చేస్తేనే రైతన్నకు కాస్త ఊరట కలిగి దేశానికి వెన్నుముకగా ఉన్న పల్లె సీమలు ప్రగతి బాట పట్టేది. బిజెపి కేంద్రంలో అధికారంలోకి రావడానికి దారితీసిన కారణాల్లో సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రాతిపదికన పంటలకు మద్దతు ధర కల్పిస్తామనే వాగ్దానం కూడా ప్రధానమైనది. ఏరుదాటేదాకా ఓడ మల్లన్న..నానుడిలా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానానికి బిజెపి తిలోదకాలు ఇచ్చేసింది. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే చీకటి చట్టాలను తీసుకొచ్చి రైతన్నల ఆగ్రహాన్ని చవిచూసింది. ఎన్ని కుతంత్రాలు, కుట్రలకు తెర లేపినా..ఎంతటి తీవ్రమైన అణిచివేతలకు, వేధింపులకు పాల్పడిన మడమ తిప్పని పోరాట పటిమతో ఆ చీకటి చట్టాలను అన్నదాతలు వెనక్కినెట్టి వ్యవసాయోద్యమ చరిత్రకు కొత్త పేజీలను జత చేశారు. కానీ మోడీ సర్కార్ నేటికీ పాఠాలు నేర్చినట్టు లేదు. అందుకే తన దగాకోరు తనాన్ని ప్రస్తుత ఎంఎస్‌పి ప్రకటనలోనూ కొనసాగించింది.

కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రామాణికాల్లో ఇవ్వకపోవడం దుర్మార్గం. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారకాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సాగు ఖర్చులు రైతన్నకు గుదిబండగా మారాయి. అకాల వర్షాలు, ఇతర ప్రకృతి విపత్తులు మోసుకొచ్చే నష్టాలు చెప్పనలవికావు. ఇ-క్రాప్ వంటి డిజిటల్ చిక్కుముడులతో పంటలకు అందాల్సిన బీమా సైతం అందకుండా రూ.కోట్లాది ప్రీమియం సొమ్ము కార్పొరేట్ గల్లాపెట్టెలు చేరుతోందే తప్ప అన్నదాతకు ఊరడింపు దక్కడం లేదు. విత్త సంస్థల నుంచి రుణసాయం కూడా ఎండమావిలో నీటిచెమ్మ తీరునే తలపిస్తోంది. కష్టాల సుడిగుండంలో చిక్కుకున్న రైతన్నకు నామమాత్రపు ఎంఎస్‌పితో ప్రోత్సహం దక్కకపోగా కన్నీరే మిగులుతోంది. కేంద్ర ప్రభుత్వ చర్యలు రైతులను ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులను పచ్చి దగాకు గురిచేస్తున్నాయి.

అఖిల భారత కిసాన్ సభ వంటి రైతు సంఘాలు కేంద్రం మోసాన్ని ఆధార సహితంగా నిరూపించాయి. ధాన్యానికి క్వింటాలకు రూ.2183, జొన్నకు రూ.3180, కందికి రూ.7000, పత్తికి రూ.6620 చొప్పున కేంద్రం ఎంఎస్‌పి ప్రకటించింది. కానీ సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రకారం..ధాన్యానికి కింటాకు రూ.2866.5, జొన్నకు రూ.2833, కందికి రూ.8989.5, పత్తికి రూ.8679 ప్రకటించాలి. రైతు సంఘాల విశ్లేషణల ప్రకారం..సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రకారం ఎంఎస్‌పి ప్రకటించని కారణంగా ధాన్యం పండించే రైతులు క్వింటాలుకు రూ.683.5 నష్టపోనున్నారు. అలాగే కంది పప్పు, పెసర, మినపగుళ్లు, పొద్దు తిరుగుడు విత్తనాలు, నువ్వులు, నైజర్ సీడ్స్, పత్తి పంటలకు క్వింటాలకు కనీసంలో కనీసం రూ.2000 చొప్పున రైతులు కోల్పోనున్నారు. వీటిలో కొన్ని పంటలకయితే క్వింటాలకు రూ.3000 మించి నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితిని కేంద్రం కల్పిస్తోంది. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ (సిఎసిపి) అంచనాల కంటే ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సాగు పెట్టుబడులు అధికంగా ఉంటున్నాయి. అంటే సాగు పెట్టుబడులను కావాలనే సిఎసిపి తక్కువగా చూపి..జాతీయ సగటు కంటే అధికంగా ఎంఎస్‌పి ఇచ్చామంటూ ప్రచారం చేస్తుండటం మోడీ సర్కార్ నయవంచన. ఉదాహరణకు కేరళలో వరి సాగు ఖర్చు (సి2) క్వింటాలకు కనీసం రూ.2847 అవుతుంది. కానీ సిఎసిపి రూ.2338గానే లెక్కకట్టింది. పంజాబ్‌లో కనీస సి2 రూ.2089 అయితే దానిని కూడా రూ.1462గానే సిఎసిపి లెక్కకట్టింది. మిగిలిన అన్ని పంటలకూ ఇదే వంచన. దేశానికి అన్నం పెట్టే రైతన్నను వంచించడం కంటే దేశద్రోహం ఉండదు. మోడీ సర్కార్ ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రకారం ఎంఎస్‌పి ప్రకటించి చట్టబద్ధం చేయాలి. పదేపదే ఇదే ద్రోహానికి ఒడిగడుతున్న బిజెపిని సాగనంపేందుకు సాగుదార్లంతా సిద్ధం కావాలి.

మహనీయుల మాట



కేవలం తన శ్రమని అమ్ముకుని బతికే వర్గం. ఎటువంటి పెట్టుబడి నుంచీ లాభం పొందని వర్గం. తన సుఖదు:ఖాలూ చావు బతుకులూ అన్నీ తన శ్రమకున్న గిరాకీపై ఆధారపడే వర్గం. ఆ రకంగా నిరంతరం మారిపోయే వాణిజ్య పరిస్థితులపైనా, విచ్చలవిడి పోటీ పైనా ఆధారపడి బతికే వర్గం. ఒక్క మాటలో చెప్పాలంటే పందొమ్మిదో శతాబ్దపు కార్మికుడే శ్రామికుడు. పందొమ్మిదో శతాబ్దపు కార్మిక వర్గమే శ్రామిక వర్గం.

- మార్క్స్, ఏంగెల్స్

విద్యుత్ పేరుతో నిలువు దోపిడీ

విశ్లేషణ

వేసవి ఎండలు మండిపోతున్నాయి. విద్యుత్ కోతలతో జనం అల్లాడిపోతున్నారు. దానికి తోడు ఈ నెల వచ్చిన కరెంట్ బిల్లులు చూసి జనానికి షాక్ కొట్టింది. వేసవి కదా కరెంటు ఎక్కువ వాడుకున్నామేమోనని కొందరు సరిపెట్టుకున్నారు. కానీ అసలు నిజం వేరు.

ప్రభుత్వం విద్యుత్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నది. ఈ నెల ముప్పేట దాడి చేసింది. వాడుకున్న కరెంటుకి రేట్లు ఎక్కువగానే ఉన్నాయి. అయితే అసలు కంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయి. ట్రూ అప్, సర్దుబాటు, ఎఫ్.పి.పి.సి.ఎ...ఇలా రకరకాల పేర్లతో జనాన్ని బాదేస్తున్నారు. ఏనాడో వాడుకున్న కరెంట్‌కి ఆనాడే బిల్లు కట్టేసినా, విద్యుత్ సంస్థలు లెక్కలు వేసుకుని మీరు చెల్లించిన బిల్లు చాలలేదు, మాకు ఖర్చులు పెరిగాయి, మళ్ళీ అదనంగా కట్టండంటూ జనం నుండి వసూలు చేయటమే ఈ సర్దుబాటు చార్జీల మర్మం. ప్రపంచంలో ఏ సరుకుకూ ఈ పద్ధతి ఉండదు. కానీ విద్యుత్‌లో మాత్రం సంస్కరణల పేరుతో ఈ సర్దుబాటు చార్జీలకు చట్టబద్ధత కల్పించారు. 2014 నుండి 19 వరకు వినియోగించుకున్న కరెంట్‌కు ఆనాడు బిల్లులు కట్టేశారు. కానీ ప్రభుత్వం 2900 కోట్ల రూపాయలు లోటు వచ్చిందని జనం నుండి 36 నెలల పాటు వసూలు చేయటానికి విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా అనుమతి పొందారు. ఇప్పటికి 11 నెలలు వసూలు చేశారు. ఇంకా 25 నెలలు యూనిట్‌కి సుమారు 20 పైసల చొప్పున వసూలు చేస్తారు. మళ్ళీ 2021-22 ఆర్థిక సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు కట్టిన బిల్లులు చాల్లేదని అదనంగా రూ.3083 కోట్లు జనం నుండి వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల బిల్లులో 2021 మే నెలలో వాడుకున్న కరెంట్‌కు యూనిట్ 20 పైసలు చొప్పున మళ్ళీ ఇప్పుడు వేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్నో సంవత్సరాలు ఎందుకు ఆగాలి? ఏ నెలలో ఖర్చు అదనంగా అయినా, మరుసటి నెలలోనే అదనంగా వసూలు చేసే విధానం ప్రవేశ పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నిస్సిగ్గుగా దానిని అమలు చేస్తున్నది. అందుకే ఏప్రిల్ నెలలో వాడుకున్న కరెంటుకు లోటు వచ్చిందని ఈ నెల బిల్లులో 40 పైసలు చొప్పున యూనిట్‌కు కలిపారు. ఈ మూడు రకాల భారాలు యూనిట్‌కు 80 పైసలు చొప్పున ఈ నెల బిల్లులో అదనంగా వేశారు. ఇది అదనపు వడ్డన.



సిహెచ్. బాబూరావు

తక్కువ కరెంట్ ఉపయోగించే వారిపై ఈ భారం మరింతగా పడింది. విజయవాడలో ఒక ఇంటిలో 10 యూనిట్లు వాడారు. యూనిట్‌కు రూ.1.90 పైసలు చొప్పున రూ.19 వారు వాడుకున్న అసలు కరెంట్ బిల్లు. రూ.30 ఫిక్స్‌డ్ చార్జీ, రూ. 25 కస్టమర్ చార్జీ, 2014-19లో వాడుకున్న కరెంట్ రూ.105 ట్రూఅప్ చార్జీ, 2021 మే నెలలో వాడిన విద్యుత్‌కు అదనంగా రూ.62 సర్దుబాటు చార్జీ, 2023 ఏప్రిల్‌లో వినియోగించిన విద్యుత్‌కు రూ.175 సర్దుబాటు చార్జీ ఈ నెల బిల్లులో వేశారు. మూడు రకాల సర్దుబాటు చార్జీలు కలిపి రూ.342. మొత్తం బిల్లు రూ.416 అయ్యింది. ఇందులో ఈ నెల వాడిన కరెంట్ బిల్లు రూ. 19 మాత్రమే. మొత్తం బిల్లులో 5 శాతం అసలు కరెంట్ బిల్లు, 13 శాతం ఇతర చార్జీలు, 82 శాతం సర్దుబాటు చార్జీలు. మొత్తం కొసరు చార్జీలు 95 శాతం వున్నాయి. ఇలా ప్రతీ బిల్లులో దొడ్డి దారిన 10-95 శాతం వరకు అదనపు భారాలే! సర్దుబాటు చార్జీలు 10-80 శాతం వరకు వేశారు.

ప్రభుత్వాలు జనం కళ్ళుగప్పటానికి కొత్త కొత్త రూపాలలో, మోసపూరిత పద్ధతుల్లో భారం వేస్తున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ సుంకం ఇలా విడివిడిగా వడ్డిస్తున్నారు. ట్రూ అప్, సర్దుబాటు చార్జీల రూపంలో మరో బాదుడు. ఇది మోడీ, జగన్ జాయింట్ బాదుడు. మీ డిపాజిట్ చాలలేదని అదనపు డిపాజిట్ పేరుతో, మీ ఇంట్లో టీవీ, ఫ్రిజ్, ఏసీలు కొనుక్కుంటే అదనపు లోడ్ పేరుతో డెవలప్‌మెంట్ చార్జీలని నోటీసులు ఇస్తారు. ఇలా ఒకటి కాదు, జనాన్ని పలు రూపాల్లో పీల్చి పిప్పి చేస్తున్నారు. వినియోగదారులు ప్రత్యక్షంగా కట్టే బిల్లులే కాకుండా, పంచాయతీ, మున్సిపాలిటీలకు కరెంటు బిల్లు పెరిగినా పరోక్షంగా జనం కట్టాల్సిందే.

వీటన్నిటికీ ముఖ్యమైన కారణం విద్యుత్ సంస్కరణల పేరుతో ఆనాడు, ఈనాడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు చేపట్టిన విధానాలే. విద్యుత్ అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుని వ్యాపారసంస్థలుగా మార్చేశారు. మోడీ ప్రభుత్వం అడ్డగోలుగా అదానీకి, కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని కట్టబెట్టడానికి ఈ దోపిడీని వేగవంతం చేసింది. పైగా విద్యుత్ చట్టాలను సవరిస్తోంది. రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్రానికి పూర్తిగా లొంగిపోయింది. తూచా తప్పక అమలు చేస్తూ.. జనం జేబులు ఖాళీ చేస్తోంది. విద్యుత్ ఉత్పత్తినే కాకుండా పంపిణీని కూడా కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలకు కేంద్రం కట్టబెడుతోంది.

మన రాష్ట్రంలో వ్యవసాయానికి అందించే విద్యుత్ మొత్తం 30 సంవత్సరాల పాటు అదానీ కంపెనీ సరఫరా చేసే విధంగా ఒప్పందం చేసేసుకున్నారు. ప్రభుత్వం థర్మల్ స్టేషన్లలో ఉత్పత్తిచేసే విద్యుత్తుకు అధిక భాగం బొగ్గు సరఫరా చేసేది అదానీ, ఇతర కార్పొరేట్ కంపెనీలే. కచ్చితంగా 20 శాతం విదేశీ బొగ్గు వాడాలని కేంద్రం షరతు పెట్టింది. విదేశాల్లోని బొగ్గు గనులు అదానీవే. బొగ్గు రవాణా చేసే నౌకాశ్రయాలు అదానీవే. సోలార్ ఇతర విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలు అదానీ చేతిలోకి వచ్చేస్తున్నాయి. ఇప్పుడు విద్యుత్ స్మార్ట్‌మీటర్లు తయారు చేసే సంస్థలను అదానీ ప్రారంభించారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలకు కారణం పాలకులే. బొగ్గు, ఇంధనం రేట్లు కార్పొరేట్లు పెంచుకొని, కృత్రిమ కొరత సృష్టించి కోట్ల రూపాయలు గడించుకోవటానికి ప్రభుత్వాలు అవకాశమిస్తాయి. వేసవి లోనూ, ఇతర సమయాల్లోనూ విద్యుత్ అదనంగా ప్రైవేట్ కంపెనీల నుంచి పంపిణీ సంస్థలు కొనుగోలు చేస్తాయి. రెండు, మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్తును యూనిట్‌కు పది నుంచి రూ.20 వరకు కొంటారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటున్నది. పాలకులు, నేతల జేబులు నిండుతున్నాయి. ఇటీవల రాష్ట్రప్రభుత్వం అడ్డగోలుగా హిందూజా సంస్థకు రూ.1200 కోట్లు చెల్లించింది. డబ్బు లేకపోతే అప్పు తీసుకోవడానికి అనుమతించి కౌంటర్ గ్యారెంటీ ఇచ్చింది. ఈ రూ.1200 కోట్లు మళ్ళీ సర్దుబాటు చార్జీల రూపంలో జనం నెత్తినే వేస్తారు. వ్యవసాయానికి, ఇళ్ళకు స్మార్ట్‌మీటర్ల పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈ మీటర్ల కొనుగోలులో భారీ అవినీతి చోటు చేసుకుంటున్నది. అదానీ, పాలకుల అండతో మన రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని శాసిస్తున్న మరో కంపెనీ షిరిడీ సాయి సంస్థకు ఈ మీటర్ల సరఫరా కాంట్రాక్టు దక్కిందని వార్తలు వస్తున్నాయి. నెలకు రూ.120 చొప్పున ప్రతి ఇంటికి 10 సంవత్సరాలు పాటు 120 నెలల పాటు మీటర్ ఖర్చు జనం దగ్గర నుండే వసూలు చేస్తారు. మళ్ళీ మీటర్ నిర్వహణ ఖర్చు అదనం. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందుగా డబ్బు చెల్లించి విద్యుత్ వాడుకునే ప్రీపెయిడ్ పద్ధతి రాబోతున్నది. ఏ గంటలో ఎంత కరెంట్ వాడారో లెక్క తెలుస్తోంది. భవిష్యత్‌లో ప్రతీ గంటకూ విడివిడిగా విద్యుత్ రేట్లు నిర్ణయిస్తారు. అధిక విద్యుత్ వాడే సమయంలో అధిక రేట్లు ఉంటాయి. ఇలా కార్పొరేట్లను బాగు చేయటానికి, పాలకుల జేబులు నింపుకోవడానికి రాష్ట్ర ప్రజలపై వివిధ రకాల పోట్లు పొడుస్తున్నారు. వై.సి.పి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ పేదల ప్రతినిధి అని చెప్పుకుంటూనే పేదలపై అధిక భారం మోపుతున్నారు. అసలైన పెత్తందారులైన అదానీ తదితర కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారు.

> ప్రభుత్వాలు జనం కళ్ళుగప్పటానికి కొత్త కొత్త రూపాలలో, మోసపూరిత పద్ధతుల్లో భారం వేస్తున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ సుంకం ఇలా విడివిడిగా వడ్డిస్తున్నారు. ట్రూ అప్, సర్దుబాటు చార్జీల రూపంలో మరో బాదుడు. ఇది మోడీ, జగన్ జాయింట్ బాదుడు. మీ డిపాజిట్ చాలలేదని అదనపు డిపాజిట్ పేరుతో, మీ ఇంట్లో టీవీ, ఫ్రిజ్, ఏసీలు కొనుక్కుంటే అదనపు లోడ్ పేరుతో డెవలప్‌మెంట్ చార్జీలని నోటీసులు ఇస్తారు. ఇలా ఒకటి కాదు, జనాన్ని పలు రూపాల్లో పీల్చి పిప్పి చేస్తున్నారు. వినియోగదారులు ప్రత్యక్షంగా కట్టే బిల్లులే కాకుండా, పంచాయతీ, మున్సిపాలిటీలకు కరెంటు బిల్లు పెరిగినా పరోక్షంగా జనం కట్టాల్సిందే.

కార్పొరేట్లకు అనుకూలమైన ఈ విద్యుత్ సంస్కరణల విషయంలో ప్రధాన పార్టీలు అందరిదీ ఒకటే దారి. మోడీ, బిజెపి ఇందులో కీలక పాత్ర. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మోడీకి దాసోహం అంటోంది. ఈ విధానాలతో రాజకీయంగానే కాకుండా, ఆర్థికంగానూ లబ్ధి పొందుతున్నది. గతంలో తెలుగుదేశం 2000 సంవత్సరం నుండి ప్రపంచబ్యాంకు సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసింది. చార్జీలు పెంచింది. ప్రజల నిరసనలను ఎదుర్కొన్నది. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి వ్యతిరేకిస్తున్నా, విధానాల విషయంలో వారికి తేడా లేదు. కేంద్రం విధానాలకు మద్దతు ఇవ్వటంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పోటీ పడుతున్నాయి. తొలి నుండి సిపిఎం, వామపక్షాలు, మేధావులు, ప్రజాసంఘాలు ఈ విద్యుత్ సంస్కరణలను, భారాలను, ప్రైవేటీకరణ ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ నికరమైన పోరాటం సాగిస్తున్నాయి. సిపిఎం విద్యుత్ నియంత్రణ మండలిలో ప్రభుత్వ విధానాల బండారాన్ని ఎండగడుతూ ప్రత్యామ్నాయాలను ముందు ఉంచుతున్నది. గతంలో ప్రజల నిరసనను ఎదుర్కొన్న పాలక పార్టీలు ప్రజలను మభ్యపరుస్తున్నాయి. ముక్కలు ముక్కలుగా భారాలు వేస్తున్నాయి. సంక్షేమం ముసుగులో ప్రజల కళ్ళు కప్పుతున్నాయి. సచివాలయాలు, వాలంటీర్లు, పోలీసు వ్యవస్థ ద్వారా నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. కుల,మత ఇతర విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. ప్రజల చైతన్యాన్ని నీరుగారుస్తున్నారు. అందుకే ప్రజలు వాస్తవాలు గమనించాలి. చైతన్యవంతులు కావాలి. తక్షణ భారాలతో పాటు దీర్ఘకాలిక ప్రమాదాన్ని గుర్తించాలి. ఎదుర్కోవాలి. తక్షణం పెంచిన ట్రూ అప్, సర్దుబాటు చార్జీల భారాలను పూర్తిగా రద్దు చేయాలి. వినియోగించుకున్న కరెంటుపై మళ్లీ మళ్లీ భారాలు వేసే ఈ పద్ధతిని రద్దు చేయాలి. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టరాదు. నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల అవసరం లేదు. అదానీ, కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి. ప్రైవేటీకరణ విడనాడాలి. ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ కొనసాగాలి. లోపాలు సవరించుకోవాలి. ఈ అంశాల సాధనకై ప్రజలందరూ ఐక్యంగా కలిసిరావాలి.

/వ్యాసకర్త : సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

★

బాలాసోర్ విషాదంతో నేర్వాల్సిన పాఠాలు!

వ్యాఖ్య

ఒడిషా లోని బాలాసోర్ జిల్లాలో జూన్ 2 సంభవించిన భయంకరమైన రైలు ప్రమాదంతో యావత్ దేశం నివ్వెరపోయింది. ఈ ఘోర కలిలో 288 మంది మరణించగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. వేగంగా వస్తున్న రైలు తప్పుడు లైన్‌లోకి వెళ్ళి అక్కడ ఇనుప ఖనిజంతో నిండిన, ఆగి వున్న గూడ్స్ రైలును ఢీ కొట్టి పట్టాలు తప్పింది. ఈ ఘటనలో పట్టాలు తప్పిన కొన్ని బోగీలు ఎదురుగా వేగంగా వస్తున్న మూడో రైలు బోగీలు కొన్ని పట్టాలు తప్పడానికి కారణమయ్యాయి. ఈ ఘటనలోని రెండు రైళ్ళు పూర్తిగా ప్రయాణికులతో నిండి వున్నాయి. ఈ రైళ్ళలో సాధారణ ప్రయాణికులతో పాటూ పశ్చిమ బెంగాల్, ఒడిషా, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రధానంగా ప్రయాణించే వలస కార్మికులు, వారి కుటుంబాలు వున్నాయి. మన దేశంలో రైలు ప్రమాదాలు కొత్తేమీ కాదు, 2017-21 మధ్య కాలంలో 2 వేలకు పైగా దుర్ఘటనలు జరిగాయి. వీటి వల్ల జరిగిన ప్రమాదాలు 217 వున్నాయి. వీటిల్లో ప్రాణ నష్టం, గాయపడడం, రైల్వే ఆస్తులకు నష్టం వంటివి సంభవించాయి. కానీ తాజాగా జరిగిన బాలాసోర్ విషాదంలో ప్రమాద తీవ్రత కారణంగా పెద్ద సంఖ్యలో ప్రయాణికులు చనిపోవడం, గాయపడడమే కాకుండా రైల్వే ఆస్తులకు నష్టం జరిగింది. అంతే కాకుండా, ఇటీవల కాలంలో ప్రజల భద్రతకు, వారి సౌకర్యానికి వీలుగా వుండే అత్యంత అధునాతనమైన సాంకేతికతను ఉపయోగించి భారతీయ రైల్వేస్‌ను 'స్మార్ట్, స్పీడ్ రవాణా వ్యవస్థగా మారుస్తున్నా'మన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించారు. ఆ నేపథ్యంలో కూడా ఈ రైలు ప్రమాదం ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెట్టింది.

దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ళను ప్రధాని మోడీ ప్రారంభించడం ద్వారా, ఈ రకమైన హైప్‌ను సృష్టించడంలో మోడీ ప్రభుత్వం మితిమీరి వ్యవహరించింది. రైల్వేస్‌లో మూల ధన వ్యయం కోసం ప్రధానంగా ఈ సెమీ హై స్పీడ్ వందేభారత్ రైళ్ల కోసం, 1275 స్టేషన్ల ఆధునీకరణ తదితర కార్యకలాపాల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.2.4 లక్షల కోట్లకు పైగా కేటాయించారు. ఈ పరిస్థితుల్లో బాలాసోర్ రైలు ప్రమాదం జరగడమన్నది ప్రజలకు హృదయాన్ని కదలించే మేల్కొలుపు వంటిది. బృహత్తరమైన రైల్వే వ్యవస్థలో అంతా సవ్యంగా సాగడంలేదనే అభిప్రాయాన్ని కలిగించింది. మెయిన్ లైన్‌లో కోల్‌కతా నుండి చెన్నై వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ఆగిన లూప్‌లైన్ లోకి ఎందుకు ప్రవేశించిందన్న కారణాన్ని కనుగొనాలంటూ సర్వత్రా డిమాండ్ వస్తోంది. రైళ్ళు ప్రయాణించే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా ఈ ప్రమాదం జరిగి వుండవచ్చని రైల్వే బోర్డు, రైల్వే మంత్రి ఇప్పటికే సూచనప్రాయంగా పేర్కొన్నారు. అయితే పాయింట్స్ వ్యవస్థలో కొన్ని అవకతవకలు జరిగి వుండవచ్చనే అనుమానాలు కూడా వారు వ్యక్తం చేశారు. అందువల్ల దీనిపై సిబిఐ విచారణ జరపాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. అయితే ఇది అసలు విషయాన్ని పక్కకు మళ్లించేందుకు పన్నిన ఎత్తుగడలా కనిపిస్తోంది. ఈ దుర్ఘటనలో నేరపూరితమైన కోణం ఏమైనా వుందా అనే విషయంపై దర్యాప్తు చేయాల్సిన అవసరం వుందని నిర్ధారించడానికి ముందుగా రైల్వే భద్రతా కమిషనర్ విచారణ పూర్తయ్యే వరకు ఎందుకు వేచి వుండలేదు!

> భద్రత పట్ల నేరపూరితమైన ఈ నిర్లక్ష్య విధానమే కాకుండా, రైల్వేలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా వుంది. ఈ కొరత కారణంగా చాలా తరచుగా లోకో సిబ్బంది 12 గంటలకు పైగా పని చేస్తున్నారని సమాఖ్య పేర్కొంది. బాలాసోర్ వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నివారించాలంటే మోడీ ప్రభుత్వం రైల్వే భద్రతా చర్యలకు సంబంధించిన పూర్తి, వాస్తవ సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం వుంది. అలాగే ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి గానూ విచ్ఛిన్నమైన వ్యవస్థకు సత్వరమే మరమ్మతులు చేపట్టాల్సి వుంది. రైల్వేల్లో ప్రైవేటీకరణ డ్రైవ్ పూర్తి స్థాయి ప్రభావం ఎలా వుంటుందనేది బాలాసోర్ విషాదం ముందుగానే తెలియచేసింది.

ఇక్కడితో కథ అయిపోలేదు, 2017-21 మధ్య కాలంలో రైల్వేస్‌లో రైళ్ళు పట్టాలు తప్పిన ఘటనలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇటీవల ఇచ్చిన నివేదిక వ్యవస్థలో వున్న కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్‌ల్లో నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్‌లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100 శాతం తగ్గాయని ఆ నివేదిక పేర్కొంది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్‌ల నిర్వహణ సరిగా లేకపోవడం (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించకపోవడం (156 కేసులు)) వల్లే జరిగాయని పేర్కొంది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 వుండగా, పాయింట్లు సరిగా నిర్దేశించకపోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది.

2017-18 నుండి భద్రతకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు రాష్ట్రీయ రైల్ సంరక్ష కోశ్ (ఆర్‌ఆర్‌ఎస్‌కె) పరిధిలోకి తీసుకురాబడ్డాయని కూడా కాగ్ తన నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఈ ఆర్‌ఆర్‌ఎస్‌కెకు డిప్రీసియేషన్ రిజర్వ్ ఫండ్ నుండి గతంలో నిధులు అందేవి. కొత్త పద్ధతిలో, ఆర్‌ఆర్‌ఎస్‌కెకు కేటాయించిన రూ.లక్ష కోట్లలో 20 శాతాన్ని రైల్వేలు తమ అంతర్గత వనరుల నుండి సమీకరించుకోవాల్సి వుంది. ప్రభుత్వ వ్యయంలో కోత పెడుతూ, ప్రతీ సంస్థ తమకు అవసరమయ్యే నిధుల్లో కొంత మొత్తాన్ని తమ అంతర్గత వనరుల నుండే సమీకరించుకోవాలంటూ మోడీ ప్రభుత్వం అనుసరించిన విధానంలో కీలకాంశం ఇది. అయితే రైల్వేల అంతర్గత వనరుల పరిస్థితి పేలవంగా వున్నందున ఆర్‌ఆర్‌ఎస్‌కెలో దాదాపు 80 శాతం రైల్వే వాటా రాలేదు. దీనర్థం ఏమిటంటే, అవసరమైన

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

భద్రతా చర్యలకు నిధుల కొరత ఏర్పడింది. మరోపక్క మోడీ మాత్రం అత్యంత ఆర్భాటంగా కొత్త రైళ్ళను ప్రారంభించేస్తున్నారు. ఇక్కడితో అయిపోలేదు - ఆర్‌ఆర్‌ఎస్‌కె నుండి పెట్టే వ్యయం గత కొన్నేళ్ళ కాలంలో క్షీణించిందని కాగ్ నివేదిక ప్రముఖంగా పేర్కొంది. ముఖ్యంగా ప్రాధాన్యతా క్రమంలో మొదటి వరుసలో వుండే పట్టాలు తప్పిన పనులు, లెవల్ క్రాసింగ్స్ పనులకు కేటాయించే మొత్తాలు తగ్గిపోయాయి.

భద్రత పట్ల నేరపూరితమైన ఈ నిర్లక్ష్య విధానమే కాకుండా, రైల్వేలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా వుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైల్వే మంత్రి వైష్ణవ్ రాజ్యసభలో మాట్లాడుతూ, రైల్వేలో మొత్తంగా దాదాపు మూడు లక్షల నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. ఇటీవల దక్షిణ జోన్‌లో మంజూరైన 5229 పోస్టుల్లో 471 ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ) డిమాండ్ చేసింది. ఈ కొరత కారణంగా చాలా తరచుగా లోకో సిబ్బంది 12 గంటలకు పైగా పని చేస్తున్నారని సమాఖ్య పేర్కొంది. బాలాసోర్ వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నివారించాలంటే మోడీ ప్రభుత్వం రైల్వే భద్రతా చర్యలకు సంబంధించిన పూర్తి, వాస్తవ సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం వుంది. అలాగే ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి గానూ విచ్ఛిన్నమైన వ్యవస్థకు సత్వరమే మరమ్మతులు చేపట్టాల్సి వుంది. రైల్వేల్లో ప్రైవేటీకరణ డ్రైవ్ పూర్తి స్థాయి ప్రభావం ఎలా వుంటుందనేది బాలాసోర్ విషాదం ముందుగానే తెలియచేసింది.

రాజకీయ స్థాయిలో చూసినట్లైతే, గత రెండు దశాబ్దాల కాలంలో చోటుచేసుకున్న ఇంతటి అధ్వాన్నమైన ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఎందుకు రాజీనామా చేయలేదనే చట్టబద్ధమైన ప్రశ్న తలెత్తింది. 1956లో, తమిళనాడులో రైల్వే ప్రమాదం జరిగిన తర్వాత అప్పటి రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన పదవికి రాజీనామా చేశారు. 1999లో, పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం తర్వాత నితీష్ కుమార్ రైల్వే మంత్రి పదవి నుండి వైదొలగారు. ఇంతటి విపత్తుకు జవాబుదారీ వహించాల్సిన అవసరం వుందని అటు ప్రధాని మోడీ గానీ ఇటు రైల్వే మంత్రి గానీ భావించడం లేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

సిపిఎస్ తుస్

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టి రెండు వందల వారాలు దాటిన తర్వాత అమలు చేయలేమని చేతులెత్తేశారు. పైగా జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవై శాతం ఉన్న ఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, పద్నాలుగు ఏళ్ల క్రితం విధుల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే అదీ కండిషన్ మీద పర్మినెంట్ చేస్తామంటున్నారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల నలభైవేల ఖాళీల పూరింపు ప్రస్తావించనే లేదు. ఏడు డిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, పదకొండవ వేతన సవరణ బకాయిలన్నీ పూర్తిగా చెల్లించకుండా పన్నెండో వేతన సవరణ కమిటీ వేస్తామంటున్నారు. ఇదంతా చేతికి పైసా చెల్లించకుండా అరచేతిలో స్వర్గం చూపేదిగా, ఉద్యోగులను పెన్షన్‌దారులను ప్రభుత్వం మరో మారు మోసగించేదిగా రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది.

- యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps @ gmail.com

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 05.06.2023 ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నం.డిఆర్ఎమ్/వర్క్స్/ఎస్‌సి/87-97/2023/ఓటి

PUB/0607

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుడు తరపున 03.07.2023, 14.00గం. వరకు క్రింద పేర్కొన్న పనుల కొరకు ఇ-టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. ఇ-టెండర్ నం.: 87-బిఆర్ఎస్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: కెజెడ్‌జె-బిపిక్యూ సెక్షన్: 44మీ×24.4 మీ. (ప్లేట్ గిర్డర్లు) బ్రిడ్జ్ నెం.142 పైకి మరియు డిఎన్ పై ట్రాక్ చేయడానికి సమాంతరంగా సైడ్ పాత్ వే యొక్క ప్రత్యేక మరమ్మతులు మరియు సరఫరా, ఫాబ్రికేషన్ మరియు ఫిక్సింగ్. సుమారు టెండర్ విలువ: రూ.6,68,96,450/-, ఇఎమ్‌డి : రూ.4,84,500/-, పూర్తి కాలం నెలల్లో : 07, నిర్వహణ కాలం నెలల్లో : 36.

క్ర.సం.: 02, ఇ-టెండర్ నం.: 88-ఎన్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: పిడిపిఎల్-ఎన్‌జెడ్‌బి మరియు ఎమ్ఎజిఆర్-జిడిసిఆర్ సెక్షన్లు : ఎస్ఆర్. డిఇఎన్/నార్త్/ఎస్‌సి అధికార పరిధి క్రింద ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ, పిడిపిఎల్-ఎన్‌జెడ్‌బిలో 19,20,24,25,26,29,30,31,34,36,39,40,41 మరియు 42(19 సంఖ్యలు) మరియు 3,7 మరియు 11(3 సంఖ్యలు.) ఎమ్ఎజిహెచ్-జిడిసిఆర్ విభాగాలు (మొత్తం : 22ఎల్‌సిఎస్) ఎల్‌సి నం.1,2,5,6,15కి బదులుగా సాధ్యాసాధ్యాల అధ్యయన పరిశోధన నిర్వహించడం, మొత్తం స్టేషన్/డిజిపిఎస్‌తో వివరణాత్మక సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, జిఎడి తయారీ మరియు డిపిఆర్ సమర్పణ. సుమారు టెండర్ విలువ: రూ.2,07,74,877/-, ఇఎమ్‌డి : రూ.2,53,900/-, పూర్తి కాలం నెలల్లో : 05, నిర్వహణ కాలం నెలల్లో : లేదు.

క్ర.సం.: 03, ఇ-టెండర్ నం.: 89-ఎన్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఆసిఫాబాద్ ఎస్‌సిసిఎల్ సైడింగ్: ఆసిఫాబాద్ సెక్షన్ వద్ద ఎమ్ఎస్‌సిఎ సైడింగ్ వద్ద ఇంజన్ ఎస్కేప్ లైన్ తో బిఆర్.నం.195 ఎబిఎన్ కనెక్షన్ రిటైనింగ్, సైడ్ డ్రెయిన్ మరియు ఎక్స్‌టెన్షన్ ప్రతిపాదిత నిర్మాణం. సుమారు టెండర్ విలువ: రూ.2,20,32,440/-, ఇఎమ్‌డి : రూ.2,60,200/-, పూర్తి కాలం నెలల్లో : 06, నిర్వహణ కాలం నెలల్లో : 06.

క్ర.సం.: 04, ఇ-టెండర్ నం.: 90-ఎస్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: కెజెడ్‌జె-కెఐ విభాగం: ఎస్ఆర్.డిఇఎన్/సౌత్/ఎస్‌సి విభాగం కింద డికెజె సబ్ డివిజన్ క్రింద ఇప్పటికే ఉన్న సిఎస్‌టి-9/ఎస్‌టి/పిఎస్‌సి5 ప్లెయిన్ ట్రాక్‌ను 90ఆర్/52కెజి 72/90యుటిఎస్ పట్టాలతో భర్తీ చేయడం ద్వారా ప్రతిపాదిత ట్రాక్ పటిష్టత, పిఎస్‌సి5 క్లాస్-2లో 52కెజి సిఎల్ 2 పట్టాలతో ఎడిఇఎన్/కెఎమ్‌టి స్టేషన్‌లోని కెఎమ్‌టి స్టేషన్‌లోని ఎఫ్‌సిఐ సైడింగ్‌లో 03 కిలోమీటర్ల పొడవున స్లీపర్‌లను విడుదల చేసింది. సుమారు టెండర్ విలువ: రూ.1,95,29,066/-, ఇఎమ్‌డి : రూ.2,47,700/-, పూర్తి కాలం నెలల్లో : 09, నిర్వహణ కాలం నెలల్లో : 45 రోజులు.

క్ర.సం.: 05, ఇ-టెండర్ నం.: 91-డబ్ల్యూ-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఎస్‌సి-డబ్ల్యూడి మరియు వికెబి-పిఆర్ఎల్ఐ విభాగాలు: ఎస్‌డబ్ల్యూ 1) బ్యాలస్ట్ కుషన్‌ను తిరిగి పొందడం మరియు 25 సెం.మీ.కి పెంచడం మరియు మొత్తం 2.20 కి.మీ పొడవు కోసం బ్యాలస్ట్‌ను డీప్ స్క్రీనింగ్ చేయడంతో సహా సిటిఆర్ (ఎస్). ఎస్‌డబ్ల్యూ 2) 1.755 కి.మీ.లు. మొత్తం పొడవు కొరకు టిఆర్ఆర్ (ఎస్), ఎస్‌డబ్ల్యూ 3) మొత్తం 12.050 కి.మీ.లు. పొడవు కోసం బ్యాలస్ట్ పరిపుష్టిని రీకప్మెంట్ మరియు 25 సెం.మీ.కి పెంచడం మరియు బ్యాలస్ట్ యొక్క లోతైన స్క్రీనింగ్‌తో సహా టిఎస్ఆర్ (ఎస్) ఎస్‌డబ్ల్యూ 4) **టిటిఆర్ఆర్** (ఎఫ్ఎస్+టిడబ్ల్యూఎస్+డబ్ల్యూసిఎమ్ఎస్‌సి) : అనుబంధం ప్రకారం వివిధ స్థానాల్లో మొత్తం 15 సెట్‌ల (12-14 సెట్‌లలో 1, 16-1 సెట్‌లో 1) ఫ్యాన్ ఆకారపు లేఅవుట్‌లో లీడ్ రైల్స్ కొత్త ఫ్యాన్ ఆకారపు లేఅవుట్‌తో వెడబుల్ సిఎమ్ఎస్ క్రాసింగ్ ఇన్‌క్లెతో 60 కిలోల మందపాటి వెబ్ స్విచ్‌లతో ఉదా.52/60 కెజి. స్విచ్‌లు, లీడ్ పట్టాలు మరియు క్రాసింగ్‌ల టర్నౌట్ ద్వారా పునరుద్ధరణ. ఎస్‌డబ్ల్యూ 5) టిఎఫ్ఆర్ (మొత్తం ఫిట్టింగులు) : అనుబంధం ప్రకారం వివిధ స్థానాల్లో మొత్తం పిఎస్‌సి స్లీపర్స్ ట్రాక్‌లో 35.78 కి.మీ (ఎస్‌సి-డబ్ల్యూడి-30.830 మరియు వికెబి-పిఆర్ఎల్ఐ-4.95 కిమీ) పొడవు కోసం అమర్చడం ద్వారా పునరుద్ధరణ. సుమారు టెండర్ విలువ: రూ.3,09,50,532/-, ఇఎమ్‌డి : రూ.3,04,800/-, పూర్తి కాలం నెలల్లో : 06, నిర్వహణ కాలం నెలల్లో : 45 రోజులు.

క్ర.సం.: 06 ఇ-టెండర్ నం.: 92-డబ్ల్యూ-ఎస్‌సి-23-ఓటి పని పేరు: ఎస్‌సి-డబ్ల్యూడి మరియు వికెబి-పిఆర్ఎల్ఐ విభాగాలు: ఎడబ్ల్యూ 1) టిబిఆర్ : వివిధ ప్రదేశాలలో మొత్తం 49.691 కి.మీ (ఎస్‌సి-డబ్ల్యూడి-38.005 మరియు వికెబి-పిఆర్ఎల్ఐ-11.686) బిసిఎమ్ ద్వారా డీప్ స్క్రీనింగ్‌తో పాటు ట్రాక్ యొక్క ట్రఫ్ బ్యాలస్టింగ్. ఎస్ డబ్ల్యూ 2) టిబిఆర్ (లూప్ లైన్లు) : వివిధ ప్రదేశాలలో మొత్తం పొడవు 20.26 కి.మీ (ఎస్‌సి-డబ్ల్యూడి-11.88 మరియు వికెబి-పిఆర్ఎల్ఐ-8.380) మాన్యువల్ ద్వారా డీప్ స్క్రీనింగ్‌తో పాటు ట్రాక్ యొక్క ట్రఫ్ బ్యాలస్టింగ్. ఎస్‌డబ్ల్యూ 3) టిబిఆర్ (పి అండ్ సి) : మొత్తం 59 సెట్‌లు (12లో 1) (ఎస్‌సి-డబ్ల్యూడి-44 సెట్‌లు మరియు వికెబి-పిఆర్ఎల్ఐ-15 సెట్‌ల కోసం బిసిఎమ్ ద్వారా పాయింట్‌లు మరియు క్రాసింగ్‌ల లోతైన స్క్రీనింగ్‌తో పాటు ట్రాక్ ద్వారా బ్యాలస్టింగ్. సుమారు టెండర్ విలువ: రూ.3,61,65,671/-, ఇఎమ్‌డి : రూ.3,30,900/-, పూర్తి కాలం నెలల్లో : 06, నిర్వహణ కాలం నెలల్లో : 45 రోజులు.

క్ర.సం.: 07, ఇ-టెండర్ నం.: 93-డబ్ల్యూ-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఎస్‌డబ్ల్యూ 1) వికెబి-పిఆర్ఎల్ఐ విభాగంలో 12, 18, 20, 21, 22, 23, 24, 27, 33, 34, 36, 39, 41, 42, 44, 54, 58, 59. (మొత్తం 24 సంఖ్యలు) సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని నిర్వహించడం, టోటల్ స్టేషన్/డిజిపిఎస్‌తో సమగ్ర సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, తయారీ జిఎడి మరియు ఎల్‌సి నం.2,3,4,6,8,9కి బదులుగా ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ. ఎస్‌డబ్ల్యూ 2) వికెబి-పిఆర్ఎల్ఐ విభాగంలో ,80, 83, 85, 88, 89, 90, 93, 97, 103, 104, 105,106,107,110,111,112,114 మరియు 120.(మొత్తం 24 సంఖ్యలు) సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం, టోటల్ స్టేషన్/డిజిపిఎస్‌తో సవివరమైన సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, తయారీ జిఎడి మరియు ఎల్‌సి నం.60, 67, 71, 74,75,75ఎ కి బదులుగా ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ. ఎస్‌డబ్ల్యూ 3) ఎస్‌సి-డబ్ల్యూడి విభాగంలో ,12,19,20%ూ%,22.(మొత్తం 10సంఖ్యలు) సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని నిర్వహించడం, మొత్తం స్టేషన్/డిజిపిఎస్‌తో సమగ్ర సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, తయారీ జిఎడి మరియు ఎల్‌సి నం.2,4,7,8,9,10కి బదులుగా ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ. సుమారు టెండర్ విలువ: రూ.5,47,70,130/-, ఇఎమ్‌డి : రూ.4,23,900/-, పూర్తి కాలం నెలల్లో : 06, నిర్వహణ కాలం నెలల్లో : లేదు.

క్ర.సం.: 08, ఇ-టెండర్ నం.: 94-ఎస్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: డికెజె-ఎమ్‌యుజిఆర్ మరియు ఎమ్‌టిఎమ్ఐ-జెఎన్‌పిడి విభాగం: డికెజె-ఎమ్‌యుజిఆం విభాగంలో ,8ఎమ్‌బి,9ఎమ్‌బి, 10ఎమ్‌బి, 1కెకె, 2కెకె,3కెకె, 5కెకె,10కెకె, 12కెకె, 13కెకె, 17ఎ మరియు 28 మరియు ఎమ్‌టిఎమ్ఐ-జెఎన్‌పిడి విభాగం సంఖ్య 23టిలలో ఎల్‌సి నం.5,11,14,16 మరియు 19 సాధ్యాసాధ్యాల అధ్యయన పరిశోధన నిర్వహించడం, మొత్తం స్టేషన్/డిజిపిఎస్‌తో సమగ్ర సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, తయారీ జిఎడి మరియు ఎల్‌సి నం.2ఎమ్‌బి,3ఎమ్‌బి,4ఎమ్‌బి, 5ఎమ్‌బి,6ఎమ్‌బి,7ఎమ్‌బికి బదులుగా ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ. సుమారు టెండర్ విలువ: రూ.2,17,19,190/-, ఇఎమ్‌డి : రూ.2,58,600/-, పూర్తి కాలం నెలల్లో : 03, నిర్వహణ కాలం నెలల్లో : లేవు.

క్ర.సం.: 09 ఇ-టెండర్ నం.: 95-సిఆర్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: ఎల్‌సి ఎస్‌సి-కెజెడ్‌జె విభాగంలో నం.లు.6, 17, 20, 23, 30, 31, 34, 35, 38, 45, 46, 55, 57, 58, 60 మరియు ఎస్ఎన్ఎఫ్‌లో ఎల్‌సి నం.బిపి4, బిపి5, బిపి7, బిపి9, బిపి10 - ఎమ్ఎల్‌వై విభాగం (మొత్తం 22 సంఖ్యలు) సాధ్యాసాధ్యాల అధ్యయన పరిశోధన నిర్వహించడం, టోటల్ స్టేషన్/డిసిపిఎస్‌తో సవివరమైన సర్వే, ఆమోదం అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, జిఎడి తయారీ మరియు హెచ్‌వైబి-హెచ్ఎస్‌జె విభాగంలో ఎల్‌సి నం.29ఎ ,30కి బదులుగా ఆర్‌ఓబి/ఆర్‌యుబి నిర్మాణం కోసం డిపిఆర్ సమర్పణ. సుమారు టెండర్ విలువ: రూ.2,07,74,877/-, ఇఎమ్‌డి : రూ.2,53,900/-, పూర్తి కాలం నెలల్లో : 05, నిర్వహణ కాలం నెలల్లో : లేవు.

క్ర.సం.: 10, ఇ-టెండర్ నం.: 96-సిఆర్-ఎస్‌సి-23-ఓటి, పని పేరు: డబ్ల్యూడి-ఎస్‌సి-కెజెడ్‌జె మరియు ఎస్ఎన్ఎఫ్-ఎమ్ఎల్‌వై విభాగాలు: ఎస్‌డబ్ల్యూ 1) 3.608 కి.మీలు పొడవు కొరకు ఉదా లూప్ యార్డ్ లైన్లు/యార్డ్ లైన్ పూర్తి ట్రాక్ పునరుద్ధరణ (లు). ఎస్‌డబ్ల్యూ 2) 4.869 కి.మీ.లు పొడవు కొరకు పిఎస్‌సి స్లీపర్ల ఇప్పటికే ఉన్న యార్డ్ లైన్లు/లూప్ లైన్లు రైలు ద్వారా పునరుద్ధరణ (లు). ఎస్‌డబ్ల్యూ 3) 2.481 పొడవు కొరకు బిసిఎమ్‌తో బల్లాస్ట్ ద్వారా పునరుద్ధరణ (లు). ఎస్‌డబ్ల్యూ 4) 38.128కిలో మీటర్ల పొడవుతో మాన్యువల్ డీప్ స్క్రీనింగ్ ద్వారా లూప్ లైన్‌లు/యార్డ్ లైన్‌ల కోసం బ్యాలస్ట్ పునరుద్ధరణ. ఎస్‌డబ్ల్యూ 5) 49.84 కి.మీ.లు పొడవు కొరకు ఫిట్టింగ్ ద్వారా పునరుద్ధరణ. ఎస్‌డబ్ల్యూ 6) సిఎమ్ఎస్‌సి చిక్కటి వెబ్ స్విచ్‌లు మరియు డబ్ల్యూసిఎమ్ఎస్‌సి-21సెట్‌లు (1లో 8.5...-16 సెట్‌లు,1 ఇన్ 12..-3సెట్‌లు,1లో16...-2సెట్లు) వంగిన స్విచ్‌ల భర్తీ. ఎస్‌డబ్ల్యూ 7) డిఇఎన్/సెంట్రల్/ఎస్‌సి విభాగం క్రింద 208 సంఖ్యల అతికించిన జాయింట్ల భర్తీ. సుమారు టెండర్ విలువ: రూ.5,49,91,258/-, ఇఎమ్‌డి : రూ.4,25,000/-, పూర్తి కాలం నెలల్లో : 12, నిర్వహణ కాలం నెలల్లో : 45 రోజులు.

క్ర.సం.: 11 ఇ-టెండర్ నం.: 97-బిఆర్ఎస్-ఎస్‌సి-23-ఓటి పని పేరు: ఎస్‌డబ్ల్యూ 1) ఎస్‌సి-డబ్ల్యూడి మరియు వికెబి-పిఆర్ఎల్ఐ విభాగంలోని గిర్డర్ వంతెనల కోసం హెచ్-బీమ్ స్లీపర్‌లతో (957 సంఖ్యలు) ఛానెల్ స్లీపర్‌ల ద్వారా పునరుద్ధరించడం. ఎస్‌డబ్ల్యూ 2) ఎస్ఎన్ఎఫ్-ఎమ్ఎల్‌వై విభాగంలో గిర్డర్ వంతెనల కోసం హెచ్-బీమ్ స్లీపర్‌లతో (324 సంఖ్యలు) ఛానెల్ స్లీపర్‌ల ద్వారా పునరుద్ధరించడం. సుమారు టెండర్ విలువ: రూ.4,82,82,334/-, ఇఎమ్‌డి : రూ.3,91,500/-, పూర్తి కాలం నెలల్లో : 07, నిర్వహణ కాలం నెలల్లో : 36 రోజులు.

1. టెండరర్లు ఇ-టెంటరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు. 2. భావి టెండరర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపులు/బిజి ద్వారా మాత్రమే ఇఎమ్‌డి చెల్లించాలని అభ్యర్థించడమైనది. 3. ఏ విధమైన కారణం చెప్పకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వే కు ఉంది.
4. భావి టెండరర్లందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు నం.లు. పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించబడ్డారు.

ఇతర వివరాల కొరకు **http://ireps.gov.in**

సీనియర్. డిఇఎన్/కో-ఆర్డినేషన్/ సికింద్రాబాద్

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (https://ireps.gov.in ద్వారా)

PUB/0608

భారత రాష్ట్రపతి మరియు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టంలో క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01, నిట్ నం. : టెండర్ నం.04-2023-2024-ఇ జిఎస్-సిఎన్-బిజెడ్ఎ, పని పేరు: విద్యుత్ కన్‌స్ట్రక్షన్/బిజెడ్ఎ: సికింద్రాబాద్ డివిజన్ - కాజీపేట మరియు విజయవాడ సెక్షన్ - కాజీపేట-కొండపల్లి స్టేషన్ల మధ్య విద్యుద్దీకరణతో కొత్త బిజి మూడవ లైన్ (202.15 కి.మీ): స్టేషన్ భవనాలు మరియు ఆర్‌బిజిఇ గదులు, ప్లాట్‌ఫారమ్‌లు మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాలకు విద్యుత్ ఏర్పాట్లు, ఎండ్ గూమ్టీలు, గేట్ లాడ్జీలు, ఎస్‌పి/ఎస్ఎస్‌పిలు, టవర్ కార్ బోనకల్లు మరియు డోర్నకల్ జంక్షన్ స్టేషన్ల మధ్య షెడ్, స్టాఫ్ క్వార్టర్స్ మరియు ఇతర సర్వీస్ భవనాలు అంటే ఓఆర్‌హెచ్, ట్రాక్ మెషిన్ సిబ్బంది విశ్రాంతి గది, మధిర స్టేషన్‌లో ఎడిఇఎన్ కార్యాలయం మొదలైనవి. అంచనా విలువ: రూ.5,61,18,608.52/-, ఇఎమ్‌డి : రూ.4,30,600/- టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: లేదు. పూర్తి కాలం: 12 (పన్నెండు) నెలలు, ముగింపు తేది : 29.06.2023, 15.00గం.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. ధరవాత్తు డిపాజిట్ మొత్తం మరియు టెండర్ డాక్యుమెంట్ ఖరీదు చెల్లింపులు ఐరెప్స్‌లో నెట్ బ్యాంకింగ్/గేట్‌వే సౌకర్యం ద్వారా మాత్రమే ఆన్‌లైన్ లో అందుబాటులో కలవు.
3. టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.
4. ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సికింద్రాబాద్.

A0865

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

నామినేషన్ వేయలేదు.. కోరం లేదు..

- మళ్లీ వాయిదా పడిన రాయదుర్గం ఉపాధ్యక్షుని ఎన్నిక

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

అనంతపురం జిల్లా రాయదుర్గం మండల ఉపాధ్యక్షుని ఎన్నికలో భాగంగా శుక్రవారం ఒక్క నామినేషన్ కూడా వేయలేదు. దీనికితోడు కోరం కూడా లేకపోవడంతో ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ రవిశంకర్‌రెడ్డి, జెడ్పీ సిఇఒకు నివేదిక పంపారు. గురువారం మాదిరిగానే శుక్రవారం కూడా ఒక సభ్యుడు (ఎంపీటీసీ) కూడా మండల పరిషత్ కార్యాలయానికి రాకపోవడంతో నివేదించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల దాకా మండల పరిషత్ కార్యాలయంలో ప్రొసీడింగ్ ఆఫీసర్‌తో పాటు ఎంపిడిఓ కొండయ్య, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, తదితరులు మండల ఉపాధ్యక్షుని ఎన్నిక కోసం నిరీక్షించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఉన్న ఎంపిటిసి సభ్యుల్లో ఒకరిని ఉపాధ్యక్షున్ని చేసేందుకు అధినాయకత్వం అనాసక్తి కనబరుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఆదిత్యుని ఆదాయం రూ.51.40 లక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి హుండీ ఆదాయం రూ.51,40,769 లభించిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. 36 రోజులకు గానూ నోట్ల రూపంలో రూ.49,61,426, నాణేల రూపంలో రూ.1,79,343 మొత్తంగా రూ.51,40,769 వచ్చిందని చెప్పారు. ఆలయంలోని అనివెట్టి మండపంలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీలను శుక్రవారం లెక్కించారు. 53 గ్రాముల బంగారం, 3.10 కేజీల వెండి, 21 అమెరికా డాలర్లు, 50 పౌండ్లు, 22 విదేశీ కరెన్సీల రూపంలో ఆదాయం లభించిందన్నారు. రామతీర్థం ఆలయ ఇఒ కిషోర్ కుమార్, అరసవల్లి ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ లెక్కింపును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు కె.సోమేశ్వరరావు, ఎల్.గోవిందరావు, జె.శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు దక్కడంలేదు

- కౌలు రైతు చట్టాన్ని సవరించాలి : కౌలు రైతులు
- కొనసాగిన కౌలు రైతు రక్షణ యాత్ర

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వ విధానాలతో తమకు గుర్తింపు దక్కడంలేదని ఎపి కౌలు రైతు సంఘం నాయకుల ఎదుట పలువురు కౌలు రైతులు వాపోయారు. కౌలు భరోసా ఇచ్చి తమను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కౌలు రైతు రక్షణ యాత్రలు కొనసాగాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన యాత్ర పల్నాడు జిల్లా మీదుగా గుంటూరులోకి, అనకాపల్లి జిల్లాలో ప్రారంభమైన మరో యాత్ర పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోకి శుక్రవారం ప్రవేశించాయి.

జాతాలకు ఆయా మండలాల్లో కౌలు రైతులు, ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో భూ యజమానితో సంబంధం లేకుండా

పశ్చిమగోదావరి జిల్లాలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ

గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించే వారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ యజమానితో ఒప్పందం చేసుకోవాలని నిబంధన పెట్టడంతో 90 శాతం మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రావడంలేదని తెలిపారు. దీనివల్ల పంట రుణాలు, పంట నమోదు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు పంటను కూడా అమ్ముకోలేకపోతున్నారని తెలిపారు. చట్టంలో మార్పు చేయడం ద్వారానే కౌలు రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ, ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలన్నీ భూయజమానులకే దక్కుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విధానాలతో కౌలు రైతులకు గుర్తింపు దక్కడం లేదని తెలిపారు.

భూ యజమాని సంతకం నిబంధన తొలగించి అర్హులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలపై ఈ నెల 12న విజయవాడలో జరిగే మహా పాదయాత్రలో కౌలు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆశ్రమ, గురుకుల పాఠశాలలకు

సరుకుల సరఫరాకు టెండర్లు ఖరారు

- గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్

ప్రజాశక్తి - రంపచోడవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని 11 మండలాల్లో ఉన్న గిరిజన ఆశ్రమల పాఠశాలలు, గురుకుల పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు న్యాణ్యమైన కోడిగుడ్లు, కోడి మాంసం, కూరగాయలు, పాలు, అరటి పండ్లు సరఫరాకు టెండర్లు ఖరారు చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇ.జాన్‌రాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయగా, తక్కువ ధరలకు టెండర్లు వేసిన వారికి ఖరారు చేశారు. ఈ సందర్భంగా డిడి జాన్ రాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జూన్, జులై, ఆగస్టు మూడు నెలలకు ఈ టెండర్లు ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలకు గుడ్లు సరఫరా చేయుటకు 22 దరఖాస్తులు, చికెన్ సరఫరాకు 22 దరఖాస్తులు, అరటి పండ్లు సరఫరాకు 28 దరఖాస్తులు, పాలు సరఫరాకు ఐదు దరఖాస్తులు, కూరగాయల సరఫరాకు 30 దరఖాస్తులు, గురువుల పాఠశాలలకు గుడ్లు సరఫరాకు 3 దరఖాస్తులు, చికెన్ సరఫరాకు 7 దరఖాస్తులు, అరటి పండ్లు, కూరగాయలు సరఫరాకు 22 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. సరఫరా చేసే గుడ్లు 50 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని, స్కిన్‌లెస్ చికెన్ అందించాలని, వాటిని ఆయా పాఠశాలలకు డోర్ డెలివరీ చేయాలని, లేకుంటే టెండర్లు రద్దు చేస్తామని చెప్పారు. ఖరారు చేసిన టెండరుదారులు ఎప్పటికప్పుడు బిల్లుల సమర్పించాలన్నారు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓలు రామతులసి, సుజాత, శాంతి, జల్లి చెంబుడు, ప్రసాద్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఆలీషా, ప్రసోనా, సూపరింటెండెంట్ రమణ, సీనియర్ అసిస్టెంట్ చక్రధరరావు టెండరుదారులు పాల్గొన్నారు.

17న వర్సిటీలో ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-ఎచ్చెర్ల (శ్రీకాకుళం)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఈనెల 11వ తేదీన నిర్వహించాల్సిన వర్సిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (బిసిడిసి) కోఆర్డినేటర్ల పోస్టుల ఇంటర్వ్యూలను ఈనెల 17వ తేదీకి మార్చినట్లు వేసినట్లు రిజిస్ట్రార్ సిహెచ్.ఎ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలనాపరమైన పనుల కారణంగా ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేదీ మార్పును గమనించాలని సూచించారు.

ఎంఒయు ద్వారా ఉపాధి అవకాశాలు

జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాదరాజు

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఒయులతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాదరాజు అన్నారు. వర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం విసి కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో కోట పట్టణంలోని పాల్కన్ ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీలోని అయోటెక్ వరల్డ్ యావిగేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ కటసం జెఎన్టియుకె ఎంఒయు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా విసి ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో శిక్షణ ఇచ్చి డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ వారి ద్వారా సర్టిఫికెట్ వచ్చే విధంగా తర్ఫీదు ఇస్తామన్నారు.

ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు 10 కోర్సులలో శిక్షణ అందిస్తారని, ఈ శిక్షణ ద్వారా వ్యవసాయ రంగం, ఆరోగ్య రంగం, రెవెన్యూ, విమానయాన రంగాలకు సంబంధించిన డ్రోన్లను వినియోగించేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రక్షణ రంగం, త్రీడి మోడలింగ్, భవన నిర్మాణం, రోడ్డు రవాణా, లాజిస్టిక్, పరిశ్రమలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని విసి వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

12న రాష్ట్రపతితో గిరిజనుల భేటీ

ప్రజాశక్తి -మధురవాడ (విశాఖపట్నం)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఈనెల 12న న్యూఢిల్లీలో ఆమెతో భేటీ అయ్యేందుకు విశాఖ నుంచి రాష్ట్రానికి చెందిన 180 మంది గిరిజనులు తరలివెళ్లారని గిరిజన సంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ మిషన్ డైరెక్టర్ ఈషా రవేంద్రబాబు తెలిపారు. రాష్ట్రపతితో భేటీకి దేశవ్యాప్తంగా 1500 మందిని ఎంపిక చేయగా, అందులో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఐటిడిఏల నుండి 180 పివిటిజి గిరిజనులు ఉన్నారని తెలిపారు.

దేశంలో అభివృద్ధికి దూరంగా, అత్యంత దయనీస్థితిలో జీవనం సాగిస్తున్న ఆదిమ జాతి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ నుండి దొంగ్రియా బోన్డ్, బోడో గదబ, గొట్టోబ్ గదబ, భోన్డ్ పోర్జ, కొండా రెడ్డి, కుట్టి బోన్డ్, పారంగి పోర్జ తదితర ఏడు తెగలకు చెందిన 120 మంది, పార్వతీపురం ఐటిడిఏ నుంచి బోడో గదబ, గొట్టోబ్ గదబ రెండు తెగలకు చెందిన 30 మంది, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ నుండి కొండా రెడ్డి తెగకు చెందిన 18 మంది, సీతంపేట ఐటిడిఏ నుంచి కొండ సవర తెగకు చెందిన 10 మంది, కె ఆర్ పురం ఐటిడిఏ నుంచి కొండారెడ్డి తెగకు చెందిన ఇద్దరిని ఎంపిక చేశారన్నారు.

వీరికోసం ఈనెల 9వ తేదీన అర్ధరాత్రి 12:25 గంటలకు విశాఖపట్నం నుండి న్యూఢిల్లీ వెళ్లే హీరాకుడ్ రైలు ఎక్స్‌ప్రెస్‌లో మూడు ప్రత్యేక అదనపు ఎసి బోగీలు ఏర్పాటు చేశారన్నారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేశారని ఈసా రవీంద్రబాబు తెలిపారు.

HDFC BANK We understand your world **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్డు, విజయవాడ-520010.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదవబడే చట్టం యొక్క యు/ఎస్ 13(4) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, దానిచే ప్రాతినిథ్యం వహిస్తున్న దీని అధీకృత అధికారి, వారి రీజినల్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.40-5-4ఎ, టిక్కిలె రోడ్, విజయవాడ-520010 వద్ద కలిగియుండి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేదీ: 10.02.2023 నాటి డిమాండ్ నోటీసు** జారీచేయడం జరిగింది. పిలువబడిన రుణగ్రహీతలు **1) మెసర్స్ మరం శ్రీనివాసరావు, దీని ప్రొప్రైటర్ మరం శ్రీనివాసరావు ద్వారా ప్రాతినిధ్యం, 2) శ్రీ. మరం శ్రీనివాసరావు, 3) శ్రీమతి. మరం నాగశ్రీ** నోటీసులో పేర్కొనబడిన చెల్లించడానికి ఉన్న మొత్తాలు **రూ.29,31,109.81/- (ఇరవై తొమ్మిది లక్షల ముప్పై ఒక వేల ఒక వందా తొమ్మిది రూపాయల ఎనభై ఒక పైసలు మాత్రమే)** సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ మరియు డిఫాల్టి చార్జెస్ విషయంలో పెనల్ ఇంటరెస్ట్, ఖర్చులు మొ॥వాటితో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత సదరు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, అందుకుగాను ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **05.06.2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **మెసర్స్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** కు **రూ.29,31,109.81/-** + దానిపై వర్తించు తదుపరి వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.

స్థిరాస్తి యొక్క షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ పరిధిలోని విజయవాడ-1, కొత్తపేట, బురదవారి వీధి యొక్క ప్రస్తుత మూల్యాంకనం నం.51360 తో పాత మున్సిపల్ వార్డు నం.9, ఎన్‌టిఎస్ నం.305, బ్లాక్ నం.6, రెవెన్యూ వార్డు నం.4 లో ఉన్న ప్రస్తుత డో.నం.9-67-44 మరియు భవనం బేరింగ్ పాత డో.నం.9-67-19 వద్ద ఉన్న మొత్తం ఆ ఆస్తి.

షెడ్యూల్-ఎ (శ్రీమతి. మరం నాగశ్రీ యొక్క ఆస్తి) : అంశం నం.1 : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ పరిధిలోని విజయవాడ-1, కొత్తపేట, బురదవారి వీధి యొక్క ప్రస్తుత మూల్యాంకనం నం.51360 తో పాత మున్సిపల్ వార్డు నం.9, ఎన్‌టిఎస్ నం.305, రెవెన్యూ వార్డు నం.4 లో ఉన్న ప్రస్తుత డో.నం.9-67-44 మరియు భవనం బేరింగ్ పాత డో.నం.9-67-19 మరియు దీని హద్దులు: తూర్పు: షెడ్యూల్ ఆస్తి మరియు మరం శ్రీనివాసరావు యొక్క ఉమ్మడి గోడ, పడమర: అంశం నం.2 పాత్‌వే, ఉత్తరం: మరం శ్రీనివాసరావు, దక్షిణం: బిత్ర వీరమ్మ, విస్తీర్ణం 36 చ.గ.లు. అంశం నం.2 (పాత్‌వే) హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: మరం శ్రీనివాసరావు, ఉత్తరం: మరం శ్రీనివాసరావు మరియు ఇతరులు, దక్షిణం: బేవర సోములు, విస్తీర్ణం 13-0-9 చ.గ.లు.
అంశం నం.3 (లావర్టీ సైట్) హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: బాల సుబ్రమణ్యం, ఉత్తరం: బాల సుబ్రమణ్యం, దక్షిణం: అంశం నం.2, విస్తీర్ణం 1 చ.గ.లు. తో సైట్‌లో 1/4వ ఉమ్మడి హక్కు. అంశం నం.1 నుండి 3 యొక్క మొత్తం విస్తీర్ణం 39-52 చ.గ.లు.
షెడ్యూల్-బి (శ్రీ.మరం శ్రీనివాసరావు యొక్క ఆస్తి) : అంశం నం.1 : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ పరిధిలోని విజయవాడ-1, కొత్తపేట, బురదవారి వీధి యొక్క ప్రస్తుత మూల్యాంకనం నం.51362, పాత మున్సిపల్ వార్డు నం.9, ఎన్‌టిఎస్ నం.305, బ్లాక్ నం.6, రెవెన్యూ వార్డు నం.4 లో ఉన్న ప్రస్తుత డో.నం.9-67-44 మరియు భవనం బేరింగ్ పాత డో.నం.9-67-19 మరియు ఉన్న హద్దులు: తూర్పు: మరం బాల సుబ్రమణ్యం, పడమర: మరం సత్యనారాయణ, ఉత్తరం: బిత్ర వీరమ్మ, దక్షిణం: అంశం నం.2 పాత్ వే, విస్తీర్ణం 36 చ.గ.లు. అంశం నం.2 (పాత్ వే) హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: మరం వల్లి రోడ్డు, ఉత్తరం: అంశం నం.1 కొంత మేరకు మరియు మరం సత్యనారాయణ మరియు సుబ్రమణ్యం కొంత మేరకు. బయట నుండి 13-0-9 చ.గ.లు. మరం రాము యొక్క వాటా 3.27 చ.గ.లు. దక్షిణం: బేవర సోములు.
అంశం నం.3 (లావర్టీ సైట్) హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: మరం బాల సుబ్రమణ్యం, ఉత్తరం: మరం బాల సుబ్రమణ్యం, దక్షిణం: అంశం నం.2. అంశం నం.1 నుండి 3 వరకు మొత్తం విస్తీర్ణం 39-52 చ.గ.లు.

ప్రదేశం: విజయవాడ **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున**
తేది: 10.06.2023 **అధీకృత అధికారి**

హ్యాండ్‌బాల్ లీగ్ ప్రారంభం

జైపూర్: ప్రిమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ జైపూర్‌లోని సవాయ్ మన్‌సింగ్ ఇండోర్ స్టేడియంలో గురువారం రాత్రి నుంచి ప్రారంభమైంది. ప్రారంభ సీజన్‌లో మొత్తం ఆరుజట్లు బరిలోకి దిగాయి. ఢిల్లీ పంజర్స్, రాజస్తాన్ పట్రోటియస్, గర్విత్ గుజరాత్, గోల్డెన్ ఈగిల్ ఉత్తరప్రదేశ్, మహరాష్ట్ర ఐరన్‌మెన్, తెలుగు టలోన్స్ జట్లు టైటిల్‌కై తలపడనున్నాయి. కొత్త రూల్స్‌తో హ్యాండ్‌బాల్ లీగ్ ప్రారంభమైనట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

తెలుగు టలోన్స్ జట్టు: ఆంద్రీ ఇగోరెవిచ్ నెడ్‌బైలో, ఇయరోస్లావ్ అలెగ్జాంద్రోవిచ్ షబానోవ్, రే జాషువా టబుజో, నసీబ్ సింగ్, అనిల్ ఖుడియా, శుభమ్ షెరాన్, కైలాష్ పటేల్, రాహుల్ టికె, రఘు కుమార, మోహిత్ కుమార్, చిరాగ్ చందేల్, విశాల్ హడియా, మోహిత్ మొహిత్ భుల్లార్, సోంబ్ భుల్లార్, ఎ. రాహుల్ నైన్

నిబంధనలు..

- **కోర్టును 40మీ.×20మీ.కు కుదించారు.**
- **గోల్ పోస్ట్ సైజును 2మీ. × 3మీ. చేశారు.**
- **గోల్ పోస్ట్‌లోకి బంతి వెల్లడమే ముఖ్యం**
- **మోకాలి క్రింది భాగంలో బంతి తగిలితే ఫౌల్..**
- **ప్రతి గోల్ చుట్టూ 6మీ. (20అడుగులు) జోన్ ఉంటుంది.**
- **డిఫెండింగ్ గోల్‌కీపర్‌కు మాత్రమే అనుమతి.**
- **గోల్ చేసే ఆటగాడు ఈ జోన్ వెలుపలనుంచి చేయాలి.**
- **మొత్తం 60నిమిషాల మ్యాచ్‌ను 30 + 30గా రెండు అర్ధభాగాలుగా విభజించారు.**
- **ప్రతి జట్టులో ఏడుగురు సభ్యులు ఉండాలి (ఆరుగురు ఔట్‌ఫీల్, ఒక గోల్ కీపర్ తప్పనిసరి)**

ఫార్మాట్...

- 6జట్లు మొత్తం 30మ్యాచ్‌లు ఆడనున్నాయి.
- ప్రతి జట్టు ప్రత్యర్థి జట్టుతో రెండేసిసార్లు తలపడనుంది.
- లీగ్ దశ తర్వాత అగ్రస్థానంలో నిలిచిన 4జట్లు సెమీస్ ఆడతాయి.
- 2టీములు ఫైనల్లో టైటిల్‌కు తలపడతాయి.
- తొలి సీజన్‌లో 33మ్యాచ్‌లు (30లీగ్ మ్యాచ్‌లు 3 నాకౌట్ మ్యాచ్‌లు)
- జూన్ 24న సెమీస్, 25న ఫైనల్ మ్యాచ్.

మాథ్యూస్‌కు దక్కని చోటు

ప్రపంచకప్ క్వాలిఫయర్స్

కొలంబో: ఐసిసి వన్డే ప్రపంచకప్‌ను నేరుగా అర్హత సాధించడంలో విఫలమైన శ్రీలంక జట్టు త్వరలో క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడనుంది. క్వాలిఫయింగ్ ఆడే 15మంది జట్టును ప్రకటించిన శ్రీలంక జట్టులో సీనియర్ బ్యాటర్ అంజెలో మాథ్యూస్ చోటు దక్కించుకోలేకపోయింది. ఈ క్రమంలో ఐపిఎల్ రాణించిన చెన్నై సూపర్ కింగ్స్ యువ స్పిన్నర్ పథీరణకు చోటు దక్కించుకున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఐపిఎల్ ట్రోఫీ గెలుచుకోవడం లో కీలకపాత్ర పోషించిన పథీరణ ఆ లీగ్‌లో 19వికెట్లతో సత్తా చాటాడు. 20ఏళ్ల పథీరణ జూనియర్ మలింగగా పేరు పొందాడు. 15మందితో కూడాన జట్టును శ్రీలంక క్రికెట్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. ఈ జట్టు త్వరలో జింబాబ్వే వేదికగా జరిగే క్వాలిఫయింగ్ టోర్నీలో ఆడనుంది.

జట్టు: దసున్ శనక(కెప్టెన్), కుశాల్ మెండీస్, కరుణరత్నే, నిస్సంక, అసలంక, ధనుంజయ, సమరవిక్రమ, హసరంగ, కరుణరత్నే, ఛమీర, రజిత, కుమార, తీక్షణ, పథీరణ, హేమంత.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	పల్లపు శివయ్య మరియు పల్లపు దుర్గ/డో.నం.1 2 1 డో.నం.90 91ఎ మెట్లబజార్ నరసరావుపేట మున్సిపల్ పరిధి నం.90 91ఎ బరుంపేట ఏరియా శిశు మందిర్ యొక్క తూర్పు వైపు గుంటూరు-522601/ **LBGTR00005838750, LBGTR00005838791 &LBGTR00005844871**	ఆస్తి యొక్క షెడ్యూల్-1 : నరసరావుపేట రిజిస్టర్డ్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా ఇలాకా, నరసరావుపేట మున్సిపల్ పరిధి బయట నరసరావుపేట రెవెన్యూ ఏరియా బరంపేట ఏరియా శిశు మందిరం తూర్పు వైపు ఉన్న రెసిడెన్షియల్ ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పోతుల రమాదేవి తరపున 18.02.2019న దుగ్గిరెడ్డి నాగమల్లేశ్వరి నుండి ఆస్తి, జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ ఆఫీసు ఏజెంట్, శ్రీ.నరసరావుపేట రిజి. 1వ బుక్ డీడ్ నం.2292/2019 రిజిస్టర్డ్ సేల్ డీడ్. నేను 145 చ.మీ.ల ప్లాట్‌ను వారసత్వంగా పొందాను మరియు ఈ ప్లాట్ నా సంపూర్ణ స్వాధీన హక్కులలో ఒకటి, నరసరావుపేట గ్రామం డో.నం.90 మరియు డో.నం.91/ఎ ప్లాట్ దాఖలా నం.1-2-1 నా స్వంత డబ్బుతో కొత్త ఇల్లు నిర్మించి, ఈ రోజున నేను ఆర్‌సిసి దాబా ఇంటికి అమ్మి సంపాదించాను. క్రింది విధమైన హద్దులు: మొత్తం ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: 25 అ.లు. వెడల్పు రోడ్డు, 20 అ.లు., 3 ఇంచులు; దక్షిణం: పునటి లక్ష్మి నరసమ్మ మొదలైన వారి ఆస్తి, బోర్డర్: 20 అ.లు., 3 ఇంచులు; తూర్పు: ముద్రగడ శ్రీనివాసరావు యొక్క ఆస్తి బోర్డర్: 65 అ.లు.; పడమర: మునగల కొండారెడ్డి యొక్క ఆస్తి బోర్డర్: 65 అ.లు.; 145 చ.మీ.లు. ఈ పరిధి ప్లాట్ 121.8 చ.మీ.లు., ఆర్.సి.సి. ధాబా ఇల్లు 1000 చ.గ.లు. ఆ ప్రదేశం, పేర్కొన్న ఇంటికి జోడించి ఉన్న మీటర్ విద్యుత్ మీటర్, వాటర్ ట్యాప్, తలుపులు, గేట్లు, ప్రస్తుతం లోపల ఉన్న ప్రత్యేకమైన ఉడ్ మెటీరియల్ తో నేను దాబా ఇంటిని అమ్మి స్వాధీనం చేసుకుంటాను. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05-జూన్-2023	11/01/2023 Rs. 35,89,647/-	గుంటూరు
2.	శివకుమార్ పువ్వాడ మరియు పువ్వాడ పూజ మానస/సాయి నిలయం బ్లాక్ ఎస్ఎస్ బృందావనం అపార్ట్‌మెంట్ డో.నం.1 214 1వ అంతస్తు, ఫ్లాట్ నం.202 ఎమ్ఆర్ఓ ఆఫీసు వెనుకవైపు మార్కాపురం మున్సిపాలిటీ ఎస్.వై.నం.401 1ఎ ఒంగోలు-523315/ **LBGTR00005229150**	మార్కాపురం మున్సిపాలిటీ, మార్కాపురం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కలిగి ఉన్న స్థలంపై అపార్ట్‌మెంట్ కొలిచే 4326 చ.గ.లు. లేదా 3633.84 చ.మీ.లు. బేరింగ్ డో.నం.1-214-1, సర్వే నం.401/1ఎ కొరకు 1-10 సెంట్లు. ఆర్‌డిఓ ప్రొసీడింగ్స్ నం.వైడ్ జి/1798/2010, తేది : 21.12.2010 లలో సర్వే నం.401/1బి లో భూ రవాణా జరిగింది రోడ్డుగా విభజించబడింది మరియు మిగిలిన భూమిని అపార్ట్‌మెంట్లుగా నిర్మించారు మరియు క్రింది విధమైన హద్దులు: మొత్తం అపార్ట్‌మెంట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.401/1ఎ సర్‌ప్లస్ రిజిస్టర్డ్ ఆస్తి, దక్షిణం: 30 సి.మీ. వెడల్పు రోడ్డు, తూర్పు: 13 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నం.400 ఏరియా పరిధిలో ఆస్తులు 280 అ.లు. అనగా 136.6 చ.మీ.లు. మరియు స్థలం యొక్క అవిభక్త వాటా 4326 చ.అ.లు. లేదా 3633.84 చ.మీ.లు. 50 చ.అ.లు. లేదా 42 చ.మీ.లు. అంశం నం.2 : ప్రస్తుత మున్సిపాలిటీ రికార్డు డో.నం.1-214-ఎఫ్1-202 ప్రకారం పేర్కొన్న ప్రదేశం "సాయి నిలయం" యొక్క 1వ అంతస్తులో ఫ్లాట్ నం.202 (త్రిబుల్ బెడ్ రూమ్) మరియు మూల్యాంకనం నం.1034013723, నిబద్ధమైన ఆర్.సి.సి. పరిధిలోని హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 7 అ.లు. వెడల్పు కామన్ కారిడార్ ఆర్.సి.సి. అద్దేర్స్ ఈ పరిధిలో ప్లింత్ ఏరియా 1602 చ.అ.లు. కామన్ ఏరియా 100 చ.అ.లు. కార్ పార్కింగ్, ఆర్.సి.సి. అపార్ట్‌మెంట్, ఫిక్చర్లు, విద్యుత్ కనెక్షన్ ఫిట్టింగులు, లెట్రిన్, బాత్రూములు, మెట్లకేస్, సెల్లార్ కార్ పార్కింగ్ ప్రదేశం, వాటర్ కనెక్షన్, లిఫ్ట్, డ్రైనేజి కనెక్షన్లు, ఆస్తికి సంబంధించిన కామన్ సౌకర్యాలు, నడక ప్రదేశం, సెల్లార్, సర్ఫేస్ కొరకు హక్కులు పై 5వ అంతస్తు జనరేటర్, పి.ఓ.పి. సీలింగ్, వాల్ పుట్టీ, పెయింట్స్ అన్నీ ఉపకరణాలతో అమ్ముడయ్యాయి. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05-జూన్-2023	11/01/2023 Rs. 46,68,362/-	మార్కాపురం, ఒంగోలు మరియు ప్రకాశం

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 జూన్, 2023 **అధీకృత అధికారి,**
ప్రదేశం : గుంటూరు (మార్కాపురం మరియు ఒంగోలు మరియు ప్రకాశం) **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.**

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు నలుగురు ఎంపిక

- కోచ్‌గా వైకుంఠ రావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో జరగనున్న అలిండియా ట్రైబల్ వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టుకు విజయనగరం జిల్లా నుండి నలుగురు క్రీడా కారులు ఎంపికయ్యారు. వీరిలో కురుపాం మండలం పొడిగూడ గ్రామానికి చెందిన పి.రాజశేఖర్, ఎ.మంగరాజు, గుమ్మలక్ష్మీపురం మండలం మేదరగండకు చెందిన ఎ.దిలీప్, పి.మల్లేష్ ఉన్నారు. రాష్ట్ర జట్టుకు చీఫ్ కోచ్‌గా గుమ్మలక్ష్మీపురం ఫిజికల్ డైరెక్టర్ బి.వైకుంఠరావు నియమితులయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు గవర సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి టివి భగ వాన్ దాస్, జిల్లా కార్యదర్శి కెవిఎన్ రాజు అభినందించారు.

ఎండ తీవ్రతకు 30 గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి - నందిగాం (శ్రీకాకుళం)

నిప్పులు చెరిగిన ఎండ తీవ్రతకు తాళలేక 30 గొర్రెపిల్లలు మృతి చెందిన ఘటన మందస మండలం మకరజోలలో శుక్రవారం చోటుచేసుకుంది. నందిగాం మండలం పోతులూరు, రధజన, బొడ్డపాడు, మదనాపురం గ్రామాలకు చెందిన బుడ్డ రామయ్య వంద గొర్రెలు, ఈది గవరయ్య 60 గొర్రెలు, నమ్మి లచ్చయ్య 53 గొర్రెలతో కూడిన మందను మేత కోసం మందస మండల మకరజోలకు తీసుకెళ్లారు. అక్కడ గూడులో 30 గొర్రె పిల్లలను ఉంచి గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. ఎండ తీవ్రతకు గూడులో ఉన్న గొర్రె పిల్లలన్నీ మృతి చెందాయి. సాయంత్రం మేత నుంచి తిరిగొచ్చి గూడు తీసి చూసేసరికి గవరయ్యకు చెందిన 9, లచ్చయ్యకు చెందిన 6, రామయ్యకు చెందిన 15 గొర్రె పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నాయి. సుమారు రూ.రెండు లక్షల విలువ చేసే గొర్రె పిల్లలు మృత్యువాత పడడంతో పెంపకందారులు లబోదిబోమంటున్నారు. నష్టపోయిన పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన సాంబమూర్తి కోరారు.

మాటల్లోనే మత్స్యకార సంక్షేమం

కదలిక లేని ఫిషింగ్ హార్బర్
అర్ధాంతరంగా ఆగిన మంచినీళ్లపేట జెట్టీ
ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్న పాలకులు
మత్స్యకారుల్లో ఆగని వలసలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లాలో 193 కిలోమీటర్ల మేర విశాలమైన సముద్రతీరం ఉంది. లక్షన్నరకు పైగా మత్స్యకార జనాభా ఉంది. సుమారు 50 వేల కుటుంబాలు చేపల వేట పైనే బతుకుతున్నారు. అయినా జిల్లాలో ఒక్క హార్బరూ లేదు. ఒక్క జెట్టీకి దిక్కు లేకుండా పోయింది. టిడిపి అధికారంలో ఉన్నన్నాళ్లు వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మిస్తామంటూ మాటలతోనే కాలక్షేపం చేసింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మంచినీళ్లపేటతో పాటు ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్‌ను నిర్మిస్తామంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీన జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూలపేట పోర్టుతో పాటు బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌కూ శంకుస్థాపన చేశారు. తర్వాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఫిషింగ్ హార్బర్, జెట్టీ నిర్మాణాలు ఇదిగో అదిగో అంటూ పాలకుల ఊరింపే తప్ప హామీలు వాస్తవరూపం దాల్చడం లేదు.

జిల్లాలో 11 తీర ప్రాంత మండలాల పరిధిలో 104 గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో 1,46,192 మంది జనాభా, 46,580 కుటుంబాలు ఉన్నాయి. మూడు దశాబ్దాల కిందట వరకు ఇందులో 80 శాతం కుటుంబాలు చేపల వేటపై బతకగా, మిగిలిన 20 శాతం కుటుంబాలు వ్యవసాయం, ఇతర వృత్తులు, కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం మత్స్యకారుల జీవన స్థితిగతులన్నీ తారుమారయ్యాయి. ఇందులో చేపల వేటకు వెళ్తున్న వారి సంఖ్య 13 వేల నుంచి 15 వేలు మాత్రమే ఉంది. చేపల వేట సరిగా సాగక వేలాది మంది మత్స్యకారులు గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, కేరళ రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. అక్కడ బోటు యజమానుల వద్ద కూలీలుగా పనిచేస్తున్నారు. గుజరాత్‌లోని ఒక్క వీరావల్ ప్రాంతంలోనే జిల్లాకు చెందిన మత్స్యకారులు సుమారు మూడు వేల మంది ఉన్నారు. జిల్లాలోని తీర ప్రాంతంలో చేపలు దొరక్కపోవడంతో వేలాది మంది మత్స్యకారులు ఏకంగా చేపల వేట మానుకుని ఇతర వృత్తుల్లోకి వెళ్లిపోయారు. రోడ్డు వెంబడి టోపీలు, ఊయళ్లు అమ్ముకుని బతుకుతున్నారు. మరికొందరు పెయింటింగ్ పనులు చేస్తున్నారు. కొంతమంది గ్రామాల్లోనే ఉంటూ ఆటోలు, ప్రయివేట్ వాహనాలకు డ్రైవర్లుగా వెళ్తున్నారు. ఇలా వేలాది మంది మత్స్యకారులు చేపల వేటకు దూరమవుతున్నారు.

తీర ప్రాంతాల్లో కొరవడిన మౌలిక వసతులు

జిల్లాలో మత్స్య సంపదను నిల్వ చేసేందుకు ఎక్కడా కోల్డ్ స్టోరేజీలు లేవు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, డి.మత్స్యలేశం, రాళ్లపేటలో జెట్టీ, కవిటి మండలం ఇద్దివానిపాలెంలో జెట్టీ, సోంపేట మండలం బారువలో జెట్టీ, వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు-మంచినీళ్లపేట జెట్టీ నిర్మాణ పనులు ముందుకు కదలడం లేదు. గతంలో బారువ, నువ్వలరేవు తదితర తీరాల్లో ఏర్పాటు చేసిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

కదలిక లేని ఫిషింగ్ హార్బర్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సాగరమాల ప్రాజెక్టుల్లో భాగంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని 2020లో నిర్ణయించారు. ఇందుకోసం రూ.365.81 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన డబ్బులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. హార్బర్ నిర్మాణానికి 42 ఎకరాలు అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. 2020లోనే భూసేకరణ పూర్తి చేశారు. అదే సంవత్సరం గ్రామంలో పర్యావరణ మదింపు కూడా చేశారు. హార్బర్ నిర్మాణ వ్యవహారాలను ఎపి మారిటైం బోర్డు పర్యవేక్షిస్తోంది. గతేడాది మేలో టెండర్లను పిలిచిన ప్రభుత్వం, విజయవాడకు చెందిన విశ్వ సముద్ర ఇంజినీరింగ్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. మూలపేట పోర్టుతో పాటు ఫిషింగ్ హార్బర్‌కు ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన తర్వాత ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

అర్ధాంతరంగా ఆగిన జెట్టీ

వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణ ప్రతిపాదన చాలా కాలంగా ఉంది. అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిష్ లాండింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.13.95 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టింది. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన రూ.2.61 కోట్ల బిల్లులను చెల్లించకపోవడంతో పనులు ఆపేశారు. ఇప్పటివరకు 32 శాతమే పనులు పూర్తయ్యాయి.

ఒప్పందం ప్రకారం ఈ ఏడాది మే 31వ తేదీ లోగా పనులు పూర్తి కావాల్సి ఉంది.

ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే, పనులు పూర్తిస్థాయిలో కావడానికి కనీసం ఏడాదికి మించి సమయం పట్టే అవకాశం ఉంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని నిర్ణయించింది. భూసేకరణ పనులు మినహా ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం రూ.332.09 కోట్లతో ప్రభుత్వం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును రూపొందించింది. ప్రస్తుతం నిర్మాణానికి అవసరమైన 40.88 ఎకరాల భూమిని సేకరించారు. ఫిషింగ్ హార్బర్‌తో పాటు జెట్టీ నిర్మాణం పూర్తయితే మత్స్యకారులు స్థానికంగానే ఉండి చేపల వేటతో సాగించేవారు. మత్స్య సంపద తగ్గడం, సౌకర్యాలు లేకపోవడంతో వారిలో వలసల పరంపర కొనసాగుతోంది.

ప్రతి గడపలో మహిళల సమస్యలు తెలుసుకోండి : డిఐజి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

ప్రతి గడపకూ వెళ్ళి మహిళా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా మహిళా పోలీసులు సర్వే నిర్వహిస్తు న్నట్లు అనతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐదో డివిజన్ సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా డి.ఐ.జి మాట్లాడుతూ "ప్రతి గడపకూ మహి ళా పోలీస్" సర్వేలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్ళే మహిళా పోలీసులు సాధారణంగా కాకుండా వారితో మమేకమై మనసు పెట్టి వారితో మాట్లాడినప్పుడు వారు వారి సమస్యలను ధైర్యంగా తెలియజేస్తా రన్నారు. ప్రతి గడపకు వెళ్ళిన సమయంలో ఆ ప్రదేశంలో ఏం జరుగుతోంది, ఏదైనా సంఘవ్యతిరేఖ పనులు లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు ఏవైనా జరిగాయా అనే విషయా లు ఆరా తీయాలన్నారు. భూతగాదాలు, లైంగిక వేధింపులు, అసూయ వల్ల ఎక్కువగా నేరాలు జరుగు తున్నాయన్నారురు. ముందుగా తెలుసుకుంటే వాటిని అరికట్టే అవకాశం ఉందన్నారు. ఈ సర్వేలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకమ న్నారు. సైబర్ నేరాల గురించి ఈ సందర్భంగానే అవగాహన కల్పించా లన్నారు. ప్రతి మహిళ మొబైల్‌లో దిశాయాప్‌ను ఇన్‌స్టాల్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సగిలి షన్మోహన్ , మునిసిపల్ కమిషనర్ జె.అరుణ, నగర మేయర్ ఆముద, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ పాల్గొన్నారు.

తిరుపతి - నెల్లూరు మధ్య ఎలక్ట్రిక్ బసులు

సర్వీసులు ప్రారంభించిన ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

నెల్లూరు జిల్లా ప్రజలకు విద్యుత్ ఏసి బస్సుల సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏ పీ ఎస్ ఆర్ టి సి) ఛైర్మన్ ఏ.మల్లికార్జున రెడ్డి శుక్రవారం నెల్లూరు - తిరుపతి మధ్య ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి- నెల్లూరు మధ్య 12 బస్సులు రాకపోకలు సాగించనున్నాయి. ఆరు బస్సులు నిర్ణీత సమయంలో నెల్లూరు నుంచి బయలుదేరితే మరో ఆరు బస్సులు తిరుపతి నుంచి ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ఏ పీ ఎస్ ఆర్ టి సి ఒలెక్ట్రా గ్రీన్టెక్ సంస్థకు చెందిన 50 బస్సులను తిరుపతి-తిరుమల మధ్య నడుపుతోంది. కొద్దీ రోజుల క్రితం తిరుపతి- కడప మధ్య కూడా ఎలక్ట్రిక్ ఏ సి బస్సుల సేవలు ప్రారంభం అయ్యాయి. తాజాగా నెల్లూరు- తిరుపతి రూట్లో ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఏ సి విద్యుత్ బస్సుల సేవలను ఏ పీ ఎస్ ఆర్ టి సి ప్రారంభించింది. ఈ బస్సులో డ్రైవర్ సహా 35 మంది ప్రయాణం చేసేందుకు అవకాశం ఉంది. ట్రాఫిక్, ప్రయాణికుల సామర్థ్యాన్ని బట్టి ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 200 కిలోమీటర్లు ఈ బస్సులు ప్రయాణం చేస్తాయి

ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితమే లక్ష్యంగా ఆర్ టి సీ విద్యుత్ బస్సులను ప్రవేశ పెడుతోందని చెప్పారు. త్వరలో మరిన్ని పట్టణాల నుంచి విద్యుత్ బస్సుల సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే తిరుపతి-తి రుమల, తిరుపతి-కడప మధ్య రాకపోకలు సాగిస్తున్న విద్యుత్ బస్సులకు మంచి ఆదరణ లభిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎస్ ఆర్ టి సి జోనల్ ఛైర్మన్ బత్తుల సుప్రజ, ప్రజరవాణా శాఖ, ఓలెక్ట్రా గ్రీన్ టెక్ అధికారులు పాల్గొన్నారు.

పెట్టుబడి బారెడు.. ధర బెత్తెడు..!

- వరికి మద్దతు ధర పెంపులో మోడీ సర్కార్ దగా
- 2023-24కు క్వింటాల్‌కు రూ.143 పెంపు
- రైతుకు దక్కేది క్వింటాల్‌కు రూ.2,183 మాత్రమే
- పెట్టుబడికి 50 శాతం కలిపితే ఇవ్వాల్సిన ధర రూ .2,707
- ధరలో దగాతో అన్నదాతకు అప్పులే శరణ్యం
- కేరళలో క్వింటాల్ ధాన్యంకు రూ.780 బోనస్.. మన రాష్ట్రంలో మాత్రం శూన్యం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2023-24కు సంబంధించి వరి పంటకు మద్దతు ధర పెంపుపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడికి.. మద్దతు ధరకు సంబంధం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రైతులకు ఏమాత్రం ప్రయోజనం చేకూరే విధంగా లేని పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రధానమైన పంటల్లో వరికి అగ్రస్థానం ఉంది. ఖరీఫ్, రబీలో కలిపి పది లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ముఖ్యంగా డెల్టాలో వరి తప్ప రైతులకు వేరే ప్రత్యామ్నాయం సైతం లేని పరిస్థితి ఉంది. రైతులకు మద్దతు ధర అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తుండటంతో ఏయేటికాయేడు అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ప్రతియేటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర కంటితుడుపు చర్యగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2023-24కు సంబంధించి వరికి క్వింటాల్‌కు రూ.143 పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మొన్నటి వరకూ క్వింటాల్ వరికి రూ.2040 ఉండే ధర ఇప్పుడు రూ.2,183కే చేరింది. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర రైతులకు అందించాలి. ఆ విధంగా రైతులకు ధర అందాలంటే ప్రభుత్వం క్వింటాల్ వరికి రూ.2,707 ధర ఇవ్వాల్సి ఉంది. అయితే కేంద్రం ఆ విధంగా చేయకుండా తూతూమంత్రంగా ధర ప్రకటించింది. దీంతో రైతులు క్వింటాల్‌కు ధర రూపంలో రూ.524 నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని, ప్రస్తుతం పంటలకు ప్రకటించిన ధరలను చూస్తే అర్థమవుతోంది. వాస్తవ ధరలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా తాము ప్రకటించిన ధరనే మద్దతు ధర అన్నట్లు కేంద్రం వాదిస్తున్న పరిస్థితి నెలకొంది.

ఎరువుల, పురుగు మందుల ధరలు పైపైకి

మోడీ అధికారంలోకొచ్చాక ఎరువులు, పురుగుమందులు, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో వ్యవసాయ పెట్టుబడులు పెద్దఎత్తున పెరిగిపోయాయి. ప్రస్తుతం 20-20-0 ఎరువు బస్తా ఖరీదు రూ.1700కు చేరగా, 28-28-0 ఎరువు ధర సైతం రూ.1700 పలుకుతోంది. 14-35-14, 10-26-26, పోటాస్ వంటి ధరలు సైతం బస్తా రూ.1700కు చేరాయి. డిఎపి బస్తా రూ.1350 వరకూ విక్రయిస్తున్నారు. డీజిల్ ధరల పెరుగుదలతో దుక్కుల ధరలు పెద్దఎత్తున పెరిగిపోయాయి. గతంలో సాలుకు రూ.600 ఉండగా ఇప్పుడు సాలుకు రూ.1200కుపైగా చేరింది. కిరాయి ధరలు గతంలో బస్తాకు రూ.పది ఉంటే ఇప్పుడు రూ.20 వరకూ వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు సైతం పెరిగాయి. దీంతో ఎకరా సాగుకు రబీలో దాదాపు రూ.49 వేలు వరకూ పెట్టుబడి ఖర్చవుతున్న పరిస్థితి నెలకొంది.

వరిసాగులో రైతుకు మిగులేది..?

ప్రస్తుత ధరల ప్రకారం ఎకరా వరిసాగుకు రూ.49 వేలు వరకూ ఖర్చవుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తాకు రూ.1637గా ధర నిర్ణయం కానుంది. ఎకరాకు రబీలో సరాసరిన 45 బస్తాల దిగుబడి వస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం రూ.73,665 ఆదాయం వస్తోంది. దీనిలో 15 బస్తాల కౌలు సొమ్ము రూ.24,555 భూయజమానికి చెల్లించాలి. ఇంకా పండిన పంటలో మిగిలే సొమ్ము రూ.49,110 మాత్రమే. పెట్టుబడికి వడ్డీ కలుపుకుంటే రైతుకు అప్పులే శరణ్యమన్నట్లు వరిసాగు తయారైంది. ఎకరాకు 40 బస్తాల దిగుబడి వస్తే భారీగా రైతులు నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదంతా ప్రభుత్వం ప్రకటించిన ధర వస్తేనే ప్రకృతి వైపరీత్యాలు, దళారుల వ్యవస్థ కారణంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధర ఎక్కడా సవ్యంగా అందడం లేదు. దీంతో రైతు ఆరుగాలం కష్టపడినా వరిసాగులో మిగులనేది లేకుండాపోతుంది. వాస్తవ ఖర్చులను, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం మద్దతు ధరను తూతూమంత్రంగా పెంచేసి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి నెలకొంది. కేంద్రం ప్రకటించిన ధరతో వరిరైతులు తీవ్రనష్టాల్లో కూరుకుపోవడంతో కేరళలోని వామపక్ష ప్రభుత్వం క్వింటాల్‌కు బోనస్‌గా రూ.780 ఇస్తోంది. మన రాష్ట్రంలో మాత్రం వరి రైతులకు బోనస్ అనేది లేకుండాపోవడంతో రైతుల అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పరిస్థితి నెలకొంది.

ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా ధర పెంపు లేదు

కేంద్రం వరికి ప్రకటించిన ధర పెంపు ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా లేకుండాపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా మద్దతు ధర ప్రకటించాలి. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ధర ప్రకటిస్తోంది. పురుగుమందులు, ఎరువులు, దుక్కుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మద్దతు ధర గ్యారెంటీ చట్టం తెచ్చినప్పుడే రైతులకు మేలు జరుగుతుంది.

కె.శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి

● రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటిల్లో ప్రవేశాలకు ఈ నెల 4 నుండి 26వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే 9 తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు 14,256 దరఖాస్తులు అందినట్టు ఆర్‌జియూకెటి ప్రవేశాల కన్వీనర్ గోపాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CHAIRMAN-CUM-PRL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT
AT: L.B.Nagar
MVOP. No. 750 Of 2022

Between
Smt, Akkala Kalavathi and 2 others ...Petitiner
AND
Mukkamala Naveen and 2 others ...Respondents

NOTICE

TO,
R-2) Devulla Nagaraju, S/o. D. Saidulu,
Aged 37 years, Occ: Lorry Driver,
R/o. H.No.6-239, 6th lane, Adharsh Nagar,
Piduguralla villae & Mandal, Palnadu,
Guntur District, Andhra Pradesh State-522413.

WHEREAS the above named petitioners filed the above OP for compensation of Rs.20,00,000/- against you and 2 others;

PLEASE take notice that the above OP stands posted to 26.06.2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on 26.06.2023 at 10-30 AM in person or through an advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
SD/-
BOYA VIJAYA BHASKAR REDDY,
Advocate.
Office at Plot No.3&13, Srilaxmi nagar colony,
Mansoorabad, Hyderabad-68.
Mobile Nos.98497 05015.

TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life

తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
గొల్లపూడి బ్రాంచి

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ బంగారు ఆభరణములు హామీపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను **ది.27-06-2023, మంగళవారం, సాయంత్రం 3-00 గంటలకు** బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.1500/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

అకౌంట్ పేరు & చిరునామా	అకౌంట్ నెం.	గరిష్ట బరువు
ముంగి శేషయ్య, తండ్రి: సత్యం, తులసి రెసిడెన్సీ, డి.నెం.6-33/1, వన్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ-521225.	266700300105543	7.000 గ్రా॥

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 4.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చేసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** రిజర్వుధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది : 09.06.2023
ప్రదేశం : గొల్లపూడి
సం/- బ్రాంచి మేనేజర్,
తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్

FORM NO.14
{See Regulation 33(2)}
By Regd. A/D, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/318/2019 07-04-2021

CANARA BANK
Versus
M/s. Prameela Cotton Traders
Rep by its Prop Sri Boyapati Venkata Rao And Others

To
1. Sri Boyapath Yaswanth Lakshman Kumar, D No. 20-18-217, 9th lane, DS Nagar, Etukuru road, Guntur-522003.
2. Smt Boyapati Subbulu, W/o B. Subbaiah D No. 20-18-217, 9th lane, DS Nagar, Etukuru road, Guntur-522003.
3. Smt Regula Prameela W/o Srinivasa Rao, D No. 20- 18-217, 9th lane, DS Nagar, Etukuru road Guntur-522003.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM in OA/491/2017 an amount of Rs 37038634.00 (Rupees Three Crore Seventy Lakhs Thirty Eight Thousands Six Hundred Thirty Four Only) along with pendentelite and future interest @ 11.45% Compound Interest Monthly w.e.f. 17/06/2017 till realization and costs of Rs. 1,85,000 (Rupees One Lakh Eighty Five Thousands Only) has become due against you (Jointly and severally).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 05/05/2021 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date 07-04-2021
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1) శ్రీమతి అడుసుమల్లి శ్రీలక్ష్మి (ఋణగ్రహీత 1), డోర్ నెం. 4-276, సినిమా హాల్ సెంటర్, పెదకాకాని, గుంటూరు జిల్లా-522 509.
2) శ్రీ అడుసుమల్లి నాగరాజు (ఋణగ్రహీత 2), డోర్ నెం. 4-276, సినిమా హాల్ సెంటర్, పెదకాకాని, గుంటూరు జిల్లా-522 509.

మీలో నెం.1 & 2 వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **గుంటూరు** బ్రాంచి నుండి **గృహఋణ** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.29.05.2023** నాటికి **21,71,769/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన ఆస్తుల వివరములు

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-జిల్లా, పెదకాకాని గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.183/1ఎ, 179, ప్లాటు నెం.8, సమీప డోర్ నెం.1-45 వద్ద ఉన్న 84 చ॥గ॥లు లేదా 70.23 చ॥మీ॥లు మరియు ఉత్తర భాగం స్థలం నందు ఆర్‌సిసి భవనము యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు:** ఎన్ బేబి సరోజిని గారి ఆస్తి, **దక్షిణం :** ఎన్ బేబి సరోజిని గారి ఆస్తి, **పడమర:** ప్లాటు నెం.7, **ఉత్తరం :** ఉమ్మడి బజార్

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీలోని 1 & 2 వార్లకు జారీచేసినది. కాని మీకు పంపినట్టి నోటీసులు మీకు చేరక తిరిగి వెనుకకు వచ్చినది. అందువలన దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. **అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది.** మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.29.05.2023** నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.05.06.2023** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు
తేది : 09.06.2023
సం/-అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

FORM NO.14
{See Regulation 33(2)}
By Regd. A/D, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/368/2019 26-04-2021

CANARA BANK
Versus
M/S KESAVA HANUMA COTTON AND OIL MILL PVT LTD

To
1. M/s Kesavahanuma Cotton And Oil Mill Pvt Ltd Rep By Its Director Sri Murukonda Ravindra Babu, D No 4-410, Durga Complex, Pandariprum, Chilkaluripet, Guntur Dist-522616. Also At: Rep by Its Director Sri Murukonda Ravindra Babu, D No 4-410, Durga Complex, Pandaripuram, Chilkaluripet, Guntur Dist-522616.
2. Sri Murukonda Ravindra Babu, S/o. Kesava Rao, H No 4-411, Durga Complex, GT Road, Pandaripuram Chilkaluripet, Guntur Dist-522616.
3. Sri Murukonda Kesava Rao S/o Rangaiah, H No 4-411, Durga Complex, G T Road, Pandaripuram, Chilkaluripet, Guntur Dist-522616.
4. Sri Panguluri Ramababu, S/o Subaiah, H No 4-411, Durga Complex, G T Road, Pandaripuram, Chilkaluripet, Guntur Dist-522616.
5. M/s. Vijayaditya Agri Biotech Pvt Ltd, D No 4-410, Durga Complex, Pandaripuram, Chilkaluripet, Guntur District.
6. M/s. Akshaya Lipids Pvt Ltd, H No 4-410, Durga Complex, Pandaripuram, Chilkaluripet, Guntur Dist-522616.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/745/2017 an amount of Rs. 176923166.50 (Rupees Seventeen Crores Sixty Nine Lakhs Twenty Three Thousands One Hundred Sixty Six And Paise Fifty Only) along with pendentelite and future interest @ 14.00 % Compound Interest Monthly w.e.f. 19/07/2017 till realization and costs of Rs 185000 (Rupees One Lakh Eighty Five Thousands Only) has become due against you (Jointly and severally).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 16/06/2021 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 26-04-2021
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సెట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **ది.24.04.2023, తేదీన నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం"** ప్రాతిపదికపై **తేది.17.08.2023** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: **(1)** మెస్సర్స్ **ప్రసన్న లక్ష్మి మెడికల్ ఏజెన్సీస్, తరపున యజమాని శ్రీ పి.నరేష్,** చిరునామా: డోర్ నెం.3-12, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రెడ్డిపాలెం గ్రామము (శివారెడ్డిపాలెం), గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు జిల్లా-522509, ఎ.పి. **(2) మల్లెల పంపాపతి (మరణించినారు) తరపున చట్టపరమైన వారసులు శ్రీమతి యమ్.లక్ష్మి, భర్త: పంపాపతి, (3) శ్రీమతి రాసంశెట్టి కల్పన, తండ్రి: లేటు యమ్.పంపాపతి, (4) శ్రీమతి గరికపాటి శ్రావణి, తండ్రి: లేటు యమ్.పంపాపతి మరియు (5) శ్రీమతి శశిరేఖ పి, భర్త: నరేష్ పి మరియు తండ్రి: లేటు యమ్.పంపాపతి వ.నెం.(2), (3) మరియు (4) చిరునామా:** డోర్ నెం.39-5-447, పాత డోర్ నెం. 8-12-10, అయ్యప్పస్వామి గుడి దగ్గర, 9వ లేన్, నెహ్రూనగర్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ-522001, ఎ.పి. మరియు **నెం. (5) చిరునామా:** డోర్ నెం.3-12, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రెడ్డిపాలెం గ్రామము (శివారెడ్డిపాలెం), గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గుంటూరు జిల్లా-522509, ఎ.పి. నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు అమరావతి రోడ్డు బ్రాంచి, [PH: 7093698555]** కు **i) PSOD A/C NO. 2797000600000401** క్రింద **రూ.23,70,815.98 (అక్షరాల ఇరవైమూడు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + 01.06.2023 తేదీనుండి వడ్డీ మరియు ఖర్చులు** మొ॥ వాటితో **ii) PSTL A/C NO.2797001800002201** క్రింద **రూ.2,86,195/- (అక్షరాల రెండు లక్షల ఎనభై ఆరు వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + 01.06.2023 తేదీనుండి వడ్డీ మరియు ఖర్చులు** మొ॥ వాటితో సహా **వెరశి మొత్తము రూ.26,57,010.98/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై ఏడు వేల పది రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఆంధ్రప్రదేశ్, గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెహ్రూనగర్, 9వ లేన్, అయ్యప్పస్వామి గుడి దగ్గర, డి.నెం.213/ఎ, అసెస్‌మెంట్ నెం.17088/2019, పాత డోర్ నెం.8-12-10, కొత్త డోర్ నెం.39-5-447 నందు **శ్రీ మల్లెల పంపాపతికి చెందిన** 83 చ॥గ॥ (ఐటమ్ నెం.1: 47 చ॥గ॥ + ఐటమ్ నెం.2: 36 చ॥గ॥ = మొత్తం 83 చ॥గ॥) విస్తీర్ణముగ ల స్థలము మరియు అందులో నిర్మించిన రెసిడెన్షియల్ ఎసి షీట్ రూఫ్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం.1 స్థలము 47 చ॥గ॥లకు హద్దులు: తూర్పు:** మల్లెల పంపాపతి యొక్క ఆస్తి 27.3 అ॥; **దక్షిణం:** చేపూరి అంబిక యొక్క స్థలము 15.6 అ॥; **పడమర:** సక్కుర్తి జయలక్ష్మి యొక్క మిగిలిన స్థలము 27.3 అ॥; **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు 15.6 అ॥. **ఐటమ్ నెం.2 స్థలము 36 చ॥గ॥లకు హద్దులు: తూర్పు:** మునిసిపల్ బజారు 29.6 అ॥; **దక్షిణం:** సక్కుర్తి రామయ్య యొక్క మిగిలిన స్థలము 17.4 అ॥; **పడమర:** సక్కుర్తి రామయ్య యొక్క మిగిలిన స్థలము 27.3 అ॥; **ఉత్తరం:** 30 అ॥ వెడల్పుగల బజారు 5.8 అ॥.

రిజర్వుధర: రూ.30,00,000/- (అక్షరాల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా: రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము 17.08.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/ పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 16.08.2023న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure,** 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: **040-23736405**, mobile **8142000064/66**, Email: **prakash@bankauctions.in** and **info@bankauctions.in** నుండి పొందవచ్చును.

తేదీ: 06-06-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

బ్రిజ్ భూషణ్ వేధింపులకు మరోసాక్షి

- తప్పు జరగడం నేను చూశా
- అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్
- బ్రిజ్ భూషణ్ ఇంటికి రెజ్లర్
- సంగీతా ఫోగట్‌ను తీసికెళ్లినఢిల్లీ పోలీసులు
- రాజీకి రెజ్లర్లంటూ మీడియా కథనాలను ఖండించిన రెజ్లర్లు
- రెజ్లర్లు విద్వేష ప్రసంగాలు చేయలేదు : ఢిల్లీ పోలీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ ఆగడాలను ఒక్కొక్కరు బయట పెడుతున్నారు. మొన్న కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతాకం సాధించిన రెజ్లర్ అనిత కొన్ని సాక్ష్యాలను బయటపెట్టారు. తాజాగా అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్ మరికొన్ని అంశాలను బయటపెట్టారు. అంతర్జాతీయ రిఫరీ జగ్బీర్ సింగ్ మాట్లాడుతూ 'బ్రిజ్ భూషణ్ ఆమె పక్కన నిలబడి ఉండటం చూశాను. ఆమె తనను తాను విడిపించుకుందని, ఆమెకు ఏదో తప్పు జరిగిందని తాను అనుకున్నానన్నారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ రెజ్లర్ పిరుదులను తాకిన సంఘటనపై ఎఫ్ఐఆర్‌లో జగ్బీర్ సింగ్ పేర్కొన్నారు. 2007 నుండి అంతర్జాతీయ రెజ్లింగ్ రిఫరీ ఉన్న జగ్బీర్ సింగ్ ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో రెజ్లర్ ఆరోపణలను ధృవీకరించారు. జగ్బీర్ సింగ్ ఫోటోను ప్రస్తావించారు. దాని గురించి ఢిల్లీ పోలీసులు తనను అడిగారని చెప్పారు. లక్నోలో గెలిచిన తరువాత ఫోటో తీసుకున్నప్పుడు పిరుదలపై చేయ వేసినట్లు తాను చూశానని అన్నారు. "నేను ఆయనను (బ్రిజ్ భూషణ్) ఆమె పక్కన నిలబడి ఉండటం చూశాను. ఆమె తనను తాను విడిపించుకుని, దూరంగా నెట్టివేసి, గొణుగుతూ దూరంగా కదిలింది. ఆమె ప్రెసిడెంట్ పక్కన నిలబడి ఉంది. కానీ తర్వాత ముందుకు వచ్చింది. ఈ మహిళా రెజ్లర్ ఎలా స్పందిస్తుందో నేను చూశాను. ఆమె అసౌకర్యంగా ఉంది. ఉస్కే సాథ్ కుచ్ గలాత్ హువా (ఆమెకు ఏదో తప్పు జరిగింది). ఆయన ఆ పని చేయడం నేను చూడలేదు. కానీ ఉస్కే హాత్ పెయిర్ ఖూబ్ చల్తే ది, ఇదార్ ఆ జా. ఇధర్ ఖాదీ హెూ జా (ఇక్కడకు రండి, వచ్చి ఇక్కడ నిలబడండి అంటూ మల్లయోధులను తాకుతూ ఉండేవాడు). ఆమె (ఫిర్యాదుదారు) ప్రవర్తనను బట్టి, ఆ రోజు (ఫోటో సెషన్ సమయంలో) ఏదో తప్పు జరిగిందని స్పష్టమైంది" అని జగ్బీర్ అన్నారు.ఫోటో కోసం ముందు వరుసలోకి వెళ్లడానికి ముందు సింగ్ ఆమెను బలవంతంగా భుజం పట్టుకున్నాడు. "నేను ఎత్తైన రెజ్లర్లలో ఒకరిని కాబట్టి, నేను చివరి వరుసలో నిలబడవలసి ఉంది. నేను చివరి వరుసలో నిలబడి ఇతర మల్లయోధులు తమ స్థానాలను తీసుకుంటారని ఎదురు చూస్తుండగా, నిందితులు వచ్చి నా పక్కన నిలబడ్డారు. నాకు షాక్. ఆశ్చర్యానికి గురయ్యాను. నేను అకస్మాత్తుగా నా పిరుదులపై చేయి వేశారు. నేను వెంటనే వెనక్కి తిరిగి చూసాను. భయానక స్థితికి లోనైయ్యాను. నిందితుడు నా పిరుదులపై తన చేతులు ఉంచాడు. నిందితుడు మరింత అనుచితంగా తాకకుండా నన్ను రక్షించుకోవడానికి నేను వెంటనే ఆ ప్రదేశం నుండి దూరంగా వెళ్లడానికి ప్రయత్నించాను. అయితే, నేను దూరంగా వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు, నిందితులు నన్ను బలవంతంగా నా భుజం పట్టుకున్నారు. ఎలాగోలా నిందితుల బారి నుంచి బయటపడ్డాను. టీమ్ ఫోటోను క్లిక్ చేయడాన్ని నేను తప్పించుకోలేను కాబట్టి, నేను వెళ్లి నిందితులకు దూరంగా మొదటి వరుసలో కూర్చోవాలని నిర్ణయించుకున్నాను" అని ఎఫ్ఐఆర్ పేర్కొంది.ఒక ఒలింపియన్, కామన్వెల్త్ గేమ్స్ బంగారు పతక విజేత, అంతర్జాతీయ రిఫరీ, రాష్ట్ర స్థాయి కోచ్ ముగ్గురు మహిళా రెజ్లర్ల ఆరోపణలను ధృవీకరించారు. నాలుగు రాష్ట్రాల్లోని 125 మంది సాక్షులలో జగ్బీర్ సింగ్ కూడా ఉన్నారు. కామన్వెల్త్ క్రీడల బంగరు పతక విజేత అనిత, బయటకొచ్చి ఆధారాలను వెల్లడించిన రెండో సాక్షి జగ్బీర్. ఇద్దరు రెజ్లర్లు చేసిన వాదనలను ఈ ఇద్దరూ ధృవీకరించారు.

బ్రిజ్ భూషణ్ ఇంటికి రెజ్లర్ సంగీతా ఫోగట్‌ను తీసికెళ్లిన ఢిల్లీ పోలీసులు

బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అధికారిక నివాసానికి ఢిల్లీ పోలీసులు రెజ్లర్ సంగీతా ఫోగట్‌ను శుక్రవారం ఢిల్లీ పోలీసులు తీసుకెళ్లారు. సంగీతా ఫోగట్‌తో పాటు మహిళా కానిస్టేబుళ్లు కూడా ఉన్నారని సమాచారం. అక్కడ లైంగిక వేధింపులకు దారితీసిన సీన్ రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది. "శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఢిల్లీలోని బ్రిజ్ భూషణ్ అధికారిక నివాసానికి పోలీసులు మహిళా రెజ్లర్ సంగీతా ఫోగట్‌ను తీసుకెళ్లారు. ఆమె వెంట మహిళా కానిస్టేబుల్స్ కూడా ఉన్నారు. వారు అరగంట పాటు అక్కడే ఉన్నారు. ఆ దృశ్యాన్ని మళ్లీ రూపొందించాలని, ఆమె వేధింపులను ఎదుర్కొన్న ప్రదేశాలను గుర్తుకు తెచ్చుకోవాలని ఆమెను అడిగారు" అని విశ్వసనీయ వ్యక్తుల ద్వారా తెలిసింది. మహిళా రెజ్లర్ బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లలేదని, విచారణ కోసం పోలీసులు తీసుకెళ్లారని రెజ్లర్లు, ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. దర్యాప్తులో భాగంగా సిట్ 180 మందికి పైగా ప్రశ్నించినట్లు ఢిల్లీ పోలీసు అధికారులు తెలిపారు.

కాగా, సంగీతా ఫోగట్ కనిపించిన తరువాత బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌తో లైంగిక వేధింపుల సమస్యను రెజ్లర్లు పరిష్కరించుకుంటున్నారంటూ వస్తున్న వార్తలను రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా ఖండించారు. బ్రిజ్ భూషణ్ తన అధికారాన్ని ఉపయోగించి కథనాన్ని మార్చేస్తున్నాడని పేర్కొన్నారు. "ఇది బ్రిజ్ భూషణ్ శక్తి. ఆయన తన కండబలం, రాజకీయ శక్తి, తప్పుడు కథనాలను ఉపయోగించి మహిళా రెజ్లర్లను వేధించడంలో బిజీగా ఉన్నాడు" అని వినేష్ ఫోగట్ పేర్కొన్నారు. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. "పోలీసులు మమ్మల్ని విడదీయడానికి బదులు ఆయనను అరెస్టు చేస్తే, న్యాయం జరుగుతుందనే ఆశ ఉంది. లేకపోతే లేదు" అని వినేష్ పేర్కొన్నారు. "మహిళా రెజ్లర్లు పోలీసు విచారణ కోసం క్రైమ్ సైట్‌కు వెళ్లారని, అయితే వారు రాజీకి వెళ్లారని మీడియాలో ప్రచారం జరిగింది" అని వినేష్ విమర్శించారు. "తప్పుడు కథనాలను నడుపుతూ మహిళా రెజ్లర్లను బ్రిజ్ భూషణ్ ఇబ్బంది పెడుతున్నాడు. ఆయనను అరెస్టు చేయకుండా పోలీసులు మమ్మల్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తు న్నారు" అని బజరంగ్ పునియా అన్నారు.అలాగే, బ్రిజ్ భూషణ్ ఇంటికి మహిళా రెజ్లర్లు వెళ్లడంపై తప్పుడు వార్తలు వస్తున్నాయని ఢిల్లీ పోలీసులు కూడా స్పష్టం చేశారు. "దయచేసి పుకార్లను పట్టించుకోవద్దు. ఢిల్లీ పోలీసులు ఒక మహిళా రెజ్లర్‌ను విచారణ కోసం రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి తీసుకెళ్లారు" అని డిసిపి న్యూఢిల్లీ అధికారిక హ్యాండిల్ ట్వీట్ చేసింది. అదే సమయంలో తన నివాసానికి ఎవరూ రాలేదని బ్రిజ్ భూషణ్ పేర్కొన్నారు. రెజ్లర్ల ఆందోళన తప్పుడు సమాచారానికి గురి కావడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల, రెజ్లర్లు తమ రైల్వే విధులను తిరిగి ప్రారంభించిన తరువాత తమ నిరసనను ముగించినట్లు తప్పుడు ప్రచారం జరిగింది.

రెజ్లర్లు విద్వేష ప్రసంగాలు చేయలేదు : ఢిల్లీ పోలీసులు

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేస్తున్న రెజ్లర్లు విద్వేష ప్రసంగాలు చేయలేదని, విచారించదగిన నేరానికి పాల్పడలేదని ఢిల్లీ పోలీసులు శుక్రవారం కోర్టుకు తెలిపారు. బ్రిజ్ భూషణ్‌పై రెజ్లర్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, విద్వేషపూరితంగా మాట్లాడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బమ్ బమ్ మహారాజ్ నౌహాటియా స్థానిక కోర్టులో ఫిర్యాదు చేశారు. రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లపై కేసు నమోదు చేయాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా వీరు నినాదాలు చేశారని, విద్వేషపూరితంగా మాట్లాడారని ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై నివేదికను సమర్పించాలని మే 25న స్థానిక కోర్టు ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అందుకు అనుగుణం గానే ఈ నివేదికను పోలీసులు కోర్టుకు సమర్పించారు. ఫిర్యాదుదారు సమర్పించిన వీడియోను ఢిల్లీ పోలీసులు ప్రస్తావిస్తూ, రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్వేషపూరితంగా మాట్లాడలేదని, నినాదాలు చేయలేదని చెప్పారు. ఈ ఫిర్యాదును తోసిపుచ్చాలని కోర్టును కోరారు. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 7న జరుగుతుంది.

బట్టబయిలైన బిజెపి బూటకాల ఫ్యాక్టరీ!

- రాజదండంపై కల్పిత కథను అల్లారంటూ కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ : బ్రిటీష్ వారి నుండి భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు అధికారాన్ని బదిలీచేయడానికి గుర్తుగా ఆనాడు రాజదండాన్ని అందచేశారంటూ బిజెపి చెప్పిన కట్టుకథ లోని డొల్లతనం బయటపడిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన ఇక్కడ మాట్లాడుతూ, బిజెపిని బూటకాల ఫ్యాక్టరీగా అభివర్ణించారు. హిందూ దినపత్రికలో ప్రచురితమైన తిరువవదూత్తురై అదీనామ్ ప్రధాన పూజారి ఇచ్చిన ఇంటర్వ్యూను రమేష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాజదండాన్ని భారత్ చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటన్‌కు ఇచ్చినట్లు ఆయన నెహ్రూకు అందచేసినట్లు ఎక్కడా స్పష్టమైన సాక్ష్యాధారాలు లేవని తెలిపారు. ప్రధాన పూజారి స్వామింగళ్ స్వయంగా హిందూకు ఈ విషయం చెప్పారని దీంతో బిజెపి అల్లిన కట్టుకథ బహిర్గతమైందని జైరాం రమేష్ విమర్శించారు. 1947 ఆగస్టు 14వ తేదీ రాత్రి అధికార బదిలీ సమయంలో మౌంట్‌బాటన్ లేరు, రాజాజీ లేరు, అయితే ఈ రాజదండాన్ని నెహ్రూకు ఆయన నివాసంలో 14వ తేది రాత్రి రాత్రి 10గంటల సమయంలో బహుమతిగా ఇచ్చిన విషయం మాత్రం వాస్తవమేనని ఆయన ట్విట్టర్‌లో తెలిపారు. ఈ మేరకు 1947 ఆగస్టు 19నాటి హిందూ ఎడిషన్ 10వ పేజిని ఆయన ప్రస్తావించారు.

కమిటీ నుంచి మమ్మల్ని తొలగించండి

- పాఠ్యపుస్తకాల్లో కోతలు, తొలగింపులపై ఆక్షేపణ
- ఎన్‌సీఈఆర్‌టీకి పొలిటికల్ సైన్స్ పుస్తకాల కమిటీ సలహాదారుల లేఖ

న్యూఢిల్లీ : పాఠ్యపుస్తకాల కమిటీలో ఉండటం ఇబ్బందిగా ఉందనీ, పొలిటికల్ సైన్స్ పుస్తకాల కమిటీ నుంచి తమను తొలగించాలని ఎన్‌సీఈఆర్‌టీకి సలహాదారులు లేఖ రాశారు. 2006-07 నుంచి ప్రచురించబడిన 9 నుంచి 12 తరగతుల పొలిటికల్ సైన్స్ పుస్తకాలకు ముఖ్య సలహాదారులుగా ఉన్న సుహాస్ పల్షికర్, యోగేంద్ర యాదవ్‌లు ఎన్‌సీఈఆర్‌టీకి రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. హేతుబద్ధీకరణ ప్రక్రియ పాఠశాల పాఠ్యపుస్తకాలను ఛిద్రం చేసిందనీ, వాటిని విద్యాపరంగా పనిచేయనిదిగా మార్చిందని పేర్కొన్నారు.

పాఠశాల పాఠ్యపుస్తకాల్లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ఇటీవల చేసిన 'అసంఖ్యాకమైన తొలగింపులు అహేతుకమైనవి' అని ఆక్షేపించారు. అందువల్ల ప్రస్తుత రూపంలో ఉన్న పాఠ్యపుస్తకాల కమిటీలో తమ పేర్లను తొలగించాలని అభ్యర్థించారు.

కోవిడ్-19 వల్ల ఏర్పడిన నేర్చుకునే అంతరాయాల నుంచి విద్యార్థులు కోలుకోవడానికి పాఠ్యాంశాలను తగ్గించే సాకుతో గతేడాది (ఈ సంవత్సరం అమలులో) చేసిన భారీ మార్పులు, తొలగింపులు చాలాకాలంగా విమర్శలకు, వివాదాలకు కేంద్రంగా ఉన్నాయి. ఈ మార్పులలో 2002 గుజరాత్ అల్లర్లకు సంబంధించిన అన్ని సూచనలను తొలగించడం, మొఘల్ శకం, కుల వ్యవస్థకు సంబంధించిన కంటెంట్‌ను తగ్గించడం, నిరసనలు, సామాజిక ఉద్యమాలపై అధ్యాయాలను తొలగించడం వంటివి ఉన్నాయి.

'ఏదైనా పాఠ్యాంశాల్లో అంతర్గత తర్కం ఉంటుంది. ఇలాంటి ఏకపక్ష కోతలు, తొలగింపులు పుస్తకాల స్ఫూర్తిని ఉల్లంఘిస్తాయని మేం నమ్ముతున్నాం. తరచుగా, వరుస తొలగింపులు అధికారాలను సంతోషపెట్టడానికి తప్ప ఎటువంటి లాజిక్‌ను కలిగి ఉన్నట్టు కనిపించడం లేదు' అని యాదవ్, పల్షికర్ ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ డిఎస్ సక్లానీకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుత ఆకృతిలో ఉన్న పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పొలిటికల్ సైన్స్‌లో శిక్షణ ఇవ్వడానికి పనికిరావని అన్నారు. 'ఈ మార్పులు విద్యాపరంగా పనికిరావు. పుస్తకాల్లో మా పేర్లను ఉంచటం మాకు ఇబ్బందిగా ఉంది. మా పేర్లను తొలగించాలి' అంటూ సక్లానీని యాదవ్, పల్షికర్ అభ్యర్థించారు.

'పీపుల్ ఫార్మసీ' పథకాన్ని పునరుద్ధరించిన లూలా

బ్రసీలియా : బ్రెజిల్ అధ్యక్షుడు లూలా 'పీపుల్ ఫార్మసీ' ప్రభుత్వ పథకం కొత్త వెర్షన్‌ను బుధవారం ప్రవేశపెట్టారు. ప్రజలకు మందులను ఉచితంగా, తక్కువ ధరకు అందించనున్నట్టు ప్రకటించారు. చాలామంది బ్రెజీలియన్లు ప్రిస్కిప్షన్ ఉన్నా మందులు కొనేందుకు డబ్బులేక చనిపోతున్నారని, ఇకపై తమ దేశంలో ఇలా జరగదని స్పష్టం చేశారు. పీపుల్స్ ఫార్మసీ ప్రజలందరి కోసం మరిన్ని మందులతో, ఎక్కువ మంది వైద్యులతో, ఫ్యామిలీ బ్యాగ్ ప్రోగ్రామ్‌తో తిరిగి వస్తోందని అన్నారు. ఈ పథకంతో 40 మందులను ఉచితంగా పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఉచిత కేటగిరీతో పాటు ఇతర ఫార్మసీల్లోని ధరలతో పోలిస్తే 90శాతం వరకు తగ్గింపుతో మందులను అందించనున్నట్టు తెలిపారు. 2004లో లూలా మొదటిసారి బ్రెజిల్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. డయాబెటిస్, ఆస్థమా, హైపర్ టెన్షన్ సహా 13 రకాల మందులను ప్రజలు ఉచితంగా పొందే అవకాశం కలిగించారు. అనంతరం బోల్సెనారో ప్రభుత్వం ఈ పథకం పరిధిని తగ్గించింది.

అక్రమ బొగ్గు గనిలో ప్రమాదం : ముగ్గురి మృతి

రాంచీ: జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో అక్రమ బొగ్గు గని కుప్పకూలి ముగ్గురు మృతిచెందారు. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నారు. బీసీసీఎల్ ఓపెన్ మైన్‌లోని కొంతభాగం శుక్రవారం ఉదయం కుప్పకూలినట్టు ధన్‌బాద్ ఎస్ఎస్‌పీ సంజీవ్ కుమార్ తెలిపారు. మృతుల సంఖ్యను నిర్ధారించాల్సి ఉందని, బీసీసీఎల్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా, ఈ బొగ్గు గని భోవ్రా ఏరియా కిందకు వస్తుందని, అక్కడ అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టు కనిపిస్తోందని,ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని, జోరాపోఖర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బినోద్ ఒరయాన్ తెలిపారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

అవన్నీ పుకార్లే.. : కాంగ్రెస్

న్యూఢిల్లీ : రాజస్థాన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు సచిన్ పైలట్ కొత్త పార్టీ ఏర్పాటు చేస్తారని వస్తున్న వార్తలన్నీ పుకార్లే అని పార్టీ ఖండించింది. ఇక్కడి ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ తాను ఎప్పటికప్పుడు సచిన్ పైలట్‌తో సంప్రదింపులు జరుపుతున్నానని, ఈ ఏడాది చివరిలో జరిగే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐక్యంగా పోరాడుతుందని తెలిపారు. పైలట్ కొత్త పార్టీ గురించి ప్రశ్నించగా ' ఇవన్నీ పుకార్లు. నాకు తెలిసి రాజస్థాన్‌లో అలాంటివి లేవు' అని చెప్పారు. కాగా, తన తండ్రి రాజేష్ పైలెట్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 11న సచిన్ పైలట్ కొత్త పార్టీ ప్రకటన చేస్తారని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

మాగుంట రాఘవ్ బెయిల్ కుదింపు

- 12న సరెండర్ అవ్వాలని సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి తనయుడు మాగుంట రాఘవ్ మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు కుదించింది. జూన్ 12న సరెండర్ కావాలని రాఘవను సుప్రీం ఆదేశించింది. మాగుంట రాఘవ్ కు ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీంలో సవాలు చేసింది. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్ తో కూడిన సుప్రీం ధర్మాసనం మాగుంట రాఘవ్ బెయిల్‌ను 15 రోజుల నుంచి ఐదు రోజులకు కుదించింది. ఈనెల 12న స్థానిక కోర్టులో హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఫిబ్రవరి 10న రాఘవను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

'జల్ జీవన్' సక్రమ అమలుతో 4లక్షల మరణాలు నివారించవచ్చు

డబ్ల్యుహెచ్ఓ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : జల్ జీవన్ మిషన్ (జెఎంఎం)తో దేశవ్యాప్తంగా పైపుల ద్వారా తాగునీటిని ప్రజలకు అందించినట్లైతే భారత్‌లో దాదాపు 4లక్షల డయేరియా మరణాలను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. ప్రతి ఇంటికీ పైపుల ద్వారా మంచినీరును అందించాలనే లక్ష్యంతో 2019లో దాదాపు 3.6లక్షల కోట్ల రూపాయిల వ్యయ అంచనాలతో కేంద్రం జల్ జీవన్ మిషన్ (జెజెఎం) ప్రారంభించింది. పైగా ఇలా తాగునీటిని కుళాయి కనెక్షన్ల ద్వారా అందించడం వల్ల కోటీ 40లక్షల డిఎఎల్‌వై (డిజెబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్)లను నివారించవచ్చని, పదివేల కోట్ల డాలర్లుకు పైగా మొత్తాన్ని ఆదా చేయవచ్చని, ప్రతి రోజూ మహిళలు నీటిని పట్టుకునేందుకు ఉపయోగించే సమయాన్ని 6.6కోట్ల గంటలను ఆదా చేయవచ్చని అధ్యయన వివరాలతో రూపొందించిన నివేదిక పేర్కొంది. డిఎఎల్‌వై అంటే పూర్తి స్థాయి ఆరోగ్యంతో కూడిన దాదాపు ఒక సంవత్సర కాలం నష్టానికి సమానం. ప్రజల్లో ఏదో ఒక వ్యాధి లేదా అనారోగ్య పరిస్థితి నెలకొన్న కేసులను లెక్కించడానికి, ముందస్తు మరణాల కారణంగా కోల్పోయిన జీవిత కాలాన్ని వైఎల్ఎల్ (ఇయర్స్ ఆఫ్ లైఫ్ లాస్ట్) గా, ఇయర్స్ లివ్‌డ్ విత్ ఎ డిజెబిలిటీ (వైఎల్‌డి)గా పేర్కొంటున్నారు. ప్రస్తుతం దేశంలో 12.3కోట్ల లేదా 62శాతం గ్రామీణ కుటుంబాలకు ఇళ్ళలో కుళాయి కనెక్షన్లు వున్నాయి. 2019లో ఈ పథకాన్ని ప్రారంభించిన సమయంలో ఈ సంఖ్య 3.2కోట్లుగా లేదా 16.6శాతంగా వుంది. 2024 నాటికి వందశాతం కుటుంబాలకు పైపుల ద్వారా తాగునీటిని అందించగలమని కేంద్రం చెబుతోంది. పూర్తి స్థాయిలో పనిచేసే కుళాయి కనెక్షన్ అంటే ఒక కుటుంబం ఏడాది పొడవునా రోజుకు సగటున 55లీటర్ల తాగు నీటిని పొందడంగా నిర్వచించింది. ప్రస్తుతమున్న స్థాయిలో పైపుల ద్వారా నీటిని అందించినట్లైతే నివారించగలిగే డయేరియా మరణాలను డబ్ల్యుహెచ్ఓ అధ్యయనం లెక్కించలేదని, అలాగే ప్రస్తుతం అందుబాటులో వున్న పైపుల ద్వారా తాగునీరు ఏ స్థాయిలో కలుషితమవుతోందో కూడా పరిగణనలోకి తీసుకోలేదని డబ్ల్యుహెచ్ఓకి చెందిన డాక్టర్, నివేదిక రూపకర్తల్లో ఒకరైనా రిక్ జాన్‌స్టన్ హిందూకు తెలిపారు. డబ్ల్యుహెచ్ఓ అధ్యయనమంటే ప్రస్తుతమున్న ధోరణులు ఇలాగే కొనసాగుతాయని భావించడం ద్వారా ఒక అంచనాకు లేదా నిర్ధారణకు రావడమేనని చెప్పారు. ఈ అంచనాలకు రావడానికి అవసరమైన డేటా కోసం నివేదిక రూపకర్తలు ఐక్యరాజ్య సమితి నుండి వచ్చిన జనాభా డేటాను, 2018 నాటి నేషనల్ శాంపిల్ సర్వేను, నీటి నాణ్యతపై జెజెఎం సేకరించిన డేటాను ఉపయోగించారు. ప్రస్తుతం ప్రతి రెండో ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించబడింది. ఐదు రాష్ట్రాలు గుజరాత్, తెలంగాణా, గోవా, హర్యానా, పంజాబ్, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులు, డామన్ డయ్యూ, దాద్రా నాగర్ హవేలీ, పుదుచ్చేరిల్లో వంద శాతమూ కనెక్షన్లు ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో 98.87శాతం, బీహార్‌లో 96.3శాతం కనెక్షన్లు వున్నాయని తాగునీరు, పారిశుధ్య విభాగ కార్యదర్శి విన్నీ మహజన్ తెలిపారు. డబ్ల్యుహెచ్ఓ అధ్యయన నివేదికను విడుదల చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తాగునీరు, పారిశుధ్య రంగాల్లో పెట్టే పెట్టుబడుల వల్ల అనేక ప్రయోజనాలు సిద్ధిస్తాయి. ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలతో పాటూ నాణ్యత గల జీవనం, ఆరోగ్యం లభిస్తుందన్నారు. పారిశుధ్య రంగంలో ఖర్చుపెట్టే ప్రతి రూపాయికి ఆరోగ్య సంరక్షణ వ్యయం రూపంలో 4.3 రూపాయిలు తగ్గడం ద్వారా లాభం వుంటుందని ఆమె వ్యాఖ్యానించారు.

చైనాతో సైనిక సంబంధాల వల్ల అంతర్జాతీయ సుస్థిరత

- రష్యా కమాండర్ వ్యాఖ్యలు

మాస్కో : చైనాతో తమ బలమైన సైనిక భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా సుస్థిరతను అందచేస్తుందని రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ వాలెరి గెరాసిమొవ్ శుక్రవారం పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యలకు కమాండర్‌గా వ్యవహరిస్తున్న గెరాసిమొవ్ చైనా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ లియూ ఝెన్‌లీతో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికపై రష్యా, చైనా ప్రయత్నాల సమన్వయం మొత్తంగా అంతర్జాతీయ స్థితిగతులపై సుస్థిర ప్రభావాన్ని కనబరుస్తుందని గెరాసిమొవ్ చెప్పారు. ఈ మేరకు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక వీడియోను విడుదల చేసింది. వ్యూహాత్మకమైన రష్యా-చైనా రక్షణ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడాన్ని కొనసాగించడానికి ఈనాటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు. ఈ భాగస్వామ్యానికి రష్యా, చైనా సంయుక్త మిలటరీ విన్యాసాలు ప్రధాన వేదికగా వుండాలన్నారు. లియూను మాస్కోలో పర్యటించాల్సిందిగా ఆహ్వానించారు. ఆర్థిక, మిలటరీ రంగాల్లో తమ భాగస్వామ్యానికి, సహకారానికి పరిమితులు లేవని ఇరు పక్షాలు పదే పదే చెబుతూ వస్తున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా సైనికచర్య, ఫలితంగా పశ్చిమ దేశాల ఆంక్షల నేపథ్యంలో ఈ రెండు దేశాలు మరింత సన్నిహితమయ్యాయి.

ఉక్రెయిన్‌కు సాయం అందిస్తాం : అమెరికా, బ్రిటన్



వాషింగ్టన్ : రష్యా చొరబాటుకు తిప్పి కొట్టేందుకు గాను ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని అమెరికా, బ్రిటన్‌లు ప్రకటించాయి. అట్లాంటిక్ డిక్లరేషన్ కింద ఇరు దేశాలు ఎదుర్కొంటున్న జాతీయ భద్రత, ఇతర ఆర్థిక భద్రతకు అవసరమైన కీలక సాంకేతిక పరిజ్ఞానాన్ని రక్షించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించనున్నట్లు ప్రకటించాయి. అమెరికా చేరుకున్న బ్రిటన్ అధ్యక్షుడు రిషి సునక్ గురువారం అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు వైట్ హౌస్‌లోని ఓవెల్ కార్యాలయంలో చర్చలు ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు (ఎఐ), క్లీన్ ఎనర్జీ ట్రాన్స్‌మిషన్, మినరల్స్‌కు సంబంధించి పరస్పర సహకారం అందించుకుంటామని ప్రకటించారు. డిక్లరేషన్‌లో భాగంగా ఇరువురు నేతలు యూరోపియన్ యూనియన్‌తో సహ కీలక చర్చలు జరిపారు. ఇవి ముడిసరుకుల దిగుమతులకు సంబంధించి జపాన్‌తో ఓ ఒప్పందం చేసుకున్నారు. ఉక్రెయిన్ సాయంపై కీలక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. రష్యాపై యుద్ధానికి ఉక్రెయిన్‌కి బ్రిటన్, అమెరికాలు సాయం అందిస్తున్నాయి. ఎఫ్ -16 యుద్ధ విమానాలు అందించడంతో పాటు పైలెట్లకు శిక్షణ ఇస్తామని గత నెలలో ప్ర కటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌కు ఆర్థిక సాయం అందిస్తామని బైడెన్ పునరుద్ఘాటించారు.

ఒమన్ జలసంధిలో భారత్, ఫ్రాన్స్, యుఎఇల విన్యాసాలు

న్యూఢిల్లీ : ఒమన్ జలసంధిలో ఈ నెల 7, 8 తేదీల్లో భారత్, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)దేశాల నావికా దళాలు త్రైపాక్షిక సముద్ర జలాల భాగస్వామ్య విన్యాసాలను నిర్వహించాయి. "ప్రధాన విన్యాసాల కార్యక్రమం సందర్భంగా సముద్రంలో విస్తృత స్థాయిలో విన్యాసాలు చోటు చేసుకున్నాయి. వ్యూహాత్మక ఫైరింగ్‌తో కూడిన ఉపరితల యుద్ధ కార్యకలాపాలు, క్షిపణులతో విన్యాసాలు, ఫ్రెంచి రాఫెల్, యుఎఇ డాష్-8 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంపిఎ)లతో అత్యంత అధునాతనమైన వైమానిక రక్షణ విన్యాసాలు, హెలికాప్టర్ క్రాస్ ల్యాండింగ్ ఆపరేషన్లు, సముద్ర జలాల్లో స్టాక్‌ను నింపుకునే డ్రిల్స్ వంటి చర్యలను మూడుదేశాల నావికాదళాలు నిర్వహించాయని భారత నేవీ పేర్కొంది. ఈ విన్యాసాల కోసం భారత నావికాదళం స్టెల్త్ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తర్కష్‌ను మోహరించింది. అత్యుత్తమ పద్ధతులు గురించి పరస్పరం తెలుసుకోవడానికి ఈ శిక్షణా విన్యాసాలు ఉపకరించాయి. ఈ మూడు దేశాల నావికాదళాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ విన్యాసాలు దోహదపడ్డాయని, సముద్రజలాల్లో ఎదురయ్యే సాంప్రదాయ, సాంప్రదాయేతర ముప్పులను ఎదుర్కొనడానికి కూడా ఉపయోగపడ్డాయని భారత నేవీ పేర్కొంది. ఈ ప్రాంతంలో సముద్ర జలాల్లో నౌకల స్వేచ్ఛా రాకపోకలకు, వాణిజ్యానికి, భద్రతకు కూడా హామీ కల్పించబడిందని పేర్కొంది.

ఇమ్రాన్ ఖాన్ పార్టీలో చీలిక : కొత్త పార్టీ ఏర్పాటు

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పిటిఐ)లో చీలిక ఏర్పడింది. పిటిఐ నుంచి వైదొలగిన దాదాపు 100 మంది నాయకులు 'ఇస్తేఖామ్ ఏ పాకిస్థాన్ పార్టీ' (ఐపిపి)ని ప్రారంభించారు. మే 9వ తేదీన ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా ఆయన అనుచరులు దేశమంతటా ఆందోళనకు దిగారు. ఈ అల్లర్లు జరిగినప్పటి నుంచి పీటీఐ నుంచి పలువురు నాయకులు నిష్క్రమించసాగారు. వీరంతా కొత్త పార్టీ ఐపీపీని ప్రారంభించారు. అక్టోబరులో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఐపీపీ పాక్ సైన్యం అండతో పోటీ చేస్తుందని అంచనా. పాక్ సైన్యం ఒత్తిడితోనే దాదాపు 130 మంది నాయకులు పార్టీ నుంచి వైదొలిగారని ఇమ్రాన్ ఖాన్ ఆరోపిస్తున్నారు.

0.3 శాతంగా పాకిస్తాన్ జిడిపి

ఇస్లామాబాద్ : 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)ని ఐదు శాతంగా అంచనా వేసినప్పటికీ... 0.3 శాతంగా ఉన్నట్లు పాకిస్తాన్ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు. 2022-23 నాటి దేశ ఆర్థికసర్వేను గురువారం ఆయన విడుదల చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ప్రణాళిక మంత్రి అహ్సన్ ఇక్బాల్, ఆర్థిక మరియు రెవెన్యూ సహాయ మంత్రి ఐషా గౌస్ పాషా కూడా పాల్గొన్నారు. వృద్ధి, వ్యవసాయం, సేవలు 1.5 శాతం ఉండగా, వృద్ధి రేటు 0.86 శాతంగా ఉన్నట్లు తెలిపారు.

వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్యం

- దేశవ్యాప్త ఆందోళనకు సంఘాలు పిలుపు
- కేంద్ర మంత్రులకు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గ్యారెంటీ పనిదినాలు ఏటా 200కు పెంచాలని, కనీస వేతనం రోజుకు రూ.600గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహా ఐదు వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు వినతిపత్రం సమర్పించాయి. ఒరిస్సా రైలు విపత్తు నేపథ్యంలో, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో రద్దు చేయబడిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, మరిన్ని జనరల్ బోగీలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ సంస్థలు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించాయి. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.శివదాసన్ మాట్లాడుతూ వినతిపత్రంలోని డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. "ఉపాధి హామీ పథకం కేటాయింపుల్లో కోత విధిస్తూ కేంద్రం పూర్తిగా విస్మరిస్తోంది. పథకం అమలు చేసి కులాల వారీగా నిధులు కేటాయించాలనే ఎత్తుగడను ఉపసంహరించుకోవాలి. కార్మికులకు పెన్షన్ భరోసా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడం వంటి వాటిని త్వరగా అమలు చేయాలి. ఉపాధి హామీ పథకానికి రూ.2.56 లక్షల కోట్లు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. ఒరిస్సా రైలు ప్రమాదంలో మరణించిన జనరల్ బోగీలలో వ్యవసాయ కూలీలు ఎక్కువ మంది ఉన్నారన్నారు. ధనికుల విలాసవంతమైన ప్రయాణానికి వందేభారత్ మొదలైన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్మికులు, ఇతరులపై ఎక్కువగా ఆధారపడే జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని అన్నారు. కోవిడ్ నేపథ్యంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి రైల్వేలో ఉద్యోగం కల్పించాలని శివదాసన్ డిమాండ్ చేశారు. ఇతర వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు రాధికా మీనన్, విఎస్ నిర్మల్, విక్రమ్ సింగ్ తదితరులు కూడా మాట్లాడారు.

కార్మిక, రైతు ఐక్యత బలోపేతం

- కార్మిక సంఘాలు, ఎస్‌కెఎం ఉమ్మడి సమావేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కార్మిక, రైతుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కార్మిక, రైతు సంఘాలు పిలుపు ఇచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్త వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశం కార్మికులు, రైతుల డిమాండ్‌లపై కార్యక్రమాలు, చర్యలకు పరస్పర సంఘీభావ మద్దతును కొనసాగించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించాలని నిర్ణయించడంతోపాటు ఆందోళనలకు మద్దతును కొనసాగించాలని పునరుద్ఘాటించింది. నోయిడాలో రైతులు, కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాన్ని, వారణాసిలో, ఇతర ప్రాంతాలలో ప్రజాస్వామిక హక్కులపై ప్రజలు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చింది. కురుక్షేత్రలో తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేయడాన్ని ఖండించింది. మహిళా మల్లయోధులకు న్యాయం జరిగేలా తమ మద్దతును పునరుద్ఘాటించింది. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్‌లలో లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వ వినాశకరమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సమావేశం భావించింది. వచ్చే నెలలో మరోసారి సమావేశమై డిమాండ్‌లు, ఆందోళన కార్యక్రమాల ఉమ్మడి చార్టర్‌ను రూపొందించేందుకు కార్మికులు, రైతుల ఉమ్మడి జాతీయ సదస్సును ప్రణాళిక చేయాలని నిర్ణయించింది.



వేసవి విడిది

విడిదికి సెలవు .. చిన్నారి మొదలు

నేస్తాలూ, ఈరోజుతో వేసవి విడిది శీర్షికను ముగిస్తున్నాం. రచనలు పంపిన అందరికీ ధన్యవాదాలు. ఇక మీరు కొత్త పుస్తకాలతో, కొత్త తరగతులతో బిజీ అయిపోతారు కదా.. ఇంతకు ముందులాగానే చిన్నారి శీర్షిక యథావిధిగా మిమ్మల్ని పలకరిస్తుంది. తీరుబడి వేళల్లో చదువుతూ, రచనలు పంపుతూ ఉండండి మరి!

-ఎడిటర్

మీ కోసం

వాటర్ బాటిళ్ల మూతలు వదులుగా మారి నీళ్లు కారిపోతుంటే బాటిల్‌కి రబ్బరు బ్యాండ్లు తొడిగితే మూత బిగుసుకుంటుంది.



జీవన సౌరభం

తన మీద పడే రాళ్లకు భయపడి పారిపోయేవాడు పిరికివాడు. ఆ రాళ్లను తప్పించుకుని ఎదురు తిరిగేవాడు ధైర్యవంతుడు. ఆ రాళ్లతోనే కోటను కట్టుకునేవాడు మేధావి.

JEEVANA జీవన the family

అన్నదమ్ములు

గంగారం అనే గ్రామంలో ఎల్లయ్య అనే రైతు ఉన్నాడు. అతనికి ఐదెకరాల పొలం ఉంది. అతడికి ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు రవి పొలం పనులు చేస్తాడు. ఎప్పుడూ ఏదో ఒక కొత్త మొక్క నాటుతూ ఉంటాడు. రవికి పెళ్లి అయింది. ఒక కొడుకు, ఒక పాప పుట్టారు. ఎల్లయ్య చిన్న కొడుకు రాజు. తను ఇంట్లో ఉన్న గేదెలను మేపుతూ ఉంటాడు. వాటి ద్వారా వచ్చిన పాలను అమ్ముకుంటూ డబ్బు సంపాదించాడు. పాల వ్యాపారం బాగా సాగేది. రాజుకి కూడా పెళ్ళి అయింది. ఇద్దరు కొడుకులు. కొన్ని రోజుల తర్వాత రవి, రాజు కుటుంబాలు వేరు పడ్డాయి. ఎల్లయ్య, ఇద్దరు కొడుకులకు చెరి సగం పొలం పంచి ఇచ్చాడు. కొడుకులు ఇల్లును కూడా పంచుకుని ఎల్లయ్యకు రేకుల ఇల్లు కట్టించి ఇచ్చారు.

కొన్ని నెలల తర్వాత రాజు తనకు ఇంకా ఎక్కువ భూమి రావాలని అన్నతో గొడవ పడ్డాడు. గొడవలు పెద్దవి కావడంతో ఎల్లయ్యకు బాధ కలిగింది. ఓ రోజు ఆలోచిస్తూ గుండెపోటుతో చనిపోయాడు. తరువాత భూవివాదంలో రవి, రాజు కోర్టుకెళ్లారు. పదేళ్ళయింది. ఇంకా తీర్పు రాలేదు. లాయర్ల ఖర్చుల కోసం చెరి ఎకరం పొలం అమ్మారు. ఓరోజు అన్నదమ్ములు రవి, రాజు మాట్లాడుకున్నారు. తమ గొడవ తామే పరిష్కరించుకోవాలనుకున్నారు. బుద్ధి తెచ్చుకుని తమ తప్పు తెలుసుకుని కలిసిపోయారు.

- దాసరి ప్రసన్న కుమార్
ఏడవ తరగతి
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా

ఫ్యాషన్

- జ్యోపిక, చెర్రీ
గిద్దలూరు,
ప్రకాశం జిల్లా.

నవ్వుకుందాం

టీచర్ : బంటీ! నీళ్లలో రాయి మునుగుతుంది. కప్ప తేలుతుంది. ఎందుకు?

బంటీ : కప్పకి ఈత వచ్చు టీచర్. అందుకే తేలుతూ ఒడ్డుకు చేరుతుంది. రాయికి రాదు కదా! పాపం మునిగిపోతుంది.

టీచర్ : హా....

- సిహెచ్. నేహా,
5వ తరగతి, ప్రగతి బాలల విద్యాలయం,
తాడేపల్లి, గుంటూరు జిల్లా.

బొమ్మరిల్లు

- ద్రితి బాస,
2వ తరగతి,
షామ్రాక్ ఇంటర్నేషనల్ స్కూలు,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా.



గుళ్ళపల్లి నీరజ్ కుమార్,
8వ తరగతి,
నలంద విద్యానికేతన్,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బడికి మీరు సిద్ధమేనా?

వేసవి సెలవులు అయిపోయాయ్. ఇక బడికి పోవాలి. మరి పిల్లలను సిద్ధం చేస్తున్నారా? ఇప్పటివరకు ఎంచక్కా వేసవి సెలవులు గడిపిన పిల్లలు ఒక్కసారిగా స్కూలుకు వెళ్లాలంటే కాస్త ఇబ్బంది. చిన్న పిల్లలైతే రేపు, ఎల్లుండి అని వాయిదా వేయటానికి ప్రయత్నిస్తారు. అందుకే ముందుగానే పిల్లలను సిద్ధం చేయండి.

సెలవుల్లో ఆలస్యంగా నిద్రలేవడం అలవాటై ఉంటుంది. ఇక దానికి స్వస్తి చెప్పండి. నిర్దిష్ట సమయానికి మేల్కొనడం, త్వరత్వరగా తమ పనులు చక్కబెట్టుకోవడం మొదలుపెట్టమని చెప్పండి. రాత్రుళ్లు త్వరగా పడుకోబెట్టండి. అప్పుడే ఉదయం

వేళ ఏ పేచీ లేకుండా నిద్ర లేస్తారు. అలాగే ఈ సెలవుల్లో పిల్లలకు టీవీ, సెల్‌ఫోను బాగా అలవాటై ఉంటుంది. ఆ అలవాటు మానేలా వారి దృష్టి మరల్చండి.

కొత్త భయం పోగొట్టాలి..

స్కూలుకు వెళుతున్న పిల్లల్లో కూడా తరగతులు మారుతున్నప్పుడు కొత్త తరగతుల భయం వెంటాడుతుంది. భయం పోయేలా కొత్త స్నేహితులొస్తారని, టీచర్లు బోలెడు విషయాలు చెబుతారని చెప్పండి. కొంతమంది పిల్లలు స్కూలు కూడా మారుతూ ఉండవచ్చు. వారికి కూడా కొత్త బెరుకు లేకుండా కొత్త టీచర్లు, కొత్త స్నేహితుల గురించి ఉత్సాహం నింపే మాటలు చెప్పండి.

పుస్తకాలు, బ్యాగులు సర్దండి..

స్కూలు తెరిచిన వెంటనే పాఠాలు మొదలుపెట్టరు. కాబట్టి పాత పుస్తకాల్లోని పేజీలతో ఓ రఫ్ నోట్స్ తయారుచేయండి. స్కూలు బ్యాగుల్లో ఏదైనా రిపేరు ఉంటే మరమ్మతులు చేయడం మర్చిపోకండి. జిప్‌లు వేయించడం, చిరిగిన చోట కుట్టడమో.. కుట్టించడానికో అశ్రద్ధ చేయకండి.

ఎండల్లో జాగ్రత్త..

ఎండలు ఇంకా తగ్గలేదు. ఎండకు తోడు వడగాలులు వీస్తున్నాయి. ఈ సమయంలో పిల్లలను స్కూలుకు పంపేటప్పుడు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నీళ్లతో పాటు మజ్జిగను కూడా ఓ సీసాలో పోసి పంపండి. తలకు టోపీ పెట్టుకోమనండి. చెవులు మూసి వుంచేలా రుమాలుతో కట్టండి. స్కూలంటే భయం ఉన్న పిల్లలకు ఏదేని అనారోగ్యం చేస్తే ఆ ప్రభావం వారి మీద తీవ్రంగా ఉంటుంది. అందుకే పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోండి.

స్నేహితుల ఊసులు చెప్పండి..

టీవీలకు, ఫోన్లకు అతుక్కుపోయిన పిల్లలు స్నేహితులతో తొందరగా కలవలేరు. అందుకే స్కూలుకు వెళితే బోలెడంత మంది స్నేహితులు వస్తారని, వారితో సరదాగా గడపవచ్చని, స్నేహంగా ఉండడం వల్ల ఎప్పుడూ సంతోషంగా, ధైర్యంగా ఉండవచ్చని వివరంగా చెప్పండి.

పాత మీద బెంగ పోయేలా..

కొంతమంది పిల్లలు కింది తరగతి టీచర్లతో చాలా అనుబంధాన్ని పెంచుకుంటారు. క్లాసు మారి, కొత్త టీచరు దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు. అలాంటి పిల్లలకు క్లాసు మారడం వల్ల

కొత్త కొత్త విషయాలు నేర్చుకోవచ్చని చెప్పండి. కొత్త టీచరు కూడా బాగా చూసుకుంటారన్న భరోసా మాటలు మాట్లాడండి.

పాతవన్నీ తిరగేయండి..

కింది తరగతుల్లో నేర్చుకున్న విషయాలను ఒక్కసారి పునరావలోకనం చేయించండి. చిన్న పిల్లలైతే తెలుగు, ఇంగ్లీషు అక్షరమాల, చిన్న చిన్న పదాలు, అంకెలు వంటివి. కొంచెం పెద్ద పిల్లలైతే ఎక్కాలు, సైన్సు, సోషల్ పాఠాల్లో నేర్చుకున్న కొత్త విషయాలు వంటివి.

పిల్లలను స్కూళ్లకు పంపేందుకు ఎక్కువ సమయం లేదు. పిల్లలను బడికి పంపడం తల్లిదండ్రులకు పరీక్ష లాంటిదే..మరి ఇక ఆలస్యం చేయకుండా పిల్లలను బడికి సిద్ధం చేయండి..

పిల్లల ఎదుగుదల కోసం ...

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు వయసుకు తగ్గట్టుగా ఎదగటం లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటి పిల్లలకు ఇచ్చే ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎత్తు పెరిగేలా సహాయపడే కొన్ని ఆహార పదార్థాలను రోజూవారిగా తినిపించాలి.

- సాధారణంగా ఎత్తు పెరగడానికి క్యాల్షియం అవసరమవుతుంది. కాల్షియం సోయా ప్రొడక్ట్స్‌లో బాగా దొరుకుతుంది. సోయాబీన్స్, సోయా మిల్క్‌ను రెగ్యులర్‌గా డైట్‌లో భాగంగా చేసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. రోజూ గ్లాసు పాలు పిల్లలకు ఇస్తూ ఉండాలి. ఎత్తు పెరగడానికి సహాయపడే కొన్ని ప్రొటీన్స్, కార్బోహైడ్రేట్లు పాలు, మాంసంలో దొరుకుతాయి. ఎముకలు గట్టిపడి ఎదుగుదలకు సహాయపడతాయి. కండరాలు పెరుగుదలకు బాగా ఉపయోగపడతాయి.

- బెండకాయలో విటమిన్లు, ఫైబర్, ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఉన్న ప్రొటీన్, క్యాల్షియంతో పాటుగా విటమిన్ ఏ, బి, డి, ఇ లు కూడా ఎదుగుదలకుదోహదపడతాయి.
- ఆకుకూరల్లో క్యాల్షియం, ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి. బచ్చలి కూరలో ఐరన్, కాల్షియం, ఫైబర్, అధికంగా ఉంటాయి.

ఈ రోజే టీజర్



అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలకృష్ణ నటిస్తున్న 'భగవంత్ కేసరి' చిత్ర టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ని ఇటీవల విడుదల చేశారు. రెండు రోజులు కూడా గడవక ముందే ఈ సినిమా నుండి శనివారం టీజర్ విడుదలవుతుందని చిత్రబృందం ప్రకటించింది. ఈ రోజు బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్ లాంచ్ ఉదయం 10:19 గంటలకు 108 థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 80 సెకండ్ల నిడివితో విడుదల కాబోతున్న ఈ టీజర్ అప్డేట్ ఇస్తూ అనిల్ రావిపూడి, థమన్ కలిసి టీజర్‌కు అన్నీ సిద్ధమైనట్లు తాజాగా పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరాకు విడుదల చేసేవిధంగా షూటింగ్ చేస్తున్నారు. తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో శ్రీలీల బాలయ్యకు కూతురుగా కనిపించనుంది. బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు.

మహేష్ కొత్త లుక్

ప్రతీ సినిమాకు కొత్తగా మేకోవర్ చేసుకుంటూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు హీరో మహేష్బాబు. తాజాగా మరోసారి అలాంటి నయా ట్రెండీ స్టిల్స్‌లో మెరిసిపోతూ సోషల్ మీడియాలో తన ఫోటోలను షేర్ చేశారు. రింగుల జుట్టుతో బ్లూ అండ్ బ్లాక్ జీన్స్ కాస్ట్యూమ్స్‌లో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకుని దిగిన ఫొటోలను షేర్ చేస్తూ బీటీఎస్ అని క్యాప్షన్ ఇచ్చాడు మహేశ్. ప్రస్తుతం మహేశ్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబీ 28లో నటిస్తున్నాడు. మరోవైపు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రాబోయే ఎస్ఎస్ఎంబీ 29పై ఫోకస్ పెట్టబోతున్నారు. ఈ లుక్ ఏ సినిమాకి అంటూ అభిమానులు అడుగుతున్నారు.

రాష్ట్రపతిని కలిసిన 'సిటడెల్' టీం

వరుస సినిమాలతో, వెబ్ సిరీస్‌లతోనూ అభిమానుల్లో జోష్ నింపుతోంది హీరోయిన్ సమంత. ప్రస్తుతం రాజ్, డీకే దర్శకత్వంలో సిటడెల్‌లో నటిస్తోంది. ఇందులో వరుణ్‌ధావన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. తాజాగా సిటడెల్ టీమ్ సభ్యులు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. ఈ ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రపతి సెర్బియా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఇక సిటడెల్ షూటింగ్ కూడా అక్కడే జరుగుతోంది. దీంతో సిటడెల్ టీమ్ వాళ్లు రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేకర్స్ ట్వీట్ చేశారు. 'గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గారిని కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆమెకు కామెడీ సినిమాలంటే ఇష్టమని తెలిపారు. సిటడెల్ యాక్షన్ సిరీస్. అయినా, ఈ వెబ్ సిరీస్‌ను చూసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు' అని పేర్కొన్నారు.

వివాహబంధంలోకి కెవ్వు కార్తీక్

బుల్లితెర నటుడు, జబర్దస్త్ షో కమెడియన్ కెవ్వు కార్తీక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం హైదరాబాద్‌లో కెవ్వు కార్తీక్, శ్రీలేఖల వివాహం జరిగింది. ఈ వేడుకకు బుల్లితెర నటీనటులే కాకుండా.. పలువురు సినీ ప్రముఖులు కూడా హాజరయ్యారు. గెటప్ శ్రీను సహా పలువురు కమెడియన్స్ హాజరయ్యి.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి మంచి ఉద్యోగంలో స్థిరపడిన కార్తిక్.. ఆ తర్వాత సినిమాలపై మక్కువతో ఉద్యోగం వదిలేసి సినీపరిశ్రమలోకి అడుగుపెట్టాడు.

ఆగస్టు 11నే 'యానిమల్' విడుదల

బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'యానిమల్' సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఇందులో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా, ఈ సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ నెట్టింట పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై ట్రేడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ స్పష్టత ఇచ్చారు. 'పుకార్లు నమ్మొద్దు. సందీప్ రెడ్డి వంగా, రణ్‌బీర్ కపూర్ కలయికలో తొలిసారి వస్తున్న యానిమల్ వాయిదా పడటం లేదు. అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఆగస్టు 11న థియేటర్లలోకి వస్తుంది' అని ట్వీట్ చేశారు తరణ్ ఆదర్శ్. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు.

'ఓ మై గాడ్-2' ఫస్ట్ లుక్ విడుదల



బాలీవుడ్ చిత్రం 'ఓ మై గాడ్' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. 'ఓ మై గాడ్-2 పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. పంకజ్ త్రిపాఠి కీలకపాత్ర చేస్తున్నారు. అమిత్ రాయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా పస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ శివుడుగా కనిపించనున్నాడు. యామి గౌతమ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 11న రిలీజ్ కానుంది. వాకావ్ ఫిలింస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

ఫాలో ఆన్ గండం గట్టెక్కింది..

- భారత్ తొలి ఇన్నింగ్స్ 296ఆలౌట్
- రహానే, శార్దూల్ అర్ధసెంచరీలు
- ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ 123/4

లండన్ : ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో ఆస్ట్రేలియా జట్టు పట్టు బిగిస్తోంది. ఓవర్ నైట్ స్కోర్ 5వికెట్ల నష్టానికి 151పరుగులతో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారతజట్టు 296పరుగు లకు ఆలౌటైంది. ఓవర్ నైట్ బ్యాటర్ శ్రీకర్ భరత్(5) త్వరగా పెవీలియన్‌కు చేరినా.. సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే, శార్దూల్ ఠాకూర్ అర్ధసెంచరీలతో కదం తొక్కారు. రహానే(89), శార్దూల్ 51 పరుగులు చేసి ఔటయ్యారు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్ నిరాశపరచడంతో భారత ఇన్నింగ్స్ 296పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు 173పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. కమిన్స్‌కు మూడు, బోలండ్, గ్రీన్, స్టార్క్‌కు రెండేసి, లియాన్‌కు ఒక వికెట్ దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 123పరుగులు చేసింది. ఓపెనర్ ఖవాజా(13), వార్నర్(1) త్వరగా ఔటైనా.. లబూషేన్(41నాటౌట్), స్టీవ్ స్మిత్(34) ఆదుకున్నారు. స్టీవ్ స్మిత్, హెడ్‌లను రవీంద్ర జడేజా ఔట్ చేశాడు. జడేజాకు రెండు, సిరాజ్, ఉమేశ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు ఇప్పటికే 296పరుగుల ఆధిక్యతలో ఉంది.

ఆదుకున్న రహానే, శార్దూల్....

152 పరుగులకే 5వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ టీమిండియాను అజింక్య రహానే-శార్దూల్ ఠాకూర్ కలిసి ఆదుకున్నారు. రహానే 129 బంతుల్లో 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 89 పరుగులు చేయగా.. శార్దూల్ ఠాకూర్ 109 బంతుల్లో 6 ఫోర్ల సాయంతో 51 పరుగులు చేశాడు. వీరిద్దరూ కలిసి 7వ వికెట్‌కు 109పరుగులు జతచేశారు. అజింక్యా రహానే ఔటయ్యే సమయానికి భారతజట్టు 261పరుగులు చేసి ఫాల్ ఆన్ గండం నుంచి గట్టెక్కేందుకు మరో 8పరుగుల దూరంలో నిలిచింది. చివర్లో ఉమేశ్ యాదవ్(5), షమీ(13) కూడా నిరాశపరిచారు.

రహానే టెస్టుల్లో 5వేల పరుగులు పూర్తి

టీమిండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే టెస్టుల్లో 5వేల పరుగుల మైలురాయిని దాటేశాడు. ఆ మార్క్‌ను అందుకున్న 13వ బ్యాటర్‌గా నిలిచాడు. కెరీర్‌లో 83వ టెస్టు ఆడుతున్న రహానే.. 12సెంచరీలు, 25 అర్ధసెంచరీలు చేశాడు. డబ్ల్యుటిసి ఫైనల్లో 92బంతుల్లోనే అర్ధ సెంచరీని పూర్తి చేసిన రహానే.. మొత్తం 129బంతులు ఎదుర్కొని 11ఫోర్లు, ఓ సిక్సర్‌తో 89పరుగులు చేసి కమిన్స్ బౌలింగ్‌లో గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 469ఆలౌట్

ఇండియా తొలి ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (ఎల్‌బి) కమిన్స్ 15, శుభ్‌మన్ (బి)బోలాండ్ 13, పుజారా (బి)గ్రీన్ 14, కోహ్లి (సి)స్మిత్ (బి)స్టార్క్ 14, రహానే (సి)గ్రీన్ (బి)కమిన్స్ 89, జడేజా (సి)స్మిత్ (బి)లియాన్ 48, శ్రీకర్ భరత్ (బి)బోలండ్ 5, శార్దూల్ (సి)క్యారీ (బి)గ్రీన్ 51, ఉమేశ్ (బి)కమిన్స్ 5, షమీ (సి)క్యారీ (బి)స్టార్క్ 13, సిరాజ్ (నాటౌట్) 0, అదనం 29. (69.4ఓవర్లలో ఆలౌట్) 296పరుగు లు. **వికెట్ల పతనం:** 1/30, 2/30, 3/50, 4/71, 5/142, 6/152. 7/261, 8/271, 9/294, 10/296 **బౌలింగ్:** స్టార్క్ 13.4-0-71-2, కమిన్స్ 20-2-83-3, బోలండ్ 20-6-58-2, గ్రీన్ 12-1-44-2, లియాన్ 4-0-19-1.

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: ఖవాజా (సి)శ్రీకర్ భరత్ (బి)ఉమేశ్ 13, వార్నర్ (సి)శ్రీకర్ భరత్ (బి)సిరాజ్ 1, లబూషేన్ (బ్యాటింగ్) 41, స్మిత్ (సి)శార్దూల్ (బి)జడేజా 34, హెడ్ (సి అండ్ బి)జడేజా 18, గ్రీన్ (బ్యాటింగ్) 7, అదనం 9. (44ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 123 పరుగులు.

వికెట్ల పతనం: 1/2, 2/24, 3/86, 4/111

బౌలింగ్: షమీ 10-4-17-0, సిరాజ్ 12-2-41-1, శార్దూల్ 6-1-13-0, ఉమేశ్ 7-1-21-1, జడేజా 9-3-25-2.

ఫైనల్లో జకోవిచ్

సెమీస్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్‌పై గెలుపు..
రికార్డు గ్రాండ్‌స్లామ్ టైటిల్‌కు అడుగు దూరంలో

పారిస్: టాప్‌సీడ్, స్పెయిన్ యువ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్‌కు చెక్ పెట్టి 2వ సీడ్, సీనియర్ టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో జకోవిచ్ 6-3, 5-7, 6-1, 6-1తో అల్కరాజ్‌పై విజయం సాధించాడు. ఈ మ్యాచ్ సుమారు మూడున్నర గంటలసేపు సాగింది. తొలి రెండు సెట్‌లు ముగియడానికే రెండుగంటలకు పైగా సమయం పట్టింది. తొలి సెట్‌ను సునాయాసంగా నెగ్గిన జకోవిచ్.. రెండో సెట్‌ను అల్కరాజ్‌కు కోల్పోయాడు. దీంతో దెబ్బతిన్న పులిలా రెచ్చిపోయి ఆడిన మాజీ ఛాంపియన్ జకోవిచ్.. చివరి రెండు సెట్‌లను సునాయాసంగా ముగించి ఫైనల్లోకి దూసుకెళ్లాడు. రూడ్-జ్వెరేవ్‌ల మధ్య జరిగే రెండో సెమీస్ విజేతతో ఆదివారం జరిగే ఫైనల్లో తలపడనున్నారు. జకోవిచ్ ఇప్పటికే 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గి స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌తో సమంగా ఉన్న జకోవిచ్.. మరో గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గితే 23టైటిళ్లతో రికార్డు నెలకొల్పనున్నాడు.



మహిళల సింగిల్స్ ఫైనల్ నేడు..

మహిళల సింగిల్స్ ఫైనల్ శనివారం జరగనుంది. టాప్‌సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్), కరోలినా ముఛోవా(చెక్ రిపబ్లిక్)ల మధ్య ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సంగ్రామం జరగనుంది. గురువారం రాత్రి జరిగిన మహిళల సింగిల్స్ రెండో సెమీస్‌లో ఇగా స్వైటెక్ 6-2, 7-6(9-7)తో హడ్డాడ్ మయాను ఓడించింది. వీరిద్దరు ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లో తలపడడం ఇదే ప్రథమం. ఇగా స్వైటెక్ 2020, 22లో ఫ్రెంచ్ ఓపెన్ 2022లో యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68